సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక, రాజకీయ వారపత్రిక

RNI No. APTEL 2015/ 66622

# రాజధాని వార్తలు

www.rajadhanivartalu.com facebook.com/rajadhaniv

అమరావతి సెప్టెంబర్ సోమవారం 12 - ఆదివారం 18, 2016 సంపుటి : 1 సంచిక 51 | ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు పత్రిక | Whatsapp No: 9440662699 | పేజీలు 8 వెల : రూ. 5.00

వివరాలు 2లో...

హ్యాట్రిక్ విజయాల వీరుడు

వివరాలు 3లో...

ఆత్మస్థైర్యానికి మారుపేరు ఇరా

వివరాలు 4లో...

ఎలాంటి కొబ్బరి తినాలి?

వివరాలు 7లో...

వీక్లీ రౌండప్

వివరాలు 8లో...


'పునీత థెరిసా'

# హోదాపై ప్రతిపక్షాల గరం.. గరం

## బాబు తప్పుకోవాల్సిందే...



"చేసిన నష్టం చాలు ..రాష్ట్ర ప్రయోజనాలకోసం ఇప్పటికైనా తప్పకుండా రాజీనామా చేయాల్సిందే" అని ప్రతిపక్షనేత వైఎస్ జగన్ పట్టుబట్టారు. తనని గెలిపిస్తే రాష్ట్రంలోనూ, కేంద్రంలోనూ ఉండేది తామే అని, పరిపాలనా దక్షత ఉన్నవాడినని గొప్పలు చెప్పి రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశారని ఆయన దుయ్యబట్టారు.రాష్ట్రం అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతుండగా కేవలం మూడు రోజులు అసెంబ్లీని నడపడం దారుణమన్నారు. రాష్ట్ర అభివృద్ధికోసం తాము ప్రత్యేక హోదా అడుగుతుంటే, తాము అభివృద్ధిని అడ్డుకుంటున్నామని అనడం చాలా దారుణమన్నారు. అసెంబ్లీలో ప్రజల గొంతును అధికార పక్షం నొక్కివేస్తుందన్నారు. రెండురోజులు క్రితం ముఖ్యమంత్రి ప్యాకేజి గురించి చాలా కోపంగా మాట్లాడారని ఇంతలోనే ప్యాకేజిని ఎలా స్వాగతిస్తున్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక హోదా కొరకు కేంద్రపైనా, ఆంధ్రా ప్రభుత్వంపైనా పోరాడుతుందని వెల్లడించారు.



## ప్యాకేజి నోటిఫికేషన్ అంగీకరించం

ఆంధ్ర ప్రజలకు ప్రత్యేక ప్యాకేజి ఇవ్వటం అంగీకారం కాదని ఇది ముఖ్యమంత్రి చంద్రబాబు స్వలాభాపేక్ష అని రాజ్యసభ ఎం.పి., కె.వి.పి. రామచంద్రరావు అన్నారు. ప్యాకేజి ద్వారా పోలవరం ప్రాజెక్టుకు, అమరావతి రాజధాని నిర్మాణానికి నిధులు విడుదల ద్వారా ముఖ్యమంత్రి లబ్ది పొందుతున్నారు. అసెంబ్లీ సీట్లను పెంచటం ద్వారా రాబోయే ఎలకక్షన్‌లో లాభపడదామని చూస్తున్నారన్నారు. ఎవైస్సార్ కాంగ్రెస్ నుండి వలస వచ్చిన వారికి సీట్లు ఇవ్వటం ద్వారా టి.డి.పి. అపవిత్ర రాజకీయాలు చేస్తోందన్నారు.



## వైతొలిగితే నష్టం

ప్రత్యేకహోదా గురించి జగన్ లోక్‌సభలో ఎందుకు ప్రశ్నించడంలేదు.. తన రాజీనామాను డిమాండ్ చేయడం అర్ధరహితం, బాధాకరమన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా కేంద్రం ఎంత ఇచ్చినా తీసుకోవాల్సి వస్తుందన్నారు. మద్దతు ఉపసంహరించుకున్నా మనకు ఒరిగేదేమీ లేదన్నారు. అయితే ప్రత్యేక హోదా విషయంలో ఎక్కడా రాజీ పడబోమన్నారు. కేంద్ర ఆర్థిక మంత్రితో సుదీర్ఘ చర్చలు జరిపి, కేంద్రం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశామన్నారు.

– చంద్రబాబు నాయుడు

## సార్థక నామధేయుడు 'పవన్'



కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ప్రకటించిన ప్యాకేజీని పాచిపోయిన లడ్డూలుగా పేర్కొనడం, కాంగ్రెస్ వెన్ను పోటు పొడిస్తే, బీజేపీ కడుపులో పొడిచిందని పేర్కోవడంతో యువతరం తమ భావాలకు అద్దంపడుతున్నారని సభకు హాజరైన యువతరం కేరింతలు కొట్టింది. ప్రాణాలకు తెగించి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రచారం చేశానని చెప్పడం కాకినాడ సభకు హాజరైన యువతకు ఉత్తేజాన్నిచ్చింది. రాష్ట్రానికి చెందిన అందరు ఎంపీలు కారం రాసుకొని పార్లమెంటులో ప్రశ్నించాలనడం టీవీల ముందు కూర్చొని ఆయన ప్రసంగాన్ని వింటున్న పెద్దలకు మింగుడు పడలేదు. వెంకయ్యనాయుడుని పనిగట్టుకొని విమర్శించిన మోడీని మాట మాత్రం అనలేకపోయారు. ఉత్తరాది అహంకారాన్ని ప్రశ్నించడం అందర్నీ ఆకర్షించింది. అయితే అసలే కష్టాల్లో ఉన్న రాష్ట్రాన్ని బంద్‌లతో ఇబ్బంది పెట్టకూడదని, యువత చదువుకోవాలని , నాయకులే హోదా విషయం చూసుకుంటారని వెల్లడించడంతో సభకు వచ్చిన వారంతా అయోమయానికి గురయ్యారు.

## ప్యాకేజీ , హోదా రెండూ సమానం కాదు

హోదాతో ప్యాకేజీ ఎప్పటికీ సమానం కాబోదని, ప్యాకేజీలతో లబ్ధిపొందాలని అధికార తెలుగుదేశం ప్రయత్నిస్తోందని ప్రదేశ్‌కాంగ్రెస్ అధ్యక్షుడు రఘువీరారెడ్డి తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆంధ్రప్రదేశ్‌ను మళ్లీ మళ్లీ మోసం చేస్తున్నాయని విమర్శించారు. తెలుగుదేశం పార్టీ అలసత్వం వల్లే రెండున్నర ఏళ్లుగా కేంద్రం నుంచి నిధులు రాబట్టలేకపోయిందని, రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టే రాజకీయాలతో చంద్రబాబు నాయుడు చరిత్ర హీనుడిగా గుర్తుండిపోతాడన్నారు.





## బంద్ సక్సెస్

ప్రత్యేక హోదా ప్రకటించాలని రాష్ట్రంలోని అన్ని ప్రతిపక్షాలు బంద్ నిర్వహించాయి. విద్యాసంస్థలు, వ్యాపారులు తమ కార్యాలయాలను మూసి వేసి తమ సంఘీభావాన్ని తెలిపారు. రవాణా సౌకర్యాలు స్థంభించాయి. ఆందోళనకారులను పోలీసులు అరెస్టు చేశారు.

– రాజధాని ప్రతినిధి, ఉండి

### బెంజ్ సర్కిల్ నుంచి నిడమానూరు వరకు

## హైవేలో ట్రాఫిక్ జామ్

**రాజధాని ప్రతినిధి, విజయవాడ :** రోజురోజుకూ పెరుగుతున్న నగర జనాభాతో రోడ్లు క్రిక్కిరిసి వాహనదారుల సహనానికి పరీక్షపెడుతున్నాయి. అందుకు ఉదాహరణగా విజయవాడ బెంజ్ సర్కిల్ నుంచి రామవరప్పాడు రింగ్‌రోడ్ మీదుగా నిడమానూరు వరకు చెప్పుకోవచ్చు. విద్యాలయాలు, కార్యాలయాలకోసం వెళ్లేవాళ్లు ప్రతిరోజూ ఈ నరకాన్ని చవిచూస్తున్నారు. గన్నవరం విమానాశ్రయానికి కూడా ఇదే రహదారి కావడంతో ట్రాఫిక్‌లోచిక్కుకు పోయి విమానాశ్రయ అధికారులకు మరి కొంచెం సమయం విమానాన్ని ఉంచమని ప్రతిరోజూ ఫోన్ కాల్స్ వస్తున్నాయని విమానాశ్రయ అధికారులు చెబుతున్నారు. నగరానికి చెందిన శివరాం అనే వ్యాపారవేత్త రామవరప్పాడు

➢ మిగతా 2లో..

### రాజధాని ప్రాంత సమస్యలు పరిష్కరించకుంటే

# ముఖ్యమంత్రి కార్యాలయం ముట్టడిస్తాం

### సి.పి.ఐ హెచ్చరిక

**రాజధాని ప్రతినిధి – తుళ్ళూరు :**

రాజధాని ప్రాంతంలోని పేదల సమస్యలను పరిష్కరించకుంటే వెలగపూడి సచివాలయంలోని ముఖ్యమంత్రి కార్యాలయాన్ని ముట్టడిస్తామని సి.పి.ఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ హెచ్చరించారు.రాజధాని ప్రాంతం, మండల కేంద్రమైన తుళ్ళూరులో శనివారం సి.పి.ఐ ఆధ్వర్యంలో సదస్సు జరిగింది.సదస్సుకు రాజధాని సి.పి.ఐ కార్యదర్శి పచ్చల సాంబశివరావు అధ్యక్షత వహించారు.సదస్సులో రామకృష్ణ ప్రసంగాన్ని కొనసాగిస్తూ రాష్ట్ర విభజన అనంతరం ఈ ప్రాంతంలో రాజధాని నిర్మించాలని మొట్టమొదటిగా ప్రతిపాదించింది. భారత కమ్యూనిస్టు పార్టీయేనని గుర్తు చేసారు.రాజధాని ప్రాంతంలోని భూములు ఇచ్చిన రైతులతో పాటు వ్యవసాయకూలీలు, చేతివృత్తిదారులు తదితరుల సమస్యలను పరిష్కరించాలని, లేని





సదస్సులో మాట్లాడుతున్న సి.పి.ఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ

పక్షంలో ప్రజలను సమీకరించి ముఖ్యమంత్రి కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.సి.పి.ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు మాట్లాడుతూ రాజధాని ప్రాంతంలోని పేదలకు ఇళ్ళ పట్టాలు, గ్రామ కంఠాలు, అసైన్డ్, లంక భూముల సమస్యలను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.

**9 డిమాండ్లలతో సదస్సులో తీర్మానం**

- రాజధాని ప్రాంత యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలి లేని పక్షంలో నెలకు రూ.3,000 చొప్పున నిరుద్యోగభృతి ఇవ్వాలని చెల్లించాలి.
- అసైన్ట్, లంక సాగుదారులకు యుద్ధ ప్రాతిపదికన పూర్తి స్థాయి ప్యాకేజి ఇవ్వాలి.
- రాజధాని ప్రాంత శ్రామిక మహిళలకు రోజుకు 300 కూలీ లభించేలా పనులు కల్పించాలి.
- ఫారెస్ట్, చెరువు,పోరంబోకు భూముల్లో ఇళ్ళు నిర్మించుకొని దీర్ఘకాలంగా నివాసం ఉంటున్న వారికి తక్షణమే ఇళ్ళ పట్టాలు ఇవ్వాలి.
- ఆరోగ్య పరిరక్షణ కోసం రూ.3 లక్షల

➢ మిగతా 2లో..





## బెస్ట్ ప్రైజ్‌లో భారీ అగ్నిప్రమాదం

**కోట్ల విలువైన ఆస్తి నష్టం**

**మాచవరం(విజయవాడ):** కృషాజిల్లా విజయవాడ సమీపంలోని నిడమనూరులో ఉన్న వాల్‌మార్ట్ బెస్ట్‌ప్రైస్ సూపర్ మార్కెట్‌లో శనివారం తెల్లవారుజామున భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో బెస్ట్‌ప్రైజ్‌లో ఉన్న కోట్లాది రూపాయల విలువైన సరకు దగ్ధమైంది. ఆ సమయంలో సిబ్బంది బయట ఉండడంతో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. సమాచారం తెలుసుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని 10 ఫైరింజన్లతో విజయవాడ పోలీసు ఉన్నతాధికారుల సమక్షంలో మంటలను ఆర్పేందుకు ప్రయత్నిస్తున్నారు. నష్టం వివరాలను అధికారులు వెల్లడించాల్సి ఉంది.





# రాజధాని వార్తలు

కలం

## ఏం చెప్పారు ? ఏం చేస్తున్నారు ?

కాంగ్రెస్‌ను ఆడిపోసుకునే బీజేపీ, తెలుగుదేశం పార్టీలు రాష్ట్ర ప్రజలకు ఏం తెచ్చారు ? ఏం ఇచ్చారు ? నిజానికి ప్రజల పరువు మార్యాదలను నాయకులు ఢిల్లీలో తాకట్టు పెట్టేశారు. ఏ తెలుగు జాతి ఆత్మగౌరవం అని ఎన్టీరామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారో దాన్ని నిలువునా పాతిపెట్టారు. అత్యాధునిక సమాచార వ్యవస్థతలో ప్రపంచం ఒక కుగ్రామంగా మారిన తరుణంలో చిన్న రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం, లేదా జాతీయ పార్టీలు వంతపాడాయంటేనే కక్షసాధింపు చర్యల కోసమే అని చెప్పక తప్పదు. పెద్దరాష్ట్రాలు ఎక్కువమందిని పార్లమెంటు సభ్యులుగా పంపి డిమాండు చేస్తుండటం కేంద్ర ప్రభుత్వాలకు నచ్చడం లేదు. అందుకే రాష్ట్రాలను చిందర వందర చేసే విధంగా విచ్ఛిన్నానికి పాల్పడుతున్నారు. చిన్న రాష్ట్రాలకు కుక్క బిస్కెట్ వేస్తే చాలనుకునే పరిస్థితిలో కేంద్ర ఉందనటానికి ఉదాహరణ అర్ధరాత్రి ప్రకటించిన ప్రత్యేక ప్యాకేజీ... రోగి కోరుకున్నదీ అదే.. డాక్టరు చెప్పింది అదే అన్నట్లు ప్యాకేజీలయితే మంత్రులకు సౌలభ్యంగా ఉంటాయని భావిస్తున్నారు. నవ్యాంధ్రప్రదేశ్ దౌర్భాగ్యం ఏమంటే అధికార, ప్రతిపక్ష పార్టీలు అవినీతి విషయంలో దొందూ.. దొందే... దీంతో రెండు పార్టీలు గట్టిగా కేంద్రాన్ని ప్రశ్నించలేకపోతున్నాయి. అధికారంలోకి రాకముందు ఒక మాట... అధికారంలోకి వచ్చిన తర్వాత మరో మాట చెప్పే కేంద్ర మంత్రులు సొల్లుగాళ్లని ప్రజలకు తెలిసిపోయింది. మనిషికి ప్రవర్తన ముఖ్యం ...మరీ ముఖ్యంగా రాజకీయాల్లో అది తప్పనిసరిగా ఉండాలని ప్రజలు భావిస్తారు... దానికి వ్యతిరేకంగా బొంకడమే ధ్యేయంగా రాజకీయాలను నడపడం అంటే ప్రజలు ఎంతగా ఆవేదన చెందుతారో ప్రస్తుతం తెలియక పోయినా మరోరెండేళ్లలో తప్పకుండా తెలుస్తుంది. కాని అప్పటివరకు పోరాటం చేయడం ప్రజల వంతు... వెంకయ్యనాయుడు, అరుణ్‌జైట్లీ, ప్రధాని నరేంద్రమోడీ టీవీల్లో కనిపించినా అసహ్యించుకునే స్థితిలో ఆంధ్రప్రదేశ్ ప్రజలున్నారు. వీళ్లంతా ఏం చెప్పారు ? ఏం చేస్తున్నారు ? పైగా మిగతా రాష్ట్రాల మాదిరిగా ఆంధ్రప్రదేశ్ ఎదిగే వరకు కేంద్రం సహాయం చేస్తుందని వెంకయ్య సన్నాయి నొక్కులు నొక్కడం సిగ్గులేని తనం.. దీనిపై ప్రశ్నించడానికి అసెంబ్లీలో సమయం ఇవ్వకూడదని అధికార తెలుగు దేశం ముందుగానే ప్రణాళిక సిద్ధం చేసుకొని కేవలం మూడు రోజులో సభను నిర్వహించడం ప్రజలపట్ల ఆ పార్టీ ఆలోచనా సరళి తెలుస్తోంది. నోరేసుకొని అసెంబ్లీలో ప్రతిపక్షాలపై దాష్టీకానికి పాల్పడే మంత్రులు మానాభిమానాలను పోగొట్టుకున్నామన్న విషయం తెలుసుకోవడం లేదు. నిరుద్యోగ యువత, విద్యార్థులు, భూములు పోగొట్టుకున్న రైతుల గుండె చప్పుడు వినిపించుకోలేనంత చెవిటి వారిగా మారిపోయారు. ఏదో కొత్తగా చెబుతారనుకుంటే అవే మాటలు మళ్లీ మళ్లీ తిప్పి, తిప్పి చెప్పడం ప్రస్తుతం బాగుంటుందేమో గాని ప్రజల సహనం నశించిన రోజు ఖచ్చింతంగా అందుకు తగ్గ మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వం గుర్తుంచుకోవాలి.

# హ్యాట్రిక్ విజయాల వీరుడు



| గౌ॥ కింజరాపు అచ్చెన్నాయుడు | |
|---|---|
| మెజారిటీ | : 8,387 |
| నియోజకవర్గం | : టెక్కలి |
| జిల్లా | : శ్రీకాకుళం |
| పుట్టినతేది | : 1971 మార్చి 26 |
| జన్మస్థలం | : నిమ్మాడ,కోట బోమ్మాళి మం. |
| విద్యార్హత | : బి.యస్.సి. |
| తల్లిదండ్రులు | : కళావతమ్మ, దాలినాయుడు |
| భార్య | : విజయ మాధవి. |
| సంతానం | : కృష్ణమోహన్ నాయుడు |
| | తనూజ్ నాయుడు |

టెక్కలి నియోజకవర్గం నుంచి అచ్చెన్నాయుడు వరుస విజయాలు సాధించక ముందే, హరిశ్చంద్రపురం నుంచి హ్యాట్రిక్ విజయాలనందు కొన్న వీరుడు. 1996 హరిశ్చంద్రపురం ఉప ఎన్నికల నుంచి 2014 వరకు అపజయం దరికి రానీయని యువతరం నాయకుడు, 25 ఏళ్ళు నిండక ముందే అసెంబ్లీలో అడుగు పెట్టిన యువతరం నాయకుడు. ఒక విధంగా చెప్పాలంటే టెక్కలికి కింజరాపు వంశానికి ఏ విధమైన సంబంధములేదు. కింజరాపు వంశంకు హరిశ్చంద్రపురం పెట్టని కోట. 1983 నుంచి అక్కడి ఆధిపత్యం కింజరాపు వంశీయులదే. 2009 నాటి ఎన్నికలకు హరిశ్చంద్రపురం నియోజకవర్గం రద్దు కావటంతో, టెక్కలి నియోజకవర్గానికి వలస వచ్చారు. హరిశ్చంద్రపురంలో హ్యాట్రిక్ విజయాలను అందుకొన్న అచ్చెన్నాయుడు టెక్కలిలో కూడా తన సత్తా, సమర్థతచాటి వరుస విజయాలు అందుకొన్నారు. చంద్రబాబునాయుడు మంత్రివర్గంతో కలసి స్థానం సంపాయించుకొన్నారు.ప్రస్తుత మంత్రిమండలిలో ముఖ్యమంత్రితో కలిపి 20 మంది సభ్యులుంటే, అందరి కన్నా ఎక్కువ శాఖలు అచ్చెన్నాయుడు ఆధీనంలో వుండటం విశేషం,కార్మిక, ఉపాధి కల్పన, పరిశ్రమలు,యువజన సర్వీసులు, క్రీడలు, నైపుణ్య, అభివృద్ధి, ఎంటర్‌ప్రైన్యూర్‌షిప్ లాంటి శాఖలన్నీ అచ్చెన్నాయుడి ఆధీనంలో ఉన్నాయి. తెలుగుదేశం అధికారంలో ఉన్నపుడు, అధికారంలో లేనపుడు కూడా అచెచ్చన్నాయుడు ప్రజలకు అందుబాలులో ఉంటూ, వారిసమస్యల పరిష్కారం కోసం అహర్నిశలూ శ్రమిస్తూ, స్వంతపార్టీ ప్రతిపక్షంలో ఉన్న సమయంలో కూడా కించిత్తు జంకకుండా అధికార పక్షాన్ని సమర్థవంతంగా ఎదుర్కొనటాన్ని ముఖ్యమంత్రి గ్రహించి, ఆయనపై సదభిప్రాయం ఏర్పరచుకొని, సముచిత రీతిలో గౌరవించటంకోసమే అచ్చెన్నాయుడుకు ఎక్కువ శాఖలు కేటాయించిఉంటారని అతని అనుచరగణం అభిప్రాయపడుతున్నారు.నిశితంగా పరిశీలిస్తే, వారి వారి అభిప్రాయాలు సబబేననిపిస్తుంది. అచ్చెన్నాయుడి భార్య విజయ మాధవి నిమ్మాడ సర్పంచ్‌గా పనిచేశారు.

**వలస కూడా అనివార్యమే !**

హరిశ్చంద్రపురం నుంచి హ్యాట్రిక్ విజయాలు సాధించిన అచ్చెన్నాయుడు మరోమారు అక్కడ నుంచి పోటీచేసే అవకాశం లేకుండా పోయింది. 2004 ఎన్నికల తర్వాత నియోజకవర్గాల పునర్విభజన జరిగింది. ఆ సందర్భంలో హరిశ్చంద్రపురం రద్దయి, టెక్కలిలో కలపటం జరిగింది. మరో ఆలోచన లేకుండా అచ్చెన్నాయుడు టెక్కలినుంచి పోటీకి సిద్ధపడ్డారు. 2009లో రెండుసార్లు పరాజయం పొందినా,2014లో విజయం సాధించి మంత్రిగా నియమితులయ్యే అపూర్వ అవకాశం కల్పించబడింది.

టెక్కలి 1952 నుంచి కొనసాగుతున్నా, దాని సరిహద్దులో బ్రాహణతర్ల అనే నియోజకవర్గం ఉండేది. అక్కడ రెండుసార్లు మాత్రమే ఎన్నికలు నిర్వహించి, అటు తర్వాత దాన్ని టెక్కలిలో కలిపేశారు. 1983లో తెలుగుదేశం ఆవిర్భావం నుంచి టి.డి.పి. పార్టీనే అక్కడ ఆధిపత్యం చలాయిస్తుంది. 2004 మాత్రమే అక్కడ కాంగ్రెస్ అభ్యర్థి విజయం సాధించారు. టి.డి.పి.కి ఇక్కడ మరో ప్రాధాన్యత కూడా ఉంది. ఆ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు టెక్కలి నియోజకవర్గం నుంచి, 1994లో పోటీ చేసి అఖండ మెజారిటీతో విజయం సాధించారు. దాదాపు 41 వేల మెజారిటీతో యన్.టి.ఆర్. గెలుపొందటాన్ని విశ్లేషిస్తే, అక్కడ ఆ పార్టీకి ప్రజాదరణ ఎంత మెండుగా ఉందో అవగతమౌతుంది. శాసనసభకు 40 వేలు మెజారిటీ సాధించిన సందర్భాలు చరిత్రలో అరుదుగా కనిపిస్తాయి.ఆ ఎన్నికల్లో టెక్కలి నియోజకవర్గంలో పోలైన ఓట్లు 95,105 మాత్రమే దానిలో 40,890 ఓట్ల మెజారిటీ యన్.టి.ఆర్.కి. వచ్చాయంటే ప్రత్యర్థులు ఎంత మట్టికరిచావరో అంచనా వేసుకోవచ్చు. ప్రతిపక్ష కాంగ్రెస్ అభ్యర్థికి లభించిన ఓట్లు 25,310 మాత్రమే. 2009లో స్వల్ప మెజారిటీతో గెలుపొందిన కాంగ్రెస్ అభ్యర్థి కె. రేవతీపతి ప్రమాణ స్వీకారం చేయకుండానే మరణించటంతో, ఉప ఎన్నిక అనివార్యమైంది.వారి సతీమణి భారతి పోటీచేసి విజయం సాధించారు.

**రద్దయిన హరిశ్చంద్రపురం**

ఈ నియోజకవర్గానికి 10 సార్లు మాత్రమే ఎన్నికలు జరిగాయి. ఎనిమిదిసార్లు విజయం సాధించినవారు. కింజరాపు వారే. ఎర్రన్నాయుడు నాల్గుసార్లు అచ్చెన్నాయుడు మూడుసార్లు విజయం సాధించగా, 1967లో కింజరాపు కృష్ణమూర్తి స్వతంత్ర అభ్యర్థిగా గెలుపొందారు. 1972,1978 లో పరాజయం పాలైన కృష్ణమూర్తి , వెంకట్రాములు కూడా కింజరాపు బంధువులే. పదిసార్లు ఎన్నికల్లోనూ కింజరాపు వంశాధుల ప్రమేయం లేకుండా ఎన్నికలు నిర్వహించబడలేదని స్పష్టమౌతుంది. ఇక్కడ నుంచి నాల్గుసార్లు విజయం సాధించిన ఎర్రన్నాయుడు శాసనసభలో చీఫ్‌విఫ్‌గా వ్యవహరించారు. అటుతర్వాత 1996, నుంచి 2004 ఎన్నికల వరకు శ్రీకాకుళం నుంచి, పార్లమెంటుకు ఎన్నికయ్యారు. 1996 నుంచి 98 వరకు కేంద్ర క్యాబినేట్‌లో క్యాబినేట్ మంత్రిగా కూడా ఎర్రన్నాయుడు కొనసాగారు.

**– దాసరి ఆళ్వారస్వామి, 93938 18199**

**(నవ్యాంధ్ర మంత్రులు సభాపతులు, పుస్తకం నుంచి)**

### అన్న ప్రోత్సాహంతో రాజకీయ రంగంలోకి

అచ్చెన్నాయుడు అన్న ఎర్రన్నాయుడు శ్రీకాకుళం జిల్లాలో తిరుగులేని నాయకుడు. 1983 లో తెలుగుదేశం పార్టీ.ఆవిర్భవించినప్పటి నుంచి 2004లో హరిశ్చంద్రపురం నియోజకవర్గం రద్దయ్యేవరకు ఆ నియోజవకర్గంలో ఆధిపత్యం పూర్తిగా ఎర్రన్నాయుడుదే. పార్టీతో సంబంధం లేకుండా 1989లో ఎర్రన్నాయుడు హరిశ్చంద్రపురం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా విజయం సాధించుట, ఆ నియోజకవర్గంలో ఆయనకున్న పట్టుకు ప్రత్యక్ష తార్కాణం. 1996 లో హరిశ్చంద్రపురం ఉపఎన్నిక అనివార్యమైంది. అప్పటికి ఎర్రన్నాయుడు హరిశ్చంద్రపురం నియోజకవర్గం నుంచి నాల్గుసార్లు ఇజయం సాధించారు.అధిష్టానం ఆదేశం మేరకు శ్రీకాకుళం స్థానం నుంచి పార్లమెంటుకు పోటీ చేయాల్సి వచ్చింది. అపుడు జరిగిన మధ్యంతర ఎన్నికల్లో మరొకరిని నిలబెట్టటం ఎర్రన్నాయుడుకి ఇష్టం లేదు.తమ్ముడు అచ్చెన్నాయుడ్ని పోటీ చేయమని వెన్నుతట్టి ముందుకు నడిపారు.కళాశాల రోజుల్లోనే యువతరంనేతగా గుర్తింపు పొందారు. బి.యస్.సి. పూర్తి చేసే సమయానికి ఉప ఎన్నికలు ముంచుకొచ్చాయి. అన్న ఆదేశాలను శిరసావహించి, నామినేషన్ దాఖలు చేశారు.పార్టీ అధిష్టానం కూడా అచ్చెన్నాయుడు పేరును ఖరారు చేయటం వెనక ఎర్రన్నాయుడు ప్రోద్బలం ఉందన్న విషయం జగమెరిగిన సత్యమే, " పువ్వు పుట్టగానే పరిమళాలు వెదజల్లుతుంది " అని పెద్దలు చెపుతుంటారు. అచ్చెనాయుడి అది విషయంలో అది అక్షరసత్యమైంది.అంచనాలకు అందని మెజారిటీతో, రాజకీయ అరంగ్రేటంలోనే విజయం సాధించారు. సుమారు 32 వేల ఓట్ల మెజారిటీతో అచ్చెన్నాయుడు విజయం సాధించటం పరిశీలకులను సైతం ఆశ్చర్యపరచింది.1999 నాటికి ఆ మెజారిటీ సుమారు 37 వేలకు పెరిగింది. 2004లో అంత కన్నా ఎక్కువ మెజారిటీతో అచ్చెన్నాయుడు విజయధంకా మ్రోగించారు, నాల్గుసార్లు ఎర్రన్నాయుడు అక్కడి నుంచి విజయం సాధించినా, అంత పెద్ద మెజారిటీ నమోదు కాకపోవటం గమనార్హం.1994 లో మాత్రమే ఎర్రన్నాయుడుకి 27 వేల మెజారిటీ లభించింది. అదే ఆయనకు అత్యధిక మెజారిటీ, అచ్చెన్నాయుడు ఇంత పెద్ద మెజారిటీలు సాధించటం వెనుక అన్న ఎర్రన్నాయుడు కృషి ఉంది. అచ్చెన్నాయుడికి నాయకత్వ లక్షణాలు, ప్రజల ఆదరాభిమానాలు

# రాజధానికి వెయ్యి కోట్లే

**రాజధాని ప్రతినిధి :** రాజధాని ఆంధ్రప్రదేశ్ నూతన రాజధాని అమరావతి నిర్మాణానికి ఇంకా వెయ్యి కోట్లు ఇస్తే సరిపోతుందని కేంద్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది. తాము అన్ని హామీలకూ కట్టుబడి ఉన్నామని, చట్టంలో పేర్కొన్న అన్ని అంశాలనూ దశల వారీగా నెరవేరుస్తామని ఒక పక్క చెబుతూనే, మరోపక్క ప్రత్యేక హెూదా, ప్రత్యేక ప్యాకేజీలు ఇవ్వలేమని చేతులెత్తేసింది. ఏపికి అందించే సాయంపై కేంద్ర ప్రభుత్వం చేసిన అధికారిక ప్రకటనను వెబ్ సైట్‌లో పొందుపరిచింది. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం-2014, ప్రత్యేక హెూదా, ఇతర అంశాలపై నాటి ప్రధాని మన్మోహన్ సింగ్ చేసిన ప్రకటన, విభజన చట్టం అమలుపై నీతి ఆయోగ్ సిఫార్సులు, 14వ ఆర్థిక సంఘం సిఫార్సులు అనే నాలుగు అంశాలను ఆధారంగా ప్రత్యేక సాయంపై ప్రకటన చేశామని ప్రభుత్వం చెబుతోంది. కానీ ఆచరణలో నీతి ఆయోగ్ సిఫార్సులను మాత్రమే ప్రభుత్వం వెబ్‌సైట్‌లో పేర్కొంది. కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ విలేకరుల సమావేశంలో ప్రకటించిన అంశాలనే, మళ్ళీ అధికారిక ప్రకటనలో పునరావృతం చేసింది. అంతే తప్ప కొత్తగా ఏమీ పేర్కొన లేదు. ముందుగా ప్రచారం జరిగినట్లుగా అదనపు నిధులపై తాజా ప్రకటనలో లేకపోవడం గమనార్హం.

**రాజధానికి ఇలా...**

నూతన రాజధాని అమరావతి నిర్మాణానికి ఇప్పటికే రూ.2,500 కోట్లు ఇచ్చామని, ఇంకా రూ.1,000 కోట్లు ఇస్తే సరిపోతుందని స్పష్టం చేసింది.

**వెనుకబడిన జిల్లాలకు...**

వెనుకబడిన (ఉత్తరాంధ్ర, రాయలసీమ) జిల్లాల అభివృద్ధి ప్రత్యేక ప్యాకేజీ ఇప్పటికే రూ.1,050 కోట్లు ఇచ్చాం. రాబోయే సంవత్సరాలో ఇంకా రూ.1,050 కోట్లు ఇస్తామని పేర్కొంది.

**పోలవరం సాయం...**

పోలవరం ప్రాజెక్టుకు అందించే సాయంపై పూర్తిగా స్పష్టత కొరవడింది. 2014 మార్చి తరువాత పోలవరం నిర్మాణానికి వంద శాతం నిధులు కేంద్రమే భరిస్తుందని పేర్కొంది. దీనికి ముందు వ్యయం గురించి ప్రస్తావన లేదు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేసిన వ్యయాన్నే పూర్తి స్థాయిలో ఇవ్వలేదు.

**పిపిపి పద్ధతుల్లో పోర్టులు, విమానాశ్రయాలు...**

దుగ్గిరాజపట్నం పోర్టును పిపిపి విధానంలో నిర్మిస్తునున్నట్లు పేర్కొంది. భోగాపురం, గన్నవరం విమానాశ్రయాల నిర్మాణం, విస్తరణను పిపిపి విధానంలో చేయనున్నట్లు తెలిపింది. ప్రధాన నగరాలను కలపుతూ రోడ్ల అనుసంధానం చేయనున్నట్లు పేర్కొంది. స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, హెచ్‌పిసిఎల్ ద్వారా యూనిట్లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపింది. విశాఖ, విజయవాడ నగరాల్లో మెట్రో రైళ్లను కూడా నిర్మించనున్నట్లు వెల్లడించింది.



టీచర్స్‌డే సందర్భంగా విద్యార్థులు నేర్పిన ఉపాధ్యాయుని గంజి.మార్తాజయరావును సత్కరిస్తున్న రాజధాని వార్తలు ఎడిటర్ పఠాన్ హెచ్.ఖాన్



# హైవేలో ట్రాఫిక్ జామ్

➢ మొదటి పేజీ తరువాయి

రింగురోడ్డు వద్ద ట్రాఫిక్‌లో ఇరుక్కుపోయానని అందువల్ల విమాన అధికారులు సహకరించాలని కోరాడు. ప్రతిరోజూ ఇలాంటి ఫోన్‌కాల్స్ వస్తుంటాయని కనీస సంఖ్యలో ప్రయాణీకులు లేకుండా విమాన సర్వీసులు నడపడం కుదరదని అధికారులు చెబుతున్నారు. ఇన్నర్ రింగ్‌రోడ్డు ట్రాఫిక్‌ను జాతీయ రహదారికి కలపడంతో ఈ సమస్య మరింత జటిలమైందని నగరవాసులు వాపోతున్నారు. ఉదయం, సాయంత్రం ఒకేసారి వాహనాలన్నీ రావడంతో రోడ్డు దాటటం కష్టమైందని సాయినాథ్ అనే స్థానికుడు తెలిపారు. దీంతో ప్రమాదాలసంఖ్య కూడా పెరుగుతుందన్నారు. విమానాశ్రయానికి వెళ్లాలంటే రెండు గంటల ముందే బయలు దేరవలసి వస్తోందని, విమానాశ్రయానికి వెళ్లే క్యాబ్‌లు ఆటోలు ట్రాఫిక్‌ను అదనుగా చేసుకొని రెట్టింపు ధరలను రాబడుతున్నారన్నారు. రామవరప్పాడు నుంచి నిడమానూరుకు వెళ్లే 4 కిలోమీటర్ల దూరంలో విద్యాలయాలు, షాపింగ్ మాల్సు, వాహన షోరూంలు, సూపర్ మార్కెట్లు ఉండటంతో ట్రాఫిక్ సమస్య తలెత్తుతుందని వాహనదారులు వివరించారు. రోడ్లు వెడల్పు చేయడం, లేదంటే బెంజ్ సర్కిల్‌లో నిర్మించే ఫ్లైఓవర్ రామవరప్పాడు రింగ్ రోడ్డు నుంచి నిడమానూరు వరకు పెంచాలని స్థానికులు కోరుతున్నారు.



పులిగొమ్మలో ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరిస్తున్న దృశ్యం

# పులిగొమ్మలో ఘనంగా గురుపూజోత్సవం!


**తాళం హనుమంతరావు,ఉండి(రావా) :** మండలంలోని ఉండి గ్రామానికి చెందిన పులిగొమ్మ ప్రాథమిక పాఠశాలకు చెందిన ఇద్దరు ఉత్తమ ఉపాధ్యాయులను ఉండి లయన్స్ క్లబ్ ఘనంగా సత్కరించింది. జవ్వాది కనక దుర్గా బంగారం, పివి సత్యనారాయణమూర్తిలను క్లబ్ ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేసి సంప్రదాయబద్ధంగా నూతన వస్త్రాలతో, దుశ్శావలతో సముచితమైన రీతిలో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో క్లబ్ అద్యక్ష, కార్యదర్శులు బి సుబ్బరాజు, టి కృష్ణారావు, లయన్స్ ప్రతినిధులు రుద్రరాజు నరసరాజు, కన్నెగంటి రూత్‌కళ, పెన్మెత్స పద్మావతి, వేగేశ్న అనంతలక్ష్మి, కలిదిండి అప్పలరాజు, కె సీతారామరాజు, నంబేరి కాశీవిశ్వేశ్వరరావు, బొండాడ కేసవరావు, బ్రహ్మనందం, గాదిరాజు వెంకటేశ్వరరాజు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి కార్యాలయం ముట్టడిస్తాం

➢ మొదటి పేజీ తరువాయి

ఆరోగ్య భీమా,10లక్షలతో ప్రమాద భీమా కల్పించాలి.

- రాజధాని ప్రాంతంలో రోడ్లు, డ్రెయిన్లు ,స్మశాన వాటికలు ఇతర మౌలిక వసతుల కోసం ప్రత్యేకంగా నిధులు కేటాయించాలి.
- సొంత ఇల్లు లేని నిరుపేదలకు ఉచిత పక్కా ఇళ్ళ పథకం ద్వారా ఇల్లు నిర్మించాలి.
- విద్యార్థులకు యుద్ద ప్రాతిపదికన గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసి నాణ్యమైన విద్యను అందించాలి. రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి కె.వి.వి. ప్రసాద్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి జెల్లి విల్సన్, గుంటూరు, కృష్ణా జిల్లాల సి.పి.ఐ కార్యదర్శులు జంగాల అజయ్‌కుమార్, అక్కినేని వనజ, మంగళగిరి మండల కార్యదర్శి రావుల శివారెడ్డి, గుంటూరు పట్టణ, తుళ్ళూరు మండల కార్యదర్శులు కె.మాల్యాద్రి, గుంటుపల్లి వెంకటేశ్వరరావు, తాడికొండ నియోజకవర్గ వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు చింతరాల కోటేశ్వరరావు, ఎ.ఐ.కె.ఎఫ్ నాయకులు ఈశ్వర్ పాల్గొన్నారు. సదస్సులో వివిధ ప్రాంతాల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.






# ఆత్మస్థైర్యానికి మారుపేరు ఇరా

ఆమె

జీవితంలో పట్టుదల ఉంటే సాధించనది ఏదీలేదనేదానికి ప్రత్యక్షసాక్ష్యం ఇరా. మహిళాలోకానికి ఆత్మస్థైర్యాన్ని, ధైర్యాన్నికలిగించి శారీరక లోపం అవరోధం కాదని మరోసారి నిరూపించింది. ఢిల్లీకి చెందిన ఇరా సింఘాల్. దేశంలో అత్యున్నతమైన పబ్లిక్ సర్వీసెస్ కమిషన్ పరీక్షలో ఏకంగా మొదటి ర్యాంకు సాదించిన ఇరా సింఘాల్ జీవితాశయ సాధనలో అంగవైకల్యం అడ్డంకికాలేదు. సివిల్స్‌లో మొదటి ర్యాంకు సాధించడమంటే మామూలు విషయం కాదు. ఈ పరీక్షరాసిన అందరికీ ర్యాంకు రావడం అంత తేలిగ్గా సాధ్యపడదు. అందరిలా చదివిన ఇరా తనకు ర్యాంకు వస్తుందనీ ఊహించలేదు. మానసికంగా, శారీరకంగా ఎలాంటి సమస్యలు లేనివారికే సాధ్యపడని విషయం తనకు వచ్చినందుకు ఆమె కుటుంబ సభ్యులకే యావత్ భారతావనికి ఆశ్చర్యాన్ని, ఆనందాన్ని కలిగించింది. పుట్టుకతో అంగవైకల్యంతో బాధపడుతున్నా తన జీవితంలో వెలుగులు నింపుకోవడానికి దృఢ సంకల్పంతో ముందుకు సాగుతున్నారు ఇరా. ఢిల్లీకి చెందిన ఇరా ఓ సాధారణ కుటుంబంలో జన్మించారు. తల్లి అనిత సింఘాల్, తండ్రి రాజేంద్రసింఘాల్. పుట్టుకలోనే ఇరా ఓ స్కోలియాసిస్ అనే వెన్నుముక సంబంధిత వ్యాధికి గురయ్యారు. దీనితో ఆమెను అంగవైకల్యం ఆవరించింది. సరిగా కదలలేని స్థితికి చేరుకున్నారు ఆమె. చదువులో చిన్నతనం నుండి చురుగ్గా ఉండి ఉత్తమ ఫలితాలు సాధించుకుంటున్న ఇరాకు వైకల్యం పెద్ద సమస్యగా మారింది. అయినా ఆమె మనో స్థైర్యాన్ని కోల్పోలేదు. తన కలలు సాకారం చేసుకునేందుకు రాత్రింబవళ్లు కష్టపడ్డారు.

ఇరా ఇండియన్ రెవెన్యూ సర్వీసెస్ (ఐఆర్ఎస్) 2010కు ఎంపికయ్యారు. అంగవైకల్యం ఉండటం వల్ల ఆమెకు ఏ పోస్టింగూ లభించలేదు. తొలుత రెవెన్యూ విభాగంలో ఉద్యోగం ఇచ్చేందుకు తిరస్కరించింది. తర్వాత ఆ శాఖ అంగీకరించినప్పటికీ సిబ్బంది, శిక్షణా విభాగం ఒప్పుకోలేదు. స్వీపర్,క్లర్క్‌గా కూడా పనికిరాని ఆమె అధికారిగా ఎలా కొనసాగుతుందటూ అవమాన పరచారు. దీనిని ఇరా సీరియస్‌గా తీసుకున్నారు. తనకు జరిగిన అన్యాయాన్ని ఐఆర్ఎస్ రిజెక్షన్ క్యాట్‌ను ఆశ్రయించారు. విద్యార్హతలు ఉన్నప్పటికీ, తనకు ఉద్యోగం ఎలా ఇవ్వరంటూ ప్రశ్నించారు. ఈ నేపథ్యంలో తీర్పు ఇరాకు అనుకూలంగానే వచ్చింది. 2014లో ఈ కేసును ఆమె గెలిచారు. ఢిల్లీ నేతాజీ సుభాష్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నుంచి ఇంజినీరింగ్ పట్టభద్రురాలైన ఇరా ఎఫ్ఎంఎస్‌లో ఎంబీఏ పూర్తి చేశారు. సివిల్ సర్వీసెస్ పరీక్షను ఆమె సాధారణ కేటగిరీలో రాసి టాపర్‌గా నిలిచారు. ట్రైనింగ్‌లో ఉంటూనే ఐఏఎస్‌కు సిద్ధమయ్యానని ఆమె చెప్పారు. వికలాంగులు, మహిళలు, బాలల సంక్షేమంకోసం పాటుపడతానని ఆమె అభిప్రాయం వెలిబుచ్చారు. అంగవైకల్యం దేనికీ అడ్డురాదనీ, సంకల్పబలం ఉంటే ఎలాంటి లక్ష్యాలనైనా సాధించుకోవచ్చునని ఇరా నిరూపించారు.






ఇరా సింఘాల్‌ను సన్మానిస్తున్న కోదండరాం తదితరులు (ఇన్‌సెట్‌లో ఇరా సింఘాల్)

# నత్తనడకగా సాగుతున్న జాతీయ రహదారి పనులు

**4లైన్ల రహదారులు**
**ఎప్పటికీ పూర్తికానున్నాయోనని ప్రశ్నిస్తున్న ప్రజలు**

**కరింశెట్టి మూర్తి, వీరవాసరం, రాజధాని ప్రతినిధి:** కేంద్రం జాతీయ రహదారులకు నిధులు కొరత లేదని ఒకప్రక్క చెబుతుండగా రాష్ట్రప్రభుత్వం తాను చేయవలసిన భూసేకరణ, ఆక్రమణలు తొలగింపు వంటి సమస్యల పట్ల నిర్లక్ష్యవైఖరి కారణంగా జాతీయ రహదారి విస్తరణ పనులు నత్తనడకన నడుస్తున్నాయి. తూర్పు,పశ్చిమగోదావరి మీదుగా కృష్ణాజిల్లా పామర్రు వరకు వెళ్ళే రహదారి ఇందుకు ఉదాహరణ. తూర్పగోదావరి జిల్లా కత్తిపూడి, కాకినాడ, అమలాపురం, రాజోలు, పాలకొల్లు, వీరవాసరం, భీమవరం, ఆకివీడు, కైకలూరు, గుడివాడ, పామర్రు వరకు గతంలో 214 జాతీయ రహదారిగా ఉండేది. ఈ రహదారిని కృష్ణా జిల్లా బందరు, అవనిగడ్డ, గుంటూరు జిల్లా రేపల్లె మీదుగా ఒంగోలో కలిసేవిధంగా కోస్తా వెంబడి రహదారిగా అభివృద్ధి చెయ్యాలని మండలి బుద్ధప్రసాద్, బూరగడ్డ వేదవ్యాస్ నాయకత్వంలో జరిగిన అఖిలపక్షపోరు ఫలితంగా అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం పశ్చిమగోదావరి జిల్లా దిగమర్రు నుండి మొగల్తూరు, లోసరి, బంటుమిల్లి, పెడన, బందరు మీదుగా అవనిగడ్డ, రేపల్లె నుండి ఒంగోలులో చెన్నె - కలకత్తా జాతీయ రహదారికి కలిసే విధంగా 216 రహదారిగా నామకరణం చేయటం జరిగినది. గతంలోని 214 జాతీయ రహదారిని దిగమర్రు నుండి పామర్రు 108కి॥మి రహదారికి 165 నామకరణం చేస్తారు. గత 20 సంవత్సరాలుగా ఈ జాతీయ రహదారికి అభివృద్ధికి ఎటువంటి చర్యలు తీసుకోవటం జరగలేదు. అయితే రాష్ట్రం విడిపోయిన తరువాత జాతీయ రహదారులపై దృష్టి పెట్టిన కేంద్రప్రభుత్వం ఈ 216, 165 రహదారులపై ప్రత్యేక దృష్టితో నిధులు మంజూరు చేయటం జరిగింది. అయినా రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టకపోవటంతో పనులు ముందుకు సాగటం లేదు. 165 రహదారి పొడవునా పాలకొల్లు, వీరవాసరం, భీమవరం, ఉండి, ఆకివీడు, కైకలూరు, మండవల్లి, గుడివాడ, పామర్రులలో మండల కేంద్రాలు, పట్టణాలు ఉన్నాయి. వీటన్నిటికి పట్టణ గ్రామీణ వాతావరణాలు ఉనికి దెబ్బతినకుండా బైపాస్‌లు భీమవరం, వీరవాసరం, ఉండి, ఆకివీడు, కైకలూరు, గుడివాడ, పామర్రు వరకు నిర్మించవలసిన అవసరం ఉంది. ఈ రోడ్డుపై ఎన్నో సర్వేలు ప్రభుత్వం జరిపినా ఫలితాలు మాత్రం ప్రజలకు అందటంలేదు. దాంతోపాటూ గుడివాడ, మండవల్లి, కైకలూరు, ఆలపాడు, ఉండి, భీమవరం, శృంగవృక్షంలో రైల్వే ట్రాక్‌లపై బ్రిడ్జీలు నిర్మించవలసిన అవసరం ఉంది. ఈ 108 కిలోమీటర్ల రహదారిలో భీమవరం లో యనమదుర్రు డ్రైన్, ఆకివీడులో ఉప్పుటేరు లాంటి పెద్ద డ్రెయిన్లపై వంతెనలు, మేజర్, మీడియం పంట కాలువలు, మురికి కాలువలపై సుమారు 100 వంతెనలు, కల్వర్టులు నిర్మించవలసిన అవసరం ఉంది. ఈ రహదారిని 4లైన్లు రహదారిగా అభివృద్ధిచేయటానికి కేంద్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉన్నా స్థానికంగా పనులు వేగవంత కావటం లేదని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. నిత్యం ఈ రహదారులపై ప్రమాదాలు వల్ల ఎంతో మంది మరణించడం జరుగుతుంది. తరచూ ట్రాఫిక్ అంతరాయం కలుగుతుంది. 20 సంత్సరాలుగా ఈ రోడ్డు పేరుకే జాతీయ రహదారి తప్ప దానికి ఉండవలసిన నిబంధనలు లేవు. ఈ కాలంలో రోడ్డు నెంబర్లు మారటం తప్ప అభివృద్ధి శూన్యమని ప్రజలు తీవ్రంగా విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా ఈ ప్రాంతలోని ప్రజాప్రతినిధులు తమ స్వప్రయోజనాలు వదిలి రహదారులపై దృష్టి పెట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.





వీరవాసరం, పాలకొల్లులో నోచుకోని రహదారి విస్తరణ పనులు

## తుళ్ళూరులో సిద్ధమౌతున్న వాకింగ్ ట్రాక్



తుళ్ళూరులోని వాకింగ్ ట్రాక్ ఇదే

**రాజధాని ప్రతినిధి - తుళ్ళూరు :** రాజధాని ప్రాంతం, మండల కేంద్రమైన తుళ్లూరులో నూతనంగా నిర్మిస్తున్న వాకింగ్ ట్రాక్ పనులు తుది దశకు చేరుకున్నాయి. స్థానిక తులసీ థియేటర్ వద్ద ఉన్న చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్ నిర్మాణం జరుగుతోంది. సుమారు కోటి రూపాయల వ్యయంతో చెరువు చుట్టూ ఆహ్లాదకరంగా వాకింగ్ ట్రాక్‌ను నిర్మిస్తున్నారు. పచ్చదనం నింపేందుకు వివిధ రకాల ముక్కలను చెరువు చుట్టూ నాటి సంరక్షణకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నారు. వాకింగ్ ట్రాక్ నిర్మాణం తుది దశకు చేరుకోవడంతో ఇప్పటికే వాకింగ్ ప్రక్రియ ప్రారంభమైంది. అధికారికంగా వాకింగ్ ట్రాక్‌ను ప్రారంభించేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు.

## కమిషనర్ వెంకటేశ్వరరావుకు ఘన సన్మానం

**కె.వి.రమణారావు, రాజధాని వార్తలు ప్రతినిధి, జంగారెడ్డిగూడెం :** రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా జరిగిన కృష్ణా పుష్కరాల్లో తన సేవలను గుర్తించి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేతుల మీదుగా అవార్డు పొందడం తనకెంతో సంతోషంగా ఉందని, ఈ అవార్డును చైర్‌పర్సన్ బంగారు శివలక్ష్మికి, నగర పంచాయతీ ప్రజలకు అంకితమిస్తున్నానని కమిషనర్ చోడగం వెంకటేశ్వరరావు అన్నారు. జంగారెడ్డిగూడెం నగర పంచాయతీ కార్యాలయంలో రాష్ట్ర అవార్డు గ్రహీత కమిషనర్ వెంకటేశ్వరరావును చైర్‌పర్సన్ శివలక్ష్మి, వైస్‌చైర్మన్ అట్లూరి రామ్మోహన్‌రావు, కౌన్సిలర్లు, సిబ్బంది ఘనంగా సన్మానించారు. పలువురు కమిషనర్ వెంకటేశ్వరరావును అభినందించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ 2004లో తనకు ఒకసారి అవార్డు వచ్చిందని, మరో పర్యాయం తనకు అవార్డు రావడం తన అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు.

బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో : జంగారెడ్డిగూడెంలోని గాయత్రి ప్రాంతీయ బ్రాహ్మణ సేవా సంఘం, వేద గాయత్రి పురోహిత సేవా సంఘం ఆధ్వర్యంలో కూడా కమిషనర్ వెంకటేశ్వరరావును ఘనంగా సన్మానించారు. బ్రాహ్మణ సమాఖ్య సభ్యులు కేఎల్ఎన్ ధనకుమార్, వెంపరాల ప్రసాదశాస్త్రి మాట్లాడుతూ నిబద్ధతతో కూడిన పనితీరుతోనే గుర్తింపు సాధ్యమని కృష్ణా పుష్కరాల్లో కమిషనర్ వెంకటేశ్వరరావు సీఎం నుంచి అవార్డు తీసుకోవడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో తిప్పాభట్ల రామకృష్ణ, కొప్పాక శ్రీనివాసరావు, సమయమంతుల రాధాకృష్ణ, తుట్టకుంట మధుకుమార్, ధూళిపాళ రమణ తదితరులు పాల్గన్నారు.



జంగారెడ్డిగూడెం కమిషనర్ వెంకటేశ్వరరావును సన్మానిస్తున్న పాలకవర్గం

# రసాభాసగా జరిగిన నగర పంచాయతీ సమావేశం

**కె.వి.రమణారావు, రాజధాని వార్తలు ప్రతినిధి, జంగారెడ్డిగూడెం :** జంగారెడ్డిగూడెం నగర పంచాయతీ సాధారణ సర్వసభ్య సమావేశం వాడీవేడిగా గరంగరంగా, రసాభాసగా జరిగింది. చైర్‌పర్సన్ బంగారు శివలక్ష్మి అధ్యక్షతన బుధవారం సమావేశం జరిగింది. సమావేశంలో కౌన్సిలర్లు కౌన్సిలర్ల మధ్య వాదోపవాదాలు, వాగ్వివాదాలు జరిగాయి. ఒకానొక దశలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. సాధారణ సమావేశంలో 8 అంశాలపై, అనంతరం జరిగిన అత్యవసర సమావేశంలో 15 అంశాలపై చర్చించారు. వార్డు కౌన్సిలరు చింతల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గౌరీశంకరపురంలో వేసిన మంచినీటి బోరు టెండర్ ఆమోదం గురించి అభ్యంతరం తెలిపారు. అంతా మీ ఇష్టమేనా.. ఏంటని? సీరియస్ అయ్యారు. దీనిపై చైర్‌పర్సన్, కమిషనర్ సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేశారు. తాను తెలియపరుస్తున్న అభ్యంతరాన్ని పరిగణనలోకి తీసుకోకపోతే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్తానని అన్నారు. కాంట్రాక్టర్లను సపోర్టు చేస్తున్నారా అని ధ్వజమెత్తారు. గౌరీశంకపురంలోని బోరును ప్రస్తుతం డమ్మీ చేశారని, ఆ బోరు నుంచి వచ్చే నీరు సుద్ద నీరని ఆ ప్రాంత ప్రజలు ఫిర్యాదు చేశారని పేర్కొన్నారు. పనిచేయని బోరుకు టెండర్లు ఎలా పిలుస్తారని ప్రశ్నించారు. కేవలం కాంట్రాక్టర్ల బాగు కోసమే ప్రజాధనాన్ని వృథా చేస్తున్నారని విమర్శించారు. దీనికి కొందరు కౌన్సిలర్లు మద్దతు తెలపగా మరికొందరు వ్యతిరేకించారు. అధికారులు, సిబ్బంది మారరు, మేము మారవలసి వస్తోందని ఒకానొక అంశంపై వ్యాఖ్యానించారు. దీనిపై కౌన్సిలర్లు నంబూరి రామచంద్రరాజు, తూటికుంట దుర్గారావు, చిట్టిబోయిన రామలింగేశ్వరరావు తీవ్ర అభ్యంతరం తెలియపరుస్తూ బల్లలపై చరుస్తూ ఆవేశంగా మాట్లాడారు. నంబూరి రామచంద్రరాజు మాట్లాడుతూ కౌన్సిల్ అత్యవసరంగా వేయమంటేనే కాంట్రాక్టరు మంచినీటి ఎద్దడి సమస్య నివారణ కోసం బోరు వేశారని, సుద్ద నీరు వస్తే కాంట్రాక్టరు ఎలా బాధ్యుడవుతాడని ప్రశ్నించారు. బోరు వేసినందునే బిల్లు చెల్లించాల్సి వచ్చిందని తెలిపారు. దీంతో ఇరుపక్షాలు వాదోపవాదాలతో సమావేశం రసాభాసగా మారింది. గందరగోళ పరిస్థితి ఏర్పడింది. నూతన పాలకవర్గం ఏర్పడిన తర్వాత అధికార పార్టీలోని కౌన్సిలర్ల మధ్య ఇంతటి తీవ్ర ఉధృత వాతావరణం ఏర్పడటం ఇదే ప్రథమం. ఉద్రిక్త వాతావరణం ఏర్పడిన దశలో వైస్‌చైర్మన్ అట్లూరి రామ్మోహనరావు కూడా కలగజేసుకున్నారు. కమిషనర్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఈ బోరు విషయంపై మాట్లాడటానికి సంబంధిత అధికారులను ఏలూరు నుంచి రప్పిస్తామని తెలిపారు. కౌన్సిలరు చిట్టిబోయిన రామలింగేశ్వరరావు మాట్లాడుతూ పట్టణంలోని ప్రయివేటు వ్యాపారసంస్థలు, హెూటళ్ల వద్ద చెత్తను నగర పంచాయతీ సిబ్బంది తొలగిస్తున్నారని, వారి వద్ద నుంచి సర్వీసు ఛార్జీలు ఎందుకు వసూలు చేయడం లేదని ప్రశ్నించారు. సమావేశంలో కౌన్సిలర్లు బబ్బర రాజ్‌పాల్‌కుమార్, కొంచాడ పార్వతి, మేకల అరుణరాణి, లట్టి రాజేశ్వరి, పసుమర్తి రమాదేవి, కోలా కామేశ్వరి తదితరులు పలు అంశాలను ప్రస్తావించారు.



సమావేశంలో మాట్లాడుతున్న కౌన్సిలర్లు, (ఇన్‌సెట్‌లో) చైర్‌పర్సన్ శివలక్ష్మి.


**జనరల్ స్టోర్స్**

| | | | |
|---|---|---|---|
| శ్రీ విజయలక్ష్మీ | తుళ్ళూరు | చందోలు సత్యనారాయణ | 9441411432 |
| ఎపి.ఎస్.ఆర్. | తుళ్ళూరు | పురపాటి శ్రీనివాసరావు | 94411 28030 |
| ఖాజా ఖాదార్ | రాయపూడి | షేక్ జానీ | 9948450761 |
| తేజశ్వి | మందడం | నన్నపనేని నరేష్ | 9063631234 |
| దాదా | రాయపూడి | కౌసర్ | 99890 35143 |

**రియల్ ఎస్టేట్**

| | | | |
|---|---|---|---|
| శ్రీ సాయిరామ్ | తుళ్ళూరు | పి. పోతురాజు | 9985853188 |
| వంశీకృష్ణ | పెదపరిమి | ఎ.రాము | 9848551688 |
| క్యాపిటల్ | తుళ్ళూరు | వి.వీరాంజనేయులు | 9346229631 |
| నాగార్జున | రాయపూడి | చెరుకూరి బాబి | 7287098458 |
| రియల్‌టర్స్ | రాయపూడి | ఎండి ఆదామ్ | 9441754056 |

**సెలూన్ షాప్**

| | | | |
|---|---|---|---|
| స్టైల్ ఫర్ మెన్ | తుళ్ళూరు | ఎస్.ఎమ్.జాని | 9440307123 |
| వెస్ట్రన్‌లుక్ | పెనుమాక | గోపి | 9908183377 |

**రెస్టారెంట్స్**

| | | | |
|---|---|---|---|
| గోదావరి రుచులు | తుళ్ళూరు | యన్.రామరాజు | 9703908055 |
| బిర్యానిస్ | విజయవాడ | ------ | 7032202222 |
| శ్రీ విజయ గణపతి బ్రాహ్మణ | విజయవాడ | కె.లక్ష్మీ,గణపతి | 9948462515 |
| అతిధి | వెలగపూడి | సందీప్ | 9441 228460 |
| చినస్వామి రాజధాని | సచివాలయం ప్రాంతం | | 9963441052 |

**జ్యూయలర్స్**

| | | | |
|---|---|---|---|
| లలిత | తుళ్ళూరు | నాలమాలు మధు | 7905505854 |
| రాజా | తుళ్ళూరు | ప్రభురాజా | 9581500500 |

**షాప్స్**

| | | | |
|---|---|---|---|
| రేమాండ్స్‌టైలర్స్ | తుళ్ళూరు | ఎస్.కె. జాని | 9492470426 |
| వర్షిత ఫోటోస్టాట్ | రాయపూడి | పోతురాజు | 9985853188 |
| రాయల్ ఫర్నిషింగ్స్ | తుళ్ళూరు | కె. సుబ్బారావ | 9492485385 |
| బిస్మిల్లా పెయింటింగ్ వర్క్స్ | రాయపూడి | షేక్. మజీదు | 7095880828 |
| కె.జి .ఎన్. కారు ట్రావెల్స్ | రాయపూడి | ఎస్.కె.సుబాని | 97040 74820, |
| సి .ఓ వైభవ్ డ్రస్సెస్ | తుళ్ళూరు | వెంకట పున్నారావు | 08645-244484 |
| ఓ.కె.టైలర్స్ | తుళ్ళూరు | వెంకటేశ్వరరావు | |
| చైతన్య గోదావరి | | | |
| గ్రామీణ బ్యాంకు | రాయపూడి | | 08645244266 |
| శైవక్షేత్రము | తాళ్ళాయపాలెం | శివస్వామిజీ | 08863297856 |
| ఉంగరాల హుస్సేన్ టెంట్‌హౌస్ | రాయపూడి | ఉంగరాల . ఖాజ | 9441275466 |
| లాస్య డిజిటల్ స్టూడియో | రాయపూడి | రవికుమార్ | 9491647400 |

**ట్రేడర్స్**

| | | | |
|---|---|---|---|
| సాయి గణేష్ | వెలగపూడి | జొన్నలగడ్డ మనోజ్ కుమార్ | 7382371111 |
| శ్రీ చంద్రిక | రాయపూడి | కోలా శ్రీనివాసరావు | 9908073516 |


**ఎలక్ట్రికల్ వర్క్**

| | | | |
|---|---|---|---|
| ఫయాజ్ | రాయపూడి | షేక్. కలాం | 9440521023 |
| న్యూస్టార్ | రాయపూడి | షేక్. ఖాజా | 9553741230 |
| స్టార్ | విజయవాడ | ఎస్.కె.షరీఫ్ | 97038 14862 |
| గ్రీన్ అండ్ కూల్ | తుళ్ళూరు | ఎస్. జాని | 96031 06678 |


## ఈఎస్ఐసీ వర్తింపు పరిధి రూ.21వేలకు పెంపు....

**ఉద్యోగులకు శుభవార్త...**

**కావేటి హరీష్, రాజధాని ప్రతినిధి:** ఈఎస్ఐసీ వర్తించడానికి ఉండాల్సిన నెలసరి వేతనాన్ని ఈఎస్ఐసీ రూ.15,000 నుంచి 21,000 పెంచుతూ ఈఎస్ఐసీ బోర్డు నిర్ణయం తీసుకుంది. ఈమేరకు బోర్డు ఛైర్మన్, కేంద్ర కార్మికశాఖ మంత్రి బండారు దత్తాత్రేయ వివరాలను వెల్లడించారు. ఈఎస్ఐసీ పరిధిలో ప్రస్తుతం 2.6కోట్లమంది సభ్యులుగా ఉన్నారు అని దీనివల్ల మరో 50లక్షల మంది లబ్ధి పొందుతున్నారు అని ఆయన వివరించారు. కనీసం కుటుంబానికి నలుగురు చొప్పున తీసుకున్న 10కోట్ల మంది లబ్ధి పొందుతున్నారు అని ఆయన అన్నారు. ఈపీఎఫ్ పరిధి కూడా పెంచే యోచనలో ఉన్నామని.. తుదుపరి సమావేశంలో బోర్డు సభ్యులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని అన్నారు.



## నల్లధనం వివరాలు ఇవ్వండి..

**ఆర్‌బీఐని కోరిన సిట్..**

**కావేటి హరీష్, రాజధాని ప్రతినిధి:** దేశం నుంచి అక్రమంగా తరలిపోయిన నల్లధనం వివరాలను దర్యాప్తు సంస్థలకు ఇవ్వాలని భారతీయ రిజర్వ్ బ్యాంక్(ఆర్‌బీఐ)ను ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్) కోరింది. సంస్థాగత నిర్మాణంలో భాగంగా నల్లధన వివరాలను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ వంటి సంస్థలతో పంచుకోవాలని. సిట్ ఛైర్మన్ ఆర్‌బీఐను కోరారు అని ఆర్థిక మంత్రిత్వశాఖ ట్వీట్ చేసింది. ఈ విషయమై విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ ఎంబీ షా నేతృతంలోని సిట్ బృందం ఆగస్ట్ 11న ఆర్‌బీఐకి గవర్నర్‌కు లేఖ రాసింది. దేశం నుంచి అక్రమంగా మళ్ళించిన నల్లధన వివరాలను ఎప్పటికప్పుడు దర్యాప్తు సంస్థలకు అందజేయాలని అందులో కోరింది. నల్లధనంపై దర్యాప్తు చేసేందుకు సుప్రీం కోర్టు సిట్ బృందాన్ని ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆర్‌బీఐ సేకరించిన నల్లధన వివరాలను సెంట్రల్ ఎకనామిక్ ఇంటెలిజెన్స్ బ్యూరో(సీఈఐబీ), ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ), డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ అండ్ సీబీడీటీ తదితర ఇతర దర్యాప్తు సంస్థలతో పంచుకోవాలని సిట్ కోరింది. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని పక్కా సమాచారం ఉండాల్సిందేనని సిట్ పేర్కొంది. ఏదోక ఏజెన్సీ వద్ద సమాచారం ఉంటే ఖచ్చితంగా చర్యలు తీసుకునేందుకు అవకాశం ఉంటుంది అని పేర్కొంది. ప్రస్తుతం విదేశీ మారక లావాదేవీలకు సంబంధించిన అన్ని వివరాలు ఆర్‌బీఐ వద్ద ఉన్నాయి.




## మహిళా ఉద్యమనేత నాగళ్ల రాజేశ్వరమ్మ కన్నుమూత

**కావేటి హరీష్, రాజధాని ప్రతినిధి:** అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం రాష్ట్ర కమిటి సభ్యురాలు, సీపీఎం సీనియర్ నాయకురాలు మహిళా ఉద్యమనేత నాగళ్ల రాజేశ్వరమ్మ(102)ఆదివారం ఉదయం 10గంటలకు కృష్ణాజిల్లా ఉయ్యూరు మండలం కాటూరులోని తన నివాసంలో కన్నుమూసారు. ఆమె రెండున్నర ఏళ్లుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. మధ్య తరగతి రైతు కుటుంబం నుంచి వచ్చిన రాజేశ్వరమ్మ పలు ఉద్యమాల్లో పాల్గొని మహిళాసమస్య పరిష్కారానికి కృషి చేశారు. పుచ్చలపల్లి సుందరయ్య, చెంద్రా రాజేశ్వరావు, కడియాల గోపాలరావు, ప్రోత్సాహంతో 1942లో కమ్యూనిష్ట్ పార్టీలో చేరి ఎన్నో ఉద్యమాల్లో భాగస్వాములు అయ్యారు. 1964లో వామపక్షాల్లో చీలిక తర్వాత ఆంధ్రప్రదేశ్ మహిళా సంఘం ప్రథమ మహా సభలో రాష్ట్ర కమిటీ సభ్యురాలుగా ఎన్నికయ్యారు. సీపీఎం రాష్ట్ర కార్యాదర్శి పి.మధు, తెలంగాణ నేతలు మల్లు స్వరాజ్యం,పుణ్యవతి తదితరులు ఆమె భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె అంతిమ యాత్రలో పాల్గొన్నారు.



స్వస్తిశ్రీ చాంద్రమానేన శ్రీ దుర్ముఖినామ సంవత్సరం

# నాడీ జ్యోతిష్యం

ఆకుల వేణునాథ్ సిద్ధాంతి
cell : 90324 50197

## 12 రాశుల ఫలితాలు సెప్టెంబరు 11 - 17

**మేషరాశి :** 07సం॥ నుండి 13 సం॥ వయస్సు వారికి విద్యాభ్యాసం అతి కష్టము ఆటంకాలు ఆర్థిక పరంగా అనేక ఇబ్బందులు తల్లి తండ్రుల విషయాలలో జీవిత భారం ఎక్కువ. ఆప్తుల నుంచి అవమానభంగములు అయితే అదృష్టం లాటరీ యోగంలాగ కొన్ని విషయాలలో అనుకూలతలు లభించుట చేసిన పుజాఫలితాలు ఉంటే మరింత లాభాలు సమకూరుతుంది. వివాహాది శుభకార్యాములు అంతర్గిత: సంతృప్తినిస్తుంది.

**వృషభరాశి:** 13 సం॥ నుండి 20సం॥ వయస్సు వారికి కుటుంబాభివృద్ధి కోసం అనేక మానసిక టెంక్షన్స్‌తో భార్యభర్తలు అందరు కష్టపడతారు.ు అతికష్టములో కూడా అదృష్టం లాటరీ యోగం లాగ జీవిత గమనం ఉంటుంది. సంతానం విషయంలో అనేక అలోచనలు కష్టపడవలసి ఉంటుంది. చేసి పుజా ఫలితాలు ఉంటే కొంత ఓదార్పు ఉంటుంది. అంతర్గత: వివాహాది శుభకార్యాలు వల్ల సంతృప్తినిస్తుంది.

**మిధునరాశి :** 20 సం॥ నుండి 26 సం॥ వయస్సు వారికి భవిష్యత్ పై ముందుగానే ఉహాశక్తి అనుకూలతలు అర్థం అయిపోతాయి జీవనపోరాటంలో ధైర్యసాహాసాలు ప్రకటించి ముందుకు సాగుతారు. తల్లి, తండ్రి అస్తిపాస్తులు గురించి అలోచనలు చేస్తారు. తక్కువ స్థాయిలో వారికి సేవ చేసి లాభాలు పొందుతారు చివరకు బ్రతుకు బండికి కావలసినంత వరకు ధనం లభిస్తుంది.

**కర్కాటక రాశి:** 27సం॥ నుండి 32 సం॥ వయస్సు వారికి సర్వ సుఖసౌఖ్యాలు మీ ముందే ఉంటాయి.ప్రతి విషయంలో హ్యాపి ఫీలింగ్ వచ్చే ధనం వస్తుంది.ఖర్చు అలాగే ఉంటుంది. తెలుసు కాని తెలియదు అనేక మానసిక టెంక్షన్స్, తలలోని నరాలు ఒత్తిడులు వ్యతిరేకతలలో అనుకూలతలు స్త్రీ సంబంధములలో జాగ్రత్తలు సంతానం విషయంలో అభివృద్ధిలో చికాకులు పోయింది.దక్కిందిరా అనిపించుకొనుట.

**సింహరాశి:** 33సం॥ నుండి 39 సం॥ వయస్సు వారికి దినదినాభివృద్ధి వివాహది శుభకార్యాలు వల్ల లాభాలు భవిష్యత్ ముందుగానే తెలిసిపోవుట ఎంత ధనం వచ్చిన చివరకు కావలసినంత వరకు జరుగుబాటు అవుట సంసారసౌఖ్యం బంధు, మిత్ర, సపరివారం వల్ల మిశ్రమ ఫలితాలు సంతానం విషయంలో ప్రేమ వివాహాది శుభకార్యాలు ఉండవచ్చు. మొత్తం మీద అంతర్గత: ఆత్మసంతృప్తి వ్యక్తం పరచుట.

**కన్యరాశి :** 40సం॥ నుండి 45 సం॥ రాల వయస్సువారికి జీవితంలో అనేక జీవితానుభవాలు పొందుట శారీరక మానసికంగా బలహీనం, బందు, మిత్ర, సోదర, సోదరీమణులు ప్రతి విషయంలో అందరు ఆటంకాలు పొందుట స్త్రీ, పు,భార్య, భర్తలు సుఖ శాంతులు అభివృద్ధి సర్వ విషయాలు మిశ్రమ ఫలితాలు పొందుతారు.అంతర్గత:, బహిర్గత: సంతాన విషయంలో కూడా జీవితంలో అలోచనలతోనే సాగిపోతుంది.

**తులారాశి :** 46సం॥ నుండి 52 సం॥ రాల వయస్సు వారికి బలహీనంలో వివాహాది శుభకార్యాలు దినదినాభివృద్ధి అదృష్టం లాటరీ యోగం పోయింది. దక్కింది అనిపించుకొనుట అంతర్గత: బహిర్గత: అలా జీవితం సాగి పోతుంది.దానదర్మ దైవభక్తి క్రియలు చేయుట అన్ని విధాలుగా అలోచించి ధనంను వినియోగించుట కావలసినంతవరకు సద్దుబాటు అగుట అమ్మయ్య అన్న సంతృప్తి కలుగును.

**వృశ్చికరాశి :** 53 సం॥ నుండి 58 సం॥రాల వయస్సు వారికి ప్రేమ వివాహాది శుభకార్యాలు వృత్తి ద్వారా అనుకూటించుట అనేక మానసిక టెంక్షన్స్‌లో కూడా దక్కిందిరా అనుకొనుట. స్త్రీలు/ భార్య సంతాన యోగ అదృష్టం వల్ల దినదినాభివృద్ధి జరుగును. తల్లి, తండ్రి, గృహం సర్వ విషయాలలో చికాకులు చేసిన పుజా ఫలితం వల్ల అంతర్గత: బహిర్గత: సంతృప్తి కలుగును.

**ధనస్సురాశి :** 59 సం॥ నుండి 65 సం॥రాల వయస్సు వారికి పూర్వా ,పుణ్య ఫలితం వల్ల వృత్తి వ్యవహార స్థానంలో ప్రేమవివాధి శుభకార్యాలు వల్ల లాభాలు పొందుట పెద్దలు అందరి సహాకారం లభించును. అనేక మానసిక టెంక్షన్‌లో సర్వ సుఖాలు పొందుట. కుటుంబంలో పురుషులు అందరు డైరెక్టర్స్ అనిపించుకొనుట అంతర్గత: బహిర్గత: ఆత్మ సంతృప్తితో అందరు జీవించుట.

**మకరరాశి :** 66 సం॥ నుండి 72 సం॥రాల వయస్సు వారికి ఆందోళన, ఆతురత, తొందరపాటు నిర్ణయాలు తీసుకొనుట తద్వారా కుటుంబ, గ్రామ ,రాష్ట్రా ప్రతి ఒక్కరికి వ్యతిరేకతలు పొందుట జీవితగమనం నీచపొందినట్లు గమనించుట చివరకు భార్య,పేరెంట్స్, రాజకీయ నాయకులు/ కేంద్రం, హోయ్, తాత, తండ్రి ప్రతి ఒక్కరుతో వ్యతిరేకతలు పొందుట శారీరకంగా మానసికంగా క్రుంగిపోవుట అంతర్గత: తనను తాను రక్షించుకొనుట మేలు అనికొని మానసింకగా క్రుంగిపోవుట అంతర్గత: తనను తాను రక్షించుకొనుట మేలు అనికొని ఓపెన్ మైండ్ రహస్య వర్తనం చేయుట గిల్లి గిల్లించుకొనంత పని అగుట అంతర్గత: భార్య /పిల్లలు యోగా అదృష్టము వల్ల కొన్ని ఆస్తిపాస్తులు ఐశ్వర్యం దక్కుట అంతర్గత: రహస్యం వర్తానంతో మాయే వేష ధారణతో అమ్మయ్య అనినిలదొక్కుకొనుట బతికాం బాబోయి అనుకున్న అనుకోవచ్చు. జీవితం ఒక మాయా ప్రపంచంలాసాగుట.

**కుంభరాశి:** 73 సం॥ నుండి 78సం॥రాల వయస్సు వారికి అదృష్టం, లాటరీ యోగం భవిష్యత్ ముందే ఉహాశక్తి గమనం స్త్రీ/పు/ భార్య/భర్తలు దినదినాభివృద్ధి సదాలాభాలు పొందుట అందరి అనుకూలతలు పొందుట సహకరింతురు. సర్వ సుఖ సౌఖ్యాలు పొందుతారు.అంతర్గత: బహిర్గత: ఆత్మసంతృప్తి పొందుట పెద్దలు దేవతలు చేసిన పూజాపుణ్యఫలితాలు ఫలించుట అమ్మయ్య అన్న ఆత్మసంతృప్తితో జీవనగమనం చేయుట.

**మీనరాశి :** 0 నుండి 6సం॥ రాల వయస్సు వారికి దైవభక్తి క్రియలు చేసిన పూజాపుణ్యఫలితాలు ఉంటే వాటి ఫలితంలో అప్త అవమానభంగములు వ్యతిరేకతలు పోయి స్త్రీ/పురుషులు / భార్య/ భర్తలు కుటుంబంలో అందరు సుఖశాంతులతో ఉండుదురు.ధైర్య సాహాసాలు ప్రకటించు కొని పుణ్యం లేదా నిల్వ ధనం రహస్యంగా దాచుకొందుతారు. అంతర్గత: సంతృప్తి పొందుతారు.

# ఢీ....అంటే...ఢీ..

- జియో 4జీకి పోటీగా బీఎస్ఎన్ఎల్ భారీ డేటా
- రూపాయికే 1 జీబీ డేటా
- ఆరు నెలల ప్రమోషనల్ ఆఫర్
- టెలికం రంగంలో ప్రైస్ వార్

**న్యూఢిల్లీ :** పండుగల సమయంలో మొబైల్ ఫోన్ వినియోగదారులకు మరింత ఆనందం అనుభవించే అవకాశం ఏర్పడింది. రిలయన్స్ అధినేత ముఖేష్ అంబానీ జియో పేరుతో సంచలన ఆఫర్‌లు ప్రకటించడంతో మార్కెట్‌లో జియో పోటీని తట్టుకునేందుకు ప్రభుత్వరంగ సంస్థ బీఎస్ఎన్ఎల్ భారీ ఆఫర్ ప్రకటించింది. దీంతో భారత టెలికం రంగంలో వార్ కి వన్‌సైడ్ కాబోదని స్పష్టమవుతోంది. ఆరు నెలల ప్రమోషనల్ ఆఫర్‌తో అన్ లిమిటెడ్ బ్రాడ్ బ్యాండ్ కనెక్షన్‌ను అందించనున్నట్లు బీఎస్ఎన్ఎల్ ప్రకటించింది. అన్ లిమిటెడ్ బ్రౌజింగ్‌తో పాటు నెలకు 300 జీబీ డేటాను వినియోగదారులు డౌన్ లోడ్ చేసుకోవచ్చని బీఎస్ఎన్ఎల్ చైర్మన్, ఎండీ అనుపమ్ శ్రీవాస్తవ తెలిపారు. 'బీబీ249' ప్లాను ద్వారా వినియోగదారుడు ఒక జీబీ డేటాకు రూపాయి కంటే తక్కువ చెల్లించినట్లవుతుందని తెలిపారు. ఈ నెల 9 నుంచి ఈ ఆఫర్ ప్రారంభంకానుందని వెల్లడించారు. ఆరు నెలల ప్రమోషనల్ ఆఫర్ తర్వాత వినియోగదారులు వారికి నచ్చిన రెగ్యులర్ ప్లానుకు మారొచ్చని తెలిపింది. కొత్త ఆఫర్ ద్వారా వినియోగదారులను ఆకర్షించేందుకు అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు. దేశంలో బ్రాడ్ బాండ్ సర్వీసులకు జీబీకు అత్యల్పంగా చార్జ్ చేస్తోంది ఒక్క బీఎస్ఎన్ఎల్ మాత్రమేనని చెప్పారు.

# ఎలాంటి కొబ్బరి తినాలి?

## ఆరోగ్యం



డాక్టర్. మంతెన సత్యన్నారాయణ

కొబ్బరి అంటే కొలెస్ట్రాల్ అనే భయం అందరిలోనూ వచ్చి, ఇప్పుడు పూర్తిగా దానిని తినడం మానేసారు. కొబ్బరి, ఇతర గింజల కంటే కూడా గొప్ప ఆహారము. మానవుని మేధాశక్తిని, తెలివితేటలను అభివృద్ధి చేసుకునేవి అన్నీ కొబ్బరిలో ఉన్నట్లు మన పెద్దలు గ్రహించి, దానిని ప్రసాదం రూపంలో తినిపించారు. పెళ్ళి చేసేటప్పుడు కూడా చివరకు కొబ్బరికాయనే చేతిలో పెట్టి మరీ చేస్తారు. శుభకార్యాలకు దాన్నే ముందు కొడతారు. ఇతర రాష్ట్ర ప్రజలతో పోలిస్తే కొబ్బరి బాగా తినే కేరళ వారికే మేధాశక్తి ఎక్కువగా ఉండడం అందరికీ తెలిసినదే. మనందరం విడిగా కొబ్బరి కాయను కొట్టి వాడుకోవడం లేదు. ఎప్పుడన్నా దేముడికి కొట్టినప్పుడు మాత్రమే దాన్ని వాడుకుంటున్నాము. ఎలాంటి కొబ్బరి తింటే లాభం వస్తుందో ఆ రకంగా పక్వానికి వచ్చిన కాయనే దేముడి దగ్గర కొట్టాలని నియమం పెట్టారు. దేముడి దగ్గర కొట్టాడానికి పనికి రాని కొబ్బరికాయకు మూడు లక్షణాలను చెప్పారు. అవి, మొదటిది నీళ్ళు నిండా ఉన్నకాయ (ఊపితే మ్రోగదు) పనికిరాదన్నారు. అందులో కొబ్బరి లేతగా ఉండి వట్టి పిండి పదార్థమే తప్ప ఇతర పోషకపదార్థంలు తయారు కావు కాబట్టి వద్దన్నారు. రెండవది, నీళ్ళు ఊపినా మ్రోగని కురిడీ కాయను. ఎందుకంటే, అందులో కొబ్బరి బాగా ముదిరిపోయి అంతా నూనెగా, క్రొవ్వు పదార్థాలుగా మారిపోయి ఉంటుంది. అది తింటే మనకు నష్టము కాబట్టి దాన్ని వద్దన్నారు. మూడవది, తొడిమలేని కొబ్బరి కాయ దేముడికి కొట్టడానికి పనికిరాదనడంలో అర్థం చూస్తే, తొడిమ ఊడిన కాయకూడా బాగా ముదిరిపోయి ఉంటుంది. కాబట్టి వద్దన్నారు. ఏ కాయ కొట్టమన్నారంటే, ఊపితే మూడు వంతులు నీరు మోగే ముప్పేటకాయను. అందులో కొబ్బరి తేలిగ్గా జీర్ణమయ్యే స్థితిలో ఉంటుంది. హాని కలిగించే క్రొవ్వు పదార్థాలు అందులో తయారు అయివుండవు. కొబ్బరి పాలు కారే స్థితిలో ఉంటుంది. అన్ని పోషక పదార్థాలుండి, ఏ నష్టమూ లేని స్థితిని గ్రహించిన మన పెద్దలు దూరదృష్టితో ఈ అలవాటును చేసారు. శాస్త్రజ్ఞులు, డాక్టర్లు చెప్పినవే ఈ మధ్య ప్రజలు వింటున్నారు గానీ పెద్దలు చెప్పినవి పక్కన బెడుతున్నారు. ఆ కొబ్బరిలో కొలెస్ట్రాల్ పదార్థాలుండవు. కొబ్బరి తినే గుండె జబ్బులొస్తాయన్నది అపోహ. లెక్క ప్రకారం ఇండియాలో బాగా కొబ్బరి తినే కేరళ రాష్ట్ర ప్రజలకు ఎక్కువ గుండె జబ్బులుండాలి. విచిత్రమేమిటంటే, ఇండియాలో కేరళ రాష్ట్రమే అతి తక్కువ మంది గుండె రోగులను కలిగియున్నట్లుగా నమోదు అయ్యింది. కొబ్బరి వాడబట్టే గుండె జబ్బులు లేవని కేరళ శాస్త్రజ్ఞులు నిరూపిస్తున్నారు. కొబ్బరిలో అలాంటివి ఎన్నో మంచి గుణాలున్నాయి. నములుతుంటే బాగా పిప్పి వచ్చే కొబ్బరి కాకుండా, పాలు వచ్చే కొబ్బరిని రోజుకి ఒక కాయ చొప్పున ప్రతి మనిషీ తింటే ఎంతో మంచిది. తిరుగులేని బలం. పోషక పదార్థాల గని పచ్చి కొబ్బరి. ప్రతిరోజు విడిగా తినడం కుదరనివారు కూరలలో పొయ్యిమీద నుండి దించేముందు చల్లుకుని తినడం మంచిది. ప్రతి ఇంట్లో గ్రుడ్లను పగులగొట్టే సాంప్రదాయాన్ని ప్రక్కకు పెట్టి కొబ్బరి కాయలను కొట్టడం ప్రారంభిద్దాం.

### ఏ పండ్లను ఎవరెప్పుడు తినాలి?

గింజల తరువాత శరీరానికి పండ్లు మంచి ఆహారము. పండ్లు ఎక్కువసేపు ఎక్కువ శక్తిని ఇవ్వలేకపోయినా తేలికగా జీర్ణమయ్యే పిండి పదార్థాలు, విటమిన్లు, మినరల్స్, పీచుపదార్థాలు మొ॥ పోషక పదార్థాలు కలిగి ఉండి తర్వగా శక్తినందించడానికి ఉపయోగపడతాయి. ఈ పండ్లను ప్రతిరోజు కనీసం 20-25 శాతం అన్నా తింటే మంచిది. రుచిగా ఉంటాయి. వండు కోవలసిన పనిలేదు. ఉప్పు, నూనెలతో పనిలేకుండా తినవచ్చు. ఏ కాలంలో లభించే పండ్లను ఆ కాలంలో తింటే మంచిది. పురుగుమందులు బాగా ఎక్కువగా వాడే ద్రాక్ష, యాపిల్ లాంటి పండ్లను మానివేయడం ఉత్తమం. దానిమ్మ సీడ్‌లెస్ అయితే ఉపయోగం తక్కువగా ఉంటుంది. సాయంకాలం సమయంలో బజ్జీలు, సమోసాలు లాంటివి తింటే ఆకలి చిచ్చుపోతుంది. అందుచేత వాటికి బదులుగా ప్రతిరోజూ సాయంత్రం 4,5 మధ్య తేలికగా జీర్ణమయ్యి, త్వరగా శక్తినిచ్చే పండ్లను తినడం మంచిది. షుగరు వ్యాధి ఉన్నవారు జామ, దానిమ్మ, బత్తాయి, నారించ, పుల్లటి రేగికాయలు, నేరేడు పండ్లు మొ॥నవి తింటే షుగరు పెరగదు. బరువు తగ్గవలసిన వారు అరటి పండ్లను మానండి. మామిడి, సపోటా, సీతాఫలం, పనస తొనలు మొ॥లగు వాటిని ఎక్కువగా తినదలిచినప్పుడు సాయంకాలం 5,6 గంటల మధ్యలో సరిపడా తిని ఇక ఆ రోజు భోజనం మానండి. చీకటి పడిన తరువాత కూడా ఏమీ తినవద్దు. మిగిలిన వారు ఏ పండ్లనైనా 4,5 గంటల మధ్యలో మీకు కావలసినన్ని తినండి. డబ్బులు లేనివారు అయిదే రోజూ జామకాయలు 2,3 తిన్నా లాభం అందరిలాగనే ఉంటుంది. అందులో ఉప్పు, కారం మాత్రం పెట్టకండి. ఈ పండ్లతో పాటు ఖర్జూరం పండ్లను కూడా 5,10 వరకూ తినవచ్చు. ఎవరికన్నా ఉదయం పూట మొలకలు తిన్నాక పొట్ట నిండకపోతే అరటి, బొప్పాయి, జామ లాంటి పండ్లను మొలకలతోపాటు వాడుకోవచ్చు. భోజనంతో పాటు పండ్లను తినడం మంచిది కాదు. పొట్టలో ఖాళీగా ఉన్నప్పుడే, విడిగా పండ్లను తింటే అవి కాసేపట్లో రక్తంలోకి వెళ్ళి, మనకు వెంటనే లాభాన్ని అందిస్తాయి.

# గణేశ్ సాయి బిర్యానీ పాయింట్ ప్రారంభం







**రాజధాని ప్రతినిధి, వెలగపూడి :** రాజధాని ప్రాంతంలో ఉద్యోగులు, వ్యాపారులు పెరుగుతున్న నేపథ్యంలో ఇక్కడ అనేక దుకాణాలు, మరీ ముఖ్యంగా హోటళ్లు వెలుస్తున్నాయి. వెలగపూడి సచివాలయ ప్రాంతంలో గురువారం ప్రారంభించిన 'గణేశ్ సాయి బిర్యానీ పాయింట్' మంచి రుచికరమైన చికెన్ బిర్యాని, పలావు, శాఖహర భోజనం సరసమైన ధరలకు లభిస్తున్నాయి. రాజధాని ప్రాంతంలో కార్యక్రమాలకు విచ్చేస్తున్న వారు, ఉద్యోగులు, కార్మికులు పరిసర గ్రామస్తులు బిర్యానీ పాయింట్ రుచులను ఆస్వాదిస్తున్నారని హోటల్ యజమాని గిరి ఆనందం వ్యక్తం చేస్తున్నారు. రానున్న రోజుల్లో మరిన్ని రుచులను అందిస్తామని ఆయన తెలిపారు. కావాల్సిన వారు వివరాల కోసం 8885778377కు సంప్రదించవచ్చున్నారు.

# దసరా నుంచి కొత్త జిల్లాలు అమలు: సీఎం కేసీఆర్



**కావేటి హరీష్, రాజధాని ప్రతినిధి:** దసరా పండుగ రోజు నుంచి రాష్ట్రంలో కొత్త జిల్లాలు ప్రారంభం కావాలని ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్‌రావు అన్నారు. కొత్త మండలాలు, కొత్త రెవెన్యూ డివిజన్లు, కొత్త జిల్లాలు మొదలైన వాటిపై ఆయన మర్రి చెన్నారెడ్డి మానవవనరుల కేంద్రంలో జిల్లా కలెక్టర్లు, మంత్రులు, అధికారులతో సమీక్ష జరిపారు.ఈ సమావేశానికి మంత్రులు జగదీశ్‌రెడ్డి, మహేందర్‌రెడ్డితోపాటు అన్ని జిల్లాల కలెక్టర్లు హాజరైయ్యారు.కొత్త జిల్లాల ఏర్పాటు, సదుపాయాల కల్పనపై చర్చించారు.ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ విభాగాలకు అనుగుణంగా ప్రజల సౌకర్యానికి అనుగుణంగా కొత్త జిల్లాలు ఉండాలని అన్నారు. దసరా నుంచి కొత్త జిల్లాలతో పాటు కొత్త ఉద్యోగుల నియామకం జరగాలని సూచించారు. అధికారుల సర్దుబాటు చేయాలన్నారు. కొత్త రెవెన్యూ డివిజన్లు, కొత్త మండలాలు ప్రారంభం కావాలన్నారు. ముందుగా కొత్త మండలాలను నిర్ధారించాలని తర్వాత కొత్త రెవెన్యూ డివిజన్ల కూర్పు చేయాలని తెలిపారు. జిల్లాలు, డివిజన్లు, మండలాల్లో మొదటి రోజు నుంచే రెవెన్యూ, పోలీసుశాఖలు పని ప్రారంభించాలని అన్నారు. మిగిలిన శాఖల కార్యాలయాలు, అధికారుల నియామకం వీలైనంత త్వరగా చేపట్టాలని ఆదేశించారు. ముడంచెల్లో పరిపాలన విభాగాలు, అధికారుల నియామకం తదితర ప్రక్రియలను కలెక్టర్లు పర్యవేక్షించాలని ఆదేశించారు. మండల కేంద్రాలలో రెవెన్యూ కార్యాలయాలు, పోలీస్‌స్టేషన్‌లు ఏర్పాటు చేయాలని సూచించారు. డ్రాఫ్ట్ నోటిఫికేషన్‌పై వచ్చిన స్పందన, అధికారులు చేసిన కసరత్తు నివేదిక ఆధారింగా అవసరమున్న మార్పులు చేసి తుది రూపం ఇవ్వాలని తెలిపారు. ప్రారంభ దశలో ఎదురయ్యా సమస్యలను గుర్తించి పరిష్కరించాలని సూచించారు.

# ప్యాకేజీలొద్దు.. హోదా మా హక్కు...

- హోదా ప్రకటించే వరకు పోరాటం
- ప్రత్యేక హోదా సాధన సమితి
- రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ముప్పాళ్ళ

**రాజధాని ప్రతినిధి ,(గుంటూరు) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు ప్యాకేజీలు వద్దని, ప్రత్యే హోదానే ముద్దని ప్రత్యేక హోదా సాధన సమితి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ముపాళ్ళ నాగేశ్వరరావు స్పష్టం చేశారు. ఏపీకి ప్రత్యేక హోదా సాధన సమితి ఆధ్వర్యంలో గుంటూరు నగరంలోని లాడ్జిసెంటర్ కూడలిలో మానవ హారాన్ని ఏర్పాటు చేశారు. ఈ మానవహారంలో విద్యార్థులు, యువకులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముప్పాళ్ళ మాట్లాడుతూ, ఆనాడు పార్లమెంటు సాక్షిగా ఏపీకి 10 సంవత్సరాల పాటు ప్రత్యేక హోదా ఇస్తామని ప్రకటించిన వెంకయ్యానాయుడు, నరేంద్రమోడీలు నేడు ఎత్తులు వేస్తూ రాష్ట్ర ప్రజలను మోసం చేయటానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. కోట్లాది మంది విద్యార్థులకు, లక్షలాది మంది నిరుద్యోగ యువతకు, రైతులకు శఠగాపం పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. రాయితీలు, ప్యాకేజీల పేరుతో హోదా విషయాన్ని కేంద్రం మభ్యపెట్టేందుకు చూస్తుందని, అదే జరితే విధుల కోసం కనికరించాలని కేంద్రం పాదాలు మొక్కాల్సిన పరిస్థితి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రజల ఆశలపై నీళ్లు చల్లేందుకు చూస్తుందని, రాయితీలతో కూడిన ప్రత్యేక హోదా ప్రకటించే వరకు ప్రజలు విశ్రమించారని, తమ పోరాటాన్ని కొనసాగిస్తారని హెచ్చరించారు. కేంద్రం ప్రకటించే ప్యాకేజీలకు రాష్ట్ర ముఖమంత్రి తలొగ్గకూడదని సూచించారు. అలా జగిరితే రాష్ట్ర ప్రజలు టీడీపీని క్షమించరని అన్నారు. ఏపీకి రాయితీలతో కూడిన ప్రత్యేక హోదా ఇచ్చే వరకు జరిగే పోరాటాలకు యువత, విద్యార్థులు, రైతుల కలిసి రావాలని పిలుపునిచ్చారు. సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్ మాట్లాడుతూ, ప్రత్యేక హోదా ఆంధ్రుల హక్కని, ఆ హక్కును సాధించే విషయంలో రాష్ట్ర ప్రజలు వెనుకంజ వేయరని స్పష్టం చేశారు. హోదా విషయంలో ప్రజలను మోసం చేసిన కేంద్రంలోని మోడి సర్కార్‌ను, హోదా సాధించలేని టీడీపీ చేతకానితనాన్ని రాష్ట్రంలోని విద్యార్థులు, యువకులు ఛీ కొట్టే రోజులు దగ్గరపడ్డా యన్నారు. హోదా ఇవ్వకుండా ద్వంద వైఖరిని ప్రదర్శిస్తే గత ప్రభుత్వాలకు పడుతుందని హెచ్చరించారు. హోదా సాధన కోసం రాష్ట్ర ప్రజలు మరిన్ని పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

## సీమ ఉల్లి కోస్తాలో అమ్మండి

**రాజధాని ప్రతినిధి ,(గుంటూరు) :** ఉల్లి ధరలు తక్కువ ఉండటంతో రాయలసీమలోని ఉల్లిని మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో కొనుగోలు చేసి కోస్తా జిల్లాల్లోని రైతు బజార్లు, ఇతర కేంద్రాల్లో విక్రయించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గుంటూరు నగరంలోని స్పైసెస్ బోర్డు కార్యాలయంలో బుధవారం ఆ శాఖ అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఉల్లి ధర కనీస స్థాయికి పడిపోవడంతో రోజుకు 175 టన్నుల చొప్పున ఉల్లిని రాయలసీమ జిల్లాల్లో కొనుగోలు చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని మల్లిఖార్జునరావు సూచించారు. మార్కెటింగ్ శాఖ గోదాముల్లో ప్రస్తుతం 70 శాతం మేర వినియోగంలో ఉన్నాయని, నూరు శాతం ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలన్నారు. నవంబరు నుంచి రాష్ట్రంలో పత్తి కొనుగోళ్లు ప్రారంభించాల్సి ఉంటుందని, 43 కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వీటిలో కృష్ణాజిల్లాలో 7, గుంటూరు జిల్లాలో 11, కర్నూలు జిల్లాలో 8, ప్రకాశం జిల్లాలో 8, తూర్పు గోదావరి జిల్లాలో 1, పశ్చిమ గోదావరి జిల్లాలో 4, శ్రీకాకుళం జిల్లాలో 1, విజయనగరం జిల్లాలో 2, కేంద్రాలు ఉన్నట్టు చెప్పారు. ఈ కేంద్రాలలో కొనుగోళ్ళు నిర్వహించేందుకు టీసీఎస్ సంస్థ సహకారంతో సాఫ్ట్‌వేర్ పోర్టల్ రూపొందిచినట్టు మల్లిఖార్జున రావు వివరించారు.

## భూమనపై సీఐడీ ప్రశ్నలు

**రాజధాని ప్రతినిధి ,(గుంటూరు) :** తుని విధ్వంస కేసులో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి భూమున కరుణాకరరెడ్డిని రెండవ రోజు సుదీర్ఘంగా ఏడు గంటల పాలు సీఐడీ అధికారులు విచారించారు. సీఐడీ ఏఎస్పీలు హరికృష్ణ, భాస్కరరావులు భూమునను తుని ఘటనకు సంబంధించి ప్రశ్నల వర్షం కురిపించినట్లు సమాచారం. రెండవ రోజు విచారణ అనంతరం అరెస్టు చేసే అవకాశం ఉందనే ప్రచారం సాగడంతో వైసీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో సీఐడీ కార్యాలయానికి చేరుకున్నారు. ఎట్టకేలకు భూమన సీఐడీ కార్యాలయం నుంచి బయటకు రావడంతో ఆ పార్టీ నేతలు ఊపిరి పీల్చుకున్నారు. భూమన మీడియాతో మాట్లాడుతూ తుని విధ్వంస మంటల్లో చంద్రబాబునాయుడు చలికాగుతున్నారని, ఆ ఘట నతో తనకు ఎటువంటి సంబంధం లేదన్నారు. తనను విచారణ పేరుతో వేధించడంతో కాపు యువత రగిలి పోతుందన్నారు. తమఅధినేతని సంఘ విద్రోహశక్తిగా ప్రజల్లోకి తీసుకువెళ్ళే యత్నంతోనే చంద్రబాబు ఆ నాటి నుంచి తుని ఘటన వెనుక జగన్ హస్తం ఉందని ప్రచారం చేస్తున్నారన్నారు.

## హక్కుల కోసం
## అనంతలో 17న భారీ ర్యాలీ


**రాజధాని ప్రతినిధి-అనంతపురం :** ప్రైవేటు రంగంలో రిజర్వేషన్ వర్గాలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని, దీనిని ప్రభుత్వం గుర్తించేలా పోరాటాలను తీవ్రతంర చేస్తామని సామాజిక హక్కుల వేదిక జిల్లా కన్వీనర్ డి.జగదీష్ అన్నారు. ఈనెల 17న తేదీన అనంతపురం వేదికగా నిర్వహిస్తున్న భారీ ర్యాలీ, ప్రజా సభకు వెనుకబడిన కులాల ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చి అర్హులకు సంక్షేమ ఫలాలను దక్కించుకుందామని పిలుపునిచ్చారు. సామాజిక హక్కుల వేదిక ఆధ్వర్యంలో అనంతపురం ప్రెస్‌క్లబ్‌లో జగదీష్ విలేకరులతో మాట్లాడుతూ సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా వెనుకబడిన వర్గాలకు సమాజంలో సమాన స్థాయి కల్పించాలనే ఉద్యేశంతో రిజర్వేషన్లు ఏర్పాటు చేశారన్నారు. ప్రైవేటు రంగం వేగంగా విస్తరిస్తున్నందున రిజర్వేషన్ సౌకర్యం లేకపోవడంతో వెనుకబడిన, అణగారిన వర్గాలకు అన్యాయం జరుగుతోందన్నారు. ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లు అమలు చేయాలని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో వేరుసెనగ పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ. 20వేలు పరిహారం చెల్లించాలన్నారు. మైనారిటీ నాయకుడు సాలార్ బాషా, మాజీ మున్సిపల్ చైర్మన్ నూర్‌మహమ్మద్, ఆర్పీఎస్ఎస్ నాయకులు శ్రీరాములు, బీఎస్పీ నాయకులు కెబి మదు మాదిగ, వడ్డేర సంఘం నాయకులు వడ్డే జయంత్, పద్మశాలి సంఘం నాయకులు యుగంధర్, చక్రదర్ వాల్మీకి సంఘం నాయకలు ఓబయ్య, ఇన్సాఫ్ రాష్ట్ర నాయకులు సీపీఐ జిల్లా సహాయకార్యదర్శి సి.జాఫర్, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి పి.నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.


## శతాబ్దికన్నా తేజస్ మిన్న

**న్యూఢిల్లీ :** కమర్షియల్ ఎయిర్‌లైన్స్ తరహా సేవలు అందించే తేజస్‌లో ప్రయాణించాలంటే ప్రీమియర్ శతాబ్ది ఎక్స్‌ప్రెస్ చార్జీలు కన్నా 20 నుంచి 30 శాతం అధికంగా వెచ్చించాల్సి ఉంటుంది. కాలింగ్ బెల్, కోచ్ అటెండెట్లు, జీవసాంకేతిక విజ్ఞానంతో రూపొందించిన సీట్లపై ఎల్‌సీడీ స్క్రీన్లు వంటి సదుపాయం ఉంది. దీనిని కనులకు ఇంపైన రంగులతో ఆహ్లాదకరంగా రూపొందించారు. సకల సౌకర్యాలతో ప్రపంచంలోనే అత్యంత హూందా ప్రయాణ అనుభూతిని ప్రయాణికులు పొందుతారు. అత్యాధునిక సదుపాయాలతో రైతును రూపొందించటం ఇదే ప్రథమం అని భారతీయ రైల్వేశాఖ పేర్కొంది. ఇప్పటివరకు టికెట్ ధరను నిర్ణయించలేదని, శతాబ్ది ఎక్స్‌ప్రెస్ కన్నా 20 నుంచి 30 శాతం అధికంగా ఉంటుందని రైల్వే అధికారి ఒకరు తెలిపారు. తేజస్ రైలును ఢిల్లీ-లక్నో మధ్య నడుపుతారు. ఈ రైళ్లలో ఎగ్జిక్యూటివ్ క్లాస్, చైర్ కార్లు ఉంటాయి. మొత్తం 22 ఫీచర్లు కలిగి ఉన్న తేజస్‌లో ప్రతి ప్రయాణికుడికీ ఒక ఎల్‌సీడీ స్క్రీన్, హెడ్‌ఫోన్ సాకెట్ ఉంటుంది. ప్రయాణికుల సమాచారాన్ని ప్రదర్శించేందుకు కూడా ఇవి ఉపయోగపడతాయి. బయో వాక్యూమ్ టాయ్‌లెట్లలో వాటర్ లెవల్ ఇండికేటర్, సెన్సార్ ఆధారంగా పనిచేసే పంపులు, హ్యాండ్ డ్రైయర్లు ఉంటాయి. తేజస్ కోచ్‌లలో టీ, కాఫీ, శీతల పానీయాలు అందించే మెషిన్లు, మ్యాగజైన్లు, స్నాక్ టేబుల్స్, బ్రెయిలీ డిస్‌ప్లే వంటి సౌకర్యాలు ఉన్నట్టు అధికారి తెలిపారు. సీసీటీవీలు, అగ్ని, పొగను గుర్తించే పరికరాలు, సప్రెషన్ వ్యవస్థ తదితరాలతో కూడిన తేజస్ కోచ్‌లను కపుర్తలాలోని రైల్ కోచ్ ఫ్యాక్టరీలో తయారుచేస్తున్నారు.

# భక్తికి, త్యాగానికి ప్రతీక బక్రీద్

ముస్లింల రెండో పెద్ద పండుగ బక్రీద్... త్యాగానికి, దేవునిపై భక్తికి ఈ పండుగ తార్కాణంగా నిలుస్తోంది. ఈ పండుగను అరబిక్‌లో ఈదుల్ -అజ్ -హా, లేదా బఖర్ -ఈద్, లేదా బక్రీద్‌గా పిలుచుకుంటారు. అల్లాహ్ ఆదేశం ప్రకారం ఇబ్రహీం ప్రవక్త తన కుమారుడైన ఇస్మాయిల్‌ను బలి ఇవ్వడానికి తీసుకెళ్లే సాంప్రదాయాన్ని స్మరించుకుంటూ ప్రపంచవ్యాప్తంగా ముస్లింలు ఈ పండుగను జరుపుకుంటారు. ఇబ్రహీం ఎంతో భక్తిపరుడు. అతని భక్తిని పరీక్షించడానికి సర్వశక్తిమంతుడైన దేవుడు అతని ఒక్కగానొక్క కుమారుడు ఇస్మాయిల్‌ను బలిగా అర్పించమని కలలో ఆదేశించి, అంతర్ధానం అవుతాడు... ఖుర్ ఆన్ ప్రకారం ఇబ్రహీంకు చాలా కాలం పిల్లలు పుట్టలేదు. ఇబ్రహీం 99 ఏళ్లకు అతని కుమారుడు ఇస్మాయిల్ వయస్సు 13 ఏళ్లు. సర్వశక్తుడైన దేవుడి ఆజ్ఞను పాటించడానికి ఇబ్రహీం అతని కుమారుడు ఇస్మాయిల్‌ను వెంటబెట్టుకొని మీనా మీదుగా అరాఫత్ పర్వతానికి వెళ్లి బలిపీఠంపై కుమారుడిని పడుకోబెడతారు. దీనికి కుమారుడు ఇస్మాయిల్ కూడా ఏ మాత్రం వ్యతిరేకించకుండా దేవుని మాటను గౌరవించి బలికావడానికి ఇష్టపడతారు. ఇబ్రహీం దేవుని స్మరించుకొని ఖడ్గం తీసుకొని కొడుకు మెడపై వేటు





వెయ్యడానికి సిద్ధపడగానే, అక్కడ ఒక అద్భుతం జరుగుతుంది. కొడుకు ఇస్మాయిల్‌కు బదులుగా వధింపబడిన పొట్టేలు కనిపిస్తుంది. దేవుని కంటే తాము, కుటుంబం, కొడుకులు, దగ్గరివారు ఎవరూ ఎక్కువకాదని ఈ పండుగ ముస్లిం సోదరులకు గుర్తు తెస్తుంది. దేవుని ఆజ్ఞను శిరసావహించడంతో దేవుడు ఇబ్రహీంను ఆశీర్వదించి మరొక కొడుకు ఇస్సాకు (ఇస్‌హాక్)ను అనుగ్రహిస్తాడు. బలికాబడ్డ పొట్టేలు మాంసాన్ని మూడు భాగాలు చేసి ఒక భాగాన్ని పేదలకు,మరో భాగాన్ని బంధు మిత్రులకు, చివరి భాగాన్ని తన కుటుంబం కోసం ఉంచుకోవాలని అల్లాహ్ ఆదేశిస్తాడు. అప్పటి నుంచి త్యాగానికి ప్రతిరూపం అయిన ఈ పండుగను ముస్లింలంతా ఆచరిస్తారు. ఇస్లామీయుల కేలండర్ 12వ నెల జుల్ హజ్జా 10వ రోజున ఈ పండుగను ఆచరిస్తారు. ఈ పండుగ సందర్భంగా ముస్లింలు హజ్ తీర్థయాత్రకు వెళతారు. సౌదీ అరేబియాలోని మక్కానగరానికి చేరుకొని మస్జిద్ -అల్-హరాం లోనికాబా చుట్టూ ఏడు ప్రదర్శనలు చేస్తారు. రంజాన్‌తరువాత 70 రోజులకు ఈ పండుగను జరుపుకుంటారు. రంజాన్ మాదిరిగా బక్రీదుకు కూడా ప్రార్థనలు ఖుత్బా (ధార్మిక ప్రసంగం)తో మొదలవుతుంది. పిల్లలు పెద్దలు నూతన వస్త్రాలు ధరించి, ఈద్ నమాజ్‌కు తయారవుతారు. ఈద్ గాహ్‌లో ఈద్ నమాజ్‌ను ఆచరిస్తారు. ఖుర్బానీ ఇవ్వడం, పేదలకు దానధర్మాలు చేయడం, సమాజంలో సహోదర తత్వాన్ని పెపొందించడమే పండుగు ముఖ్య ఉద్దేశం...



విజయవాడ బందరు రోడ్డులో చందనగ్రాండ్ ఏర్పాటు చేసిన గణేష్ మండపం

## రాజధానిలో వాహన 'దారుల' తికమక

**రాజధాని ప్రతినిధి -తుళ్ళూరు :** రాజధాని ప్రాంతంలో వాహనదారులు తికమక పడుతున్నారు. దారులను సూచించే బోర్డులు ఏర్పాటు చేయకపోవడంతో ఈ పరిస్థితి ఎదురౌతుంది. ఏ దారి ఎటు పోతోందో తెలియక అవస్థలు పడుతున్నారు.రాజధాని శంకుస్థాపన ప్రదేశంతో పాటు తాత్కాలిక సచివాలయం చూసేందుకు రాష్ట్రం నలుమూలల నుంచి ప్రజలు నిత్యం వస్తుంటారు.పుష్కరాల నేపథ్యంలో రహదారులను అభివృద్ధి చేసిన ప్రభుత్వం దారులను సూచించే బోర్డులు ఏర్పాటు చేయడంలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని వాహనదారులు వాపోతున్నారు.తుళ్ళూరు రాయపూడి మధ్య నిర్మించిన బైపాస్ రోడ్డును పుష్కరాల సందర్భంగా తారురోడ్డుగా అభివృద్ధి చేశారు.అమరావతి, గుంటూరు ప్రాంతం నుంచి ఇక్కడికి వచ్చే వారు బైపాస్ రోడ్డు వద్ద గందరగోళానికి గురవుతున్నారు.బైపాస్ రోడ్డు నుంచి విజయవాడ, గుంటూరు వైపుకు వెళ్ళే దారులను సూచించేలా ఆర్.అండ్.బి.అధికారులు పూర్తి స్థాయిలో బోర్డులు ఏర్పాటు చేయక పోవటం సరైంది కాదని వాహనదారులు విమర్శలు గుప్పిస్తున్నారు.శాశ్వత ప్రాతిపదికన బోర్డులు ఏర్పాటు చేయకుండా నామమాత్రంగా అక్కడక్కడ ఫ్లెక్సీల తరహాలో బోర్డులు ఉంచడాన్ని తప్పు పడుతున్నారు.ఎప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి దారులను సూచించే బోర్డులను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.


తుళ్ళూరు, రాయపూడి మధ్య బైపాస్ రోడ్డు వద్ద ప్రక్కకు పడిపోయిన బోర్డు






## విజయవాడలో ఆర్‌అండ్ బీ ప్రధాన కార్యాలయం

**రాజధాని ప్రతినిధి, విజయవాడ :** విజయవాడ మహాత్మాగాంధీ రోడ్డు ఇండోర్ స్టేడియం పక్కన 2 ఎకరాలలో బహుళ అంతస్తులతో ఆంధ్రప్రదేశ్ రోడ్డు, భవనముల ప్రధాన కార్యాలయం నిర్మిస్తున్నారు. ముఖద్వారం వద్ద వాటర్ ఫౌంటెన్స్‌తో ఆలంకరిస్తున్నారు. దీనికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కె.ఎం.వి ప్రాజెక్ట్ కంపెనీ ద్వారా నిర్మాణపనుల చేపట్టారు.

## తుళ్ళూరులో ట్రా'ఫికర్'


తుళ్ళూరులోని పెద్దబజారులో పెరిగిన ట్రాఫిక్

**రాజధాని ప్రతినిధి-తుళ్ళూరు:** రాజధాని ప్రాంతం, మండలకేంద్రమైన తుళ్ళూరు ట్రాఫిక్ చక్రబంధంలో చిక్కుకుంది. స్థానిక పెద్దబజారు పట్టణాలను తలపిం చే రీతిలో జనసమ్మర్ధంతో కిటకిటలాడుతోంది. రోడ్లు విస్తరణలో ప్రధానరహదారికి ఇరువైపుల వున్న దుకాణాలను తొలగించడంతో పెద్దబజారులో రద్దీ మరింత పెరిగింది. ప్రధాన రహదారికి ఇరుపక్కల వున్న దుకాణాదారులు పెద్దబజారులోకి తమ వ్యాపారాలను మార్చడంతో ట్రాఫిక్ పెరిగింది. పెద్దబజారులో పెద్దసంఖ్యలో వ్యాపారదుకాణాలు, బ్యాంకులు, మీసేవ కేంద్రం ఇతర వ్యాపారాలు ఉండడంతో తుళ్ళూరు పరిసర గ్రామాలకు చెందిన ప్రజలు పలు అవసరాలనిమిత్తం ఇక్కడికి వస్తుంటారు. పార్కింగ్ సదుపాయం లేకపోవడంతో వాహనాలను రోడ్లపైనే ఉంచుతున్నారు. దీనికి తోడు ఈ మార్గంలో ఇసుక ట్రాక్టర్లు రాకపోకలు సాగిస్తుండడంతో నిత్యం ట్రాఫిక్ పెరిగి ప్రజలు సతమతమవుతున్నారు.

# ఎక్కడ చూసినా.. చెత్తే

**కొయ్యలగూడెం :** అన్నంరెడ్డి సుబ్బారావు, రాజధాని ప్రతినిధి : దేశమంతా స్వచ్ఛభారత్ నినాదం.. రాష్ట్రంలో స్వచ్ఛాంధ్ర పిలుపు పాలకులు,నేతలు నుంచి వినిపిస్తోంది. పత్రికలు, ప్రసారమాధ్యమాలు ఘోషిస్తున్నాయి... కాని కొయ్యలగూడెం మండలంలో మండల కేంద్రమైన కొయ్యలగూడెంను పరిపాలించే పరింపూడి పంచాయితీలో మాత్రం పారిశుద్ధ్యం మచ్చుకైనా కాన రాని పరిస్థితి దాపురించింది. ఎక్కడ చూచినా పందులు తమ పిల్లలతో గుంపులు, గుంపులుగా స్వైర విహారం చేస్తున్నారు.వ్యాధులతో పేరుకుపోయిన చెత్తకుప్పల మధ్య, మురుగు కాల్వలలోను పడుకొని వీధుల్లో నడిచివెళ్ళే వారిని భయభ్రాంతులను చేస్తున్నాయి. ఇక.. వీధి కుక్కల దాడులు సరేసరి... కొయ్యలగూడెం పట్టణంలో నివశించే మనుషుల కంటె పందులు, కుక్కల సంఖ్యే ఎక్కువగా ఉండవచ్చని గత 9 వతేదిన జరిగిన పట్టణ తెలుగుదేశం పార్టీ సమావేశంలో నాయకులు, కార్యకర్తలు పోలవరం ఎం.ఎల్.ఏ. శ్రీనివాసరావు ఇక్కడి దుస్థితిని వివరించారు. పంచాయితీలలో సేకరించిన చెత్తనంతటిని వివిధ దశలుగా విభజించి మరో రూపంలో వినియోగంలోకి తెచ్చి పంచాయితీకి ఆదాయం పెంచటం కోసం ప్రభుత్వం జాతీయ ఉపాధి పథకంలో ఒక్క డంపింగ్ యార్డు నిర్మాణానికి చెత్త విభజనయాత్ర పరికరాలు కొనుగోలుకు రూ.17 లక్షలు మంజూరు చేసింది. పరింపూడి సర్పంచ్‌కి, కార్యదర్శికి సామర్లకోటలో డంపింగ్‌యార్డు వినియోగం, సేకరించిన చెత్తను విభజించి దానిని వేరే రూపంలో ఆదాయ వనరులుగా మార్చుకోవటం, స్వచ్ఛపంచాయితీగా గ్రామాన్ని రూపుదిద్దాటానికి పంచాయితీ పాలకవర్గం, అధికారులు చేపట్టవలసిన చర్చలపై వారంరోజులపాటు శిక్షణ ఇప్పించింది. ప్రభుత్వం డంపింగ్ యార్డు ఏర్పాటుకు రెవెన్యూ అధికారులు సుమారు రెండువేల చదరపు గజాలు స్థలాన్ని పంచాయితీకి దాఖలు పరిచారు.యార్డు నిర్మాణం పనుల నిమిత్తి మొదటి విడతగా విగుదలైన నిధులలో ఆ స్థలంలో తాటియాకుల షెడ్డు నిర్మించి, దానిలో విభజించిన చెత్త వ్యర్థాలు, గాజు పెంకులు, తదితరాలు వేయటానికి గదులు నిర్మించారు. ఇవి పూర్తిగా ఆరు నెలల గడిచాయి. చెత్తను విభజనలో యంత్ర పరికరాలు రాలేదు. చెత్తతో వర్మికం పోసు తయారుచేయటం కోసం 60 వానపాయలను 4 నెలల క్రితం తెచ్చి ఈ యార్డులో పెంచుతున్నారు. డంపింగ్ యార్డు పూర్తి స్థాయిలో సిద్ధం కానందున పట్టణంలోను, పంచాయితీ పరిధిలోను ట్రక్టర్‌పై సేకరించిన చెత్తను యార్డు ఆవరణలోను, అది నిండిన తర్వాత జాతీయ రాహదారి పక్కన మార్జిన్‌లలోను చెత్తను వ్యర్థాలను తెచ్చి గుట్టలుగా గుమ్మరిస్తున్నారు. ఈ చెత్త గుట్టలు జాతీయ రహదారిపై ప్రయాణించే వారికి దుర్గదం వెదజల్లుతున్నాయి. పట్టణంలోని వీధులలో పేరుకు పోయిన చెత్తకుప్పలు శుభ్రపరచి, మురుగుకాల్వలు. వాటిలో దొర్లే పందుల నుంచి వచ్చే దుర్గాందాన్ని భరించలేక పోతున్నామని ప్రజలు వాపోతున్నారు. రోగాలు బారిన పడుతున్నామని ఆందోళన



చెందుతున్నారు.రోగాలు బారిన పడుతున్నామని ఆందోళన చెందుతున్నారు. రాష్ట్ర, జాతీయ రహదారులు మీద మారుమూల ఇతర పంచాయితీలోని ప్రధాన వీధులు, రహదారులను పంచాయితీ సిబ్బంది శుభ్రపరచటంలేదని డ్రెయిన్‌లులో పూడికతీయటం లేదని ప్రజల నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.స్వచ్ఛాంధ్రప్రదేశ్ మాట ఎలా ఉన్నా ప్రధాన జాతీయ రహదారులు, ఆర్.అండ్.రహదారుల ప్రక్కన మార్జిన్‌లలో చెత్త వ్యర్థాలను తెచ్చి గుట్టలుగా పోయటం వల్ల ఆ మార్గంలో వెళ్లే ప్రయాణీకులకు ఈ ఊరంతా దుర్గధంగా ఉంటుందనే భావన కలుగుతుందని అంటున్నారు. త్రాగునీటిలో క్లోరినేషన్ జరగటంలేదని, విమర్శలు వస్తున్నాయి. పంచాయితీ పాలకులు, అధికారులు, పారిశుద్దం పట్ల దృష్టి సారించి శ్రద్ద చూపితే ప్రజలకు దుర్గంధం తప్పుంతుందని అంటున్నారు. ప్రధానంగా పందులు, వీధి కుక్కల సమస్యను పరిష్కరించటానికి జిల్లా స్థాయి అధికారులు తగిన చోరవ చూపాలని కోరుతున్నారు.

## మహిళలకే రూ. 2500 లు పింఛన్లు

**రాజధానిలో పెరుగుతున్న డిమాండ్**

**రాజధాని ప్రతినిధి-తుళ్ళూరు:** రాజధాని ప్రాంతంలో భూమిలేని నిరు పేదలకు ప్రభుత్వం పంపిణీ చేస్తున్న రూ.2500 పింఛను మహిళలకే అందేలా చర్యలు తీసుకోవాలన్న డిమాండ్ నానాటికి పెరుగుతోంది. ప్రభుత్వం రాజధాని ప్రాంతంలోని తుళ్ళూరు, మంగళగిరి, తాడేపల్లి మండలాలలోని గ్రామాల్లో భూమిలేని నిరుపేదల జాబితాలను రూపొందించేందుకు సర్వే నిర్వహించింది. కుటుంబాల వివరాలను నమోదు చేసింది. ఈ ప్రక్రియలో కుటుంబయజమాని ఎవరు అనేది నిర్ధరించి ఆమేరకు పింఛను అందిస్తుంది. సర్వేలో కుటుంబయజమానిగా పురుషుడుని నమోదు చేసి నెలవారి పింఛన్ రూ. 2500 అందిస్తుంది. అయితే ఈ విధానంపై మహిళలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తుండటం చర్చనీయాంశమైంది. కొంతమంది మగవాళ్ల పింఛన్ డబ్బులు చేతిలో పడగానే మద్యం దుకాణలకు వెళ్ళి తాగుడికి తగలేస్తున్నారన్న వాదనలు చోటుచేసుకుంటున్నాయి. పింఛన్ పంపిణీ ప్రారంభంలో తుళ్ళూరు సీఆర్‌డీఏ కార్యాలయంలో ఈ వ్యవహారం చర్చకు వచ్చింది. అప్పుడు జిల్లా జాయింట్ కలెక్టర్‌గా వ్యవహరించిన ప్రస్తుత సీఆర్‌డీఏ కమిషనర్ చెరుకూరి శ్రీధర్ దృష్టికి ఈ అంశాన్ని వెంకటపాలెం ఎంపిటిసి ప్రత్తిపాటి నాగమల్లేశ్వరరావు తీసుకొచ్చారు. దీంతో జేసిగా ఉన్న శ్రీధర్ పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. కాని ఇప్పటి వరకు ఆదిశగా చర్యలు తీసుకోకపోవడంపై మహిళల నుంచి తీవ్ర అసంతృప్తి వ్యక్తమౌతోంది. ప్రభుత్వం ఈ అంశానికి తగుప్రాధాన్యం ఇచ్చి మహిళలకే పింఛన్ అందించాలన్న డిమాండ్ నానాటికీ పెరుగుతుండడం రాజధాని ప్రాంతంలో చర్చనీయంశంగా మారింది.

# వినాయకుడు లడ్డు రూ.56 వేలు

**రాజధాని ప్రతినిధి -రాయపూడి :** వినాయకుడు లడ్డు రూ.56 వేలు పలికింది.మండల పరిధిలోని రాయపూడిలో వినాయక ఉత్సవాన్ని పురస్కరించుకొని ఊరేగింపు జరిపారు.ఈ సందర్భంగా 10 కిలోల లడ్డును వేలం నిర్వహించగా 56 వేలు ధర పలికింది.గ్రామానికి చెందిన లింగంశెట్టి నాగేశ్వరరావు 56 వేలు చెల్లించి లడ్డును దక్కించుకున్నారు.ఈ కార్యక్రమం అనంతరం గ్రామంలో గణేష్‌ను ఊరేగించి నిమజ్జనం చేశారు.నిమజ్జనానికి తరలించే ముందు గణపతి లడ్డు వేలం నిర్వహించారు. తీన్‌మార్ డప్పు వాయిద్యాలతో భారీ ఊరేగింపు నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రజలు హారతలు ఇచ్చి గణాధుని విగ్రహాలకు దారి పొడవునా పూజలు నిర్వహించారు.మేళతాళాల నడుమ యువత పెద్ద ఎత్తున సందడితో గ్రామంలో కోలాహలం నెలకొంది.




రాయపూడిలో వినాయకుని విగ్రహం, లడ్డు, వినాయక విగ్రహం ఊరేగింపులో యువత కోలాహలం

## పెరిగిన బంగారం, వెండి ధరలు

**న్యూఢిల్లీ :** దేశీయ మార్కెట్‌లో బంగారం వెండి ధరలు మరింత పెరిగాయి. 10 గ్రాముల బంగారం ధర 30నెలల గరిష్టానికి చేరింది. ఒకేరోజు అమాంతం రూ.450లు పెరిగి, రూ.31,500కు చేరింది. అంతర్జాతీయంగా ఆభరణాలకు డిమాండ్ పెరగడంతో బంగారం ధరలు పెరిగినట్లు బులియన్ వర్తకులు వెల్లడించారు. వెండి ధర కూడా కేజీ రూ.47,000 మార్కును దాటింది. కేజీ వెండి రూ.1,46పెరిగి రూ.47,425కు చేరింది. అంతర్జాతీయంగా బంగారం 0.2 శాతంపెరిగి సింగపూర్ మార్కెట్లో ఔన్స్ 1352.16 డాలర్లకు చేరింది. ఢిల్లీలో 99.9,99.5 శాతం స్వచ్ఛమైన బంగారం రూ. 450 పెరిగి రూ.31.550, 31,400కు చేరింది. సువరు బంగారం ధర రూ.100లు పెరిగి రూ. 24,400కు చేరింది.

చంద్రిక కేరళీయ ఆయుర్వేదం
డా॥ పి.జి.సతీష్ కుమార్ బి.ఏ.ఎం.ఎస్.,ఎఫ్.ఆర్.హెచ్.ఎస్.
ఫోన్ - 9704440404
డా॥ పి.శరత్‌చంద్రిక బి.ఎ.ఎం.ఎస్.,డి.ఎన్.హెచ్.ఇ.
హైదరాబాద్: జూబ్లీహిల్స్, బంజారహిల్స్, బోయినపల్లి
విజయవాడ: 40-15-2/4,గ్రౌడ్ ఫ్లోర్, బృందావన్ కాలనీ, బిహైండ్ చందన గార్డెన్, బందర్ రోడ్,0866-6553234.
www.drchandrikasayurveda.com,email : drsatish@gatcayureda.com
Inpatient Facility Available @ HYDERABAD

## చంద్రిక కేరళ ఆయుర్వేదం

**రాజధాని ప్రతినిధి, విజయవాడ :** వినాయక చవితి సందర్భంగా చంద్రిక కేరళ ఆయుర్వేద వైద్యశాలలో 20 డిస్కౌంట్‌తో అన్ని వైద్య సేవలు అందిస్తున్నామని బ్రాంచి మేనేజర్ స్వర్ణ తెలిపారు. సీనియర్ డాక్టర్ 1-3 ఆదివారాలలో విజయవాడ శాఖలో అందుబాటులో ఉంటారన్నారు. 7 సంవత్సరాల నుండి 3 బ్రాంచిలతో హైదరాబాద్, ఒక సంవత్సరం నుండి విజయవాడలో రోగులకు సేవలు అందిస్తున్నామని, ఇక్కడ 100 శాతం సంప్రదాయ కేరళ ఆయుర్వేదం, పంచకర్మ వైద్యసేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. విజయవాడలో 13 సంవత్సరాముల అనుభవం గల డాక్టర్ గాయిత్రి రోగులకు సేవలు అందిస్తున్నారు. కేరళీయ పంచకర్మ వైద్యం వీరి ప్రత్యేకత.


తెలంగాణ హెల్త్ మినిస్టర్ లక్ష్మారెడ్డి నుంచి వైద్య శిరోమణి అవార్డు అందుకుంటున్న డాక్టర్ శరత్‌చంద్రిక


సుప్రీం కోర్డు జడ్జి నుంచి వైద్యరత్న అవార్డు అందుకుంటున్న డాక్టర్ సతీష్‌కుమార్



# స్నేహమేరా జీవితం ...

కౌన్ బనేగా కరోర్ పతి కార్యక్రమాన్ని తెలుగులో చేయడం అంటే అంత సులువు కాదు. పైగా రక్తి కట్టించడం అంటే మరీ కష్టం. మరి అలాంటి కార్యక్రమాన్ని తనదైన స్టయిల్ లో చేసి నాగార్జున మంచి మార్కులు కొట్టేసాడు. మాటీవీ కి మాంచి ప్లస్ అయిన కార్యక్రమాల్లో ఇది ఒకటి. మీలో ఎవరు కోటీశ్వరుడు అన్న మాట వినగానే ఆయనే కళ్ల ముందు నిలుస్తారు. అంతలా మమేకం అయిన కార్యక్రమాన్ని చిరంజీవి స్నేహం కోసం నాగార్జున పక్కన పెట్టాడు. త్వరలో మెగాస్టార్ మీలో ఎవరో కోటీశ్వరుడు షో హాట్ సీట్ లో కనిపించబోతున్నాడు.ఎందుకోసం? టీవీ షో మీద ఇష్టంతోనో, తాను కూడా టీవీ షో ను హోస్ట్ చేయాలనో కాదని ఇండస్ట్రీలో గుసగుసలు వినిపిస్తున్నాయి. ఖైదీ 150 సినిమాను విజయవంతం చేసి తీరాలని చిరంజీవి పట్టుదలగా వున్నాడు. దానికి ఉపయోగ పడేవిధంగా ఈ కార్యక్రమాన్ని చిరంజీవి నిర్వహిస్తాడని టాలీవుడ్ కోడై కూస్తోంది.ఈ షో ద్వారా అభిమానులకు మరోసారి బాగా దగ్గర కావాలని చిరు అనుకుంటున్నారట. చిరు ఇప్పుడు కొత్తగా పరిచయం కావాలా అని అభిమానులు అనుకోవచ్చు. కానీ సినిమా జనాల థింకింగ్ వేరుగా వుంటుంది. సపోజ్, ఏదయినా సినిమా విడుదలయిందనుకోండి, వెంటనే చానెళ్లలో ఆ హీరో సినిమాలు వచ్చేలా చూస్తారు. ఈ సినిమా డైరక్టర్ చేసిన పాత సినిమాలను చానెళ్లలో వదుల్తారు. ఆ విధంగా జనాలకు ఓ సారి వాళ్ల వైనం గుర్తు చేస్తారు. దీనివల్ల కాస్తయినా ప్రయోజనం వుంటుదని సినిమా జనాల భావం. ఇప్పుడు చిరంజీవి షో వ్యవహారం కూడా అలా ఓ ప్రయత్నం అన్నమాట. ఏదైనా చిరు 150 వ సినిమా విజయవంతం కావడానికి, నాగ్ కూడా తన వంతు సాయం చేసాడు మొత్తానికి. మాటీవీని స్టార్ గ్రూప్ కు అమ్మేసినా, దానిపై నాగ్, చిరు, అరవింద్, మాట్రిక్ ప్రసాద్ ల ఆధిపత్యం మాత్రం ఏమాత్రం తగ్గలేదనడానికి ఇదో ఉదాహరణ .

## వినాయకునికి ఇత్తడి కవచాలు

**రాజధాని ప్రతినిధి-కూచిపూడి:** మొవ్వలోని శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయంలోని విఘ్నేశ్వరునికి ఆర్యవైశ్య సంఘ సారధ్యంలో నిర్వహించిన ప్రత్యేక పూజలకు మొవ్వ గ్రామానికి చెందిన నంబూరు వెంకట సుబ్బారావు దంపతులు రూ.10వేలు విలువగల ఇత్తడి సర్వాంగాలు అందజేశారు. వీటిని ఆలయ ధర్మకర్త మండవ బాలా త్రిపుర సుందరి ద్వారవవా చవితి వేడుకలలో భాగంగా జరిగిన ఈ కర్యాక్రమంలో వారు. పాల్గొని ఉత్సవ మూర్తులకు ప్రత్యేక పూజలు చేశారు. అలాగే నందిపాటి మురళీ కృష్ణ దంపతులు క్షీరాభిషేకంలు, విశేషపూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య ప్రముఖులు పలువురు పాల్గొన్నారు.

## 10న సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమల స్థాపనకు స్మిక్కీ ఉచిత శిక్షణ

**రాజధాని ప్రతినిధి-విజయవాడ:** మహిళలు తమ వినూత్న ఆలోచనల ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి సూక్ష్మ, చిన్నతరహా పారిశ్రామికవేత్తలుగా ఎదగవచ్చునని అందుకు వారిలోని ఆలోచనలను వెలికి తీయడానికి ఈనెల 10 నుండి 17వ తేదీ వరకు నగరంలోని సూర్యారావుపేటలో డోర్నకల్ రోడ్డులోని భారత్ పారా మెడికల్ కాలేజీ బిల్డింగ్‌లోని స్మిక్కీ కార్యాలయంలో శిక్షణా తరగతులను నిర్వహిస్తున్నట్లు ఎస్ఎస్ఐఎంఎస్ఎం ఫ్రెన్యూర్స్ ఛాంబర్ ఆఫ్ ఇండియా (స్మిక్కీ) అధ్యక్షులు డి. దుర్గంరాజు తెలిపారు. గాంధీనగర్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం స్టార్ ఆఫ్ ఇండియా పథకాన్ని మహిళల కోసం ఏర్పాటు చేసిందని తెలిపారు. ఈ పథకం కింద 10 లక్షల నుండి కోటి రూపాయల వరకు ఎలాంటి హామీ లేకుండా రుణాలను ప్రభుత్వం అందిస్తుందన్నారు. కేంద్ర ప్రభ్వుం ప్రత్యేకించి మహిళల కోసం ఏర్పాటు చేసిన ఈ పథకాలను ఎస్సీ, ఎస్టీతో, పాటు అన్ని వర్గాల మహిళలకు సద్వినియోగం చేసుకోవచ్చునని అన్నారు. వీటిల్లో మహిళలకు అవగాహన కల్పించడంతో పాటు వాటిని ఎలా ఏర్పాటు చేసుకోవాలో బ్యాంకుల నుండి ఋణాలు ఏ విధంగా పొందాలో తెలపడంతో పాటు ప్రాజెక్టు రిపోర్టులు, పరిశ్రమల స్థాపనకు కనీస అవగాహన పరిజ్ఞానం, ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవడం వంటి తదితర విషయాలపై స్మిక్కీ మహిళలకు పూర్తి అవగాహన కల్పిస్తుందని తెలిపారు. 8వ తరగతి, ఆపై విద్యార్హతతో పాటు 50 ఏళ్లలోపు వయోపరిమితి ఉన్న మహిళలంతా తమ పథకానికి అర్హులేనన్నారు. ఆసక్తి ఉన్న మహిళలు తమ ఆలోచనలను ముందుకు తీసుకురావడానికి ఈ శిక్షణలో పాల్గొనవచ్చునని దుర్గంరాజు తెలిపారు.

## కేంద్రం చేతిలో కీలు బొమ్మగా చంద్రబాబు

వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి కత్తెర హెనీ క్రిస్టీనా



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి కత్తెర హెనీ క్రిస్టీనా

**ఫిరంగిపురం :** నైతిక విలువలకు తిలోదకాలు వదిలిన ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రాన్ని దోచుకోవడం పాటు కేంద్రం చేతిలో కీలుబొమ్మగా మారారని తాడికొండ నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి కత్తెర హెనీ క్రిస్టీనా విమర్శించారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఓటుకు నోటు కేసులో అడ్డంగా దొరికిన ముఖ్యమంత్రి బేషరతుగా రాజీనామా చేయకపోగా, తనపై విచారణ కొనసాగరాంటూ హైకోర్టు నుంచి ఉత్తర్వులు తెచ్చుకోవడం నీతిమాలిన రాజకీయాలకు నిదర్శనమని ధ్వజమెత్తారు. రాబోవు రోజుల్లో అధికార పార్టీకి బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. అసెంబ్లీ సమావేశాల్లోనూ ప్రతిపక్షం గొంతు నొక్కుతూ రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. జరిగిన అసంబ్లీ సమావేశంలో మార్షల్స్‌తో వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యేలను బలవంతంగా బయటకు తీసుకు వెళ్లిన సంఘటనే నిదర్శనమని పేర్కొన్నారు. జరిగే బంద్‌ను ప్రజలు విజయవంతం చేయాలని ఆమె కోరారు. సమావేశంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు కొమ్మా రెడ్డి చిన్నపరెడ్డి, మాజీ ఎంపీపీ కొమ్మారెడ్డి థామస్‌రెడ్డి, నేతలు తిప్పారెడ్డి, మన్నంగి సుధాకరరెడ్డి, తుపాకుల కృష్ణ, ఎంపీటీసీ మాజీ సభ్యుడు ఖాజావలీ, షరీఫ్ పాల్గొన్నారు.

# నత్తనడకన అభివృద్ధి కార్యక్రమాలు

**కొయ్యలగూడెం : అన్నంరెడ్డి సుబ్బారావు- రాజధాని ప్రతినిధి :** మండల పరిషత్ అధ్యక్షులు పాలనా పగ్గాలు చేపట్టి 25 నెలలు గడిచాయి. అయినా కొన్ని మండల పరిషత్‌లలో ఎం.పి.పి.కి , ఎం.పి.డి.జి.కి పొసగక కార్యాలయాలలోను, మండలంలోను కొన్ని అంశాలు, అభివృద్ధి పనులలోను, స్తబ్దత ఏర్పడి అమలు తీరు మందగించిందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కొయ్యలగూడెం ఎం.పి.పి.కి ఇక్కడి ఎం.పి.డి.ఓ కు దాదాపు గత యేడాదిన్నరకాలంగా పొసగటంలేదు. ఇద్దరి మధ్య తలెత్తిన విభేదాలు, తీవ్ర స్థాయిలోకి ఉన్నాయి. ఎం.పి.పి. ఎం.పి.డి.ఓ.పై జిల్లా కలెక్టరుకే గాక సాక్ష్యాలు ముఖ్యమంత్రికి కూడ ఫిర్యాదు చేయటం, దానిపై జిల్లా పరిషత్ సి.ఇ.ఓ. విచారణ చేపట్టం జరిగింది. సి.ఇ.ఓ., ఎం.పి.పి, ఎం.పి.టి.సి. సభ్యులందరితోను ఈ విషయమై మాట్లాడారు. ఇది జరిగి కూడ 8 నెలలు కావస్తోంది. అయినా పరిస్థితిలో మార్పులేదు.

ఈ నేపథ్యంలో... ఆంధ్రప్రదేశ్ పంచాయితీ రాజ్ చట్టం,1994 ప్రకారం మండల పరిషత్‌లలో ఎం.పి.పి.,... ఎం.పి.డి.ఓ.ల అధికారులు,బాధ్యతలు, వారు అధికారికంగా నిర్వర్తించవలసిన కార్యక్రమాలపై ఒక పరిశీలన..... మండల పరిషత్ అధ్యక్షుడు ప్రజాప్రతినిధి మండల పరిషత్ సమావేశాలకు అధ్యక్షత వహిస్తారు. ఆ సమావేశాలలో ఆమోదించిన తీర్మాణాలను అమలుపరిచే విషయమై ఎం.పి.డి.ఓ.పై పాలనా పరమైన నియంత్రణగాధికారం ఎం.పి.పి.కి చట్టం ఇచ్చింది. ఇక ఎం.పి.డి.ఓ. యజమాయిషే, నియంత్రణలు మండలంలోని ఉద్యోగులందరు పనిచేస్తూ ఆయనకు నివేదనలు సమర్పించవలసి ఉంటుంది. మండల పాలనా వ్యవహారాలకు సంబంధించిన ఏ పత్రాలనైనా, రికార్డులనైనాగాని ఎం.పి.డి.ఓ. ద్వారా తెప్పించుకొని పరిశీలించే అధికారాన్ని చట్టం ఎం.పి.పి.కి. ఇచ్చింది. మండల పరిషత్ పాలనా వ్యవస్థ సజావుగా సాగటానికి ఎం.పి.పి., ఎం.పి.టి.సి. సభ్యులు, ఎం.పి.డి.ఓ ఇతర గెజిటెడ్ నాన్ గెజిటెడ్ అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది మధ్య పరస్పర సహకారం, సమన్యాయం ఎంతో అవసరమని చట్టం స్పష్టం చేసింది.ఎం.పి.పి.లు ఎం.పి.డి.ఓ.లతో ప్రతీకారంలో కనీసం మూడు, నాలుగు రోజులు కార్యాలయంలో నిర్ధీత సమయాలలో, ఆఫీసు పనివేళల్లో అవసరం సందర్భాలలో అభివృద్ధి పథకాలు, సంక్షేమ కార్యక్రమాలు



కొయ్యలగూడెం మండల పరిషత్ కార్యాలయం

మండలంలోని అధికారులు, ఉద్యోగాల పనితీరు, సమన్వయం సహకారాన్ని తీరుపై చర్చించుకొని సమీక్షించుకోవటం అవసరమని చట్టం పేర్కొంది. మండల పరిషత్తు పరిశీలనలో ఉన్న ఏ విషయాన్ని గురించైనా అనుభవం, విశేష పరిజ్ఞానం గలిగి, ఏ రాజకీయ పార్టీలలోను సంబంధంలేని వ్యక్తినైనా సంప్రదింపులు మొత్తం మండల పరిషత్తు సమావేశాలకు పాలకవర్గం ఆహ్వానించవచ్చునని, ఆ వ్యక్తి సమావేశంలో పాల్గొని ఎం.పి.పి.సభ్యులు, కోరిన సమాచారాన్ని ఇవ్వవచ్చుని ప్రసంగించవచ్చునని కూడ పంచాయితీ రాజ్ చట్టంలో స్పష్టంగా ఉంది. ఎం.పి.పి. కార్యాలయం (ఛాంబర్)లో అధికారిక పనులలో ఎం.పి.పి. కి సహకరించటంకోసం ఒక ఆఫీసు సహాయకుడుని ఒక అటెండరును పొందవచ్చునని పేర్కొనటం జరిగింది. మండలంలోని అన్ని గ్రామాలలను కనీసం రెండు, మూడు నెలల కొకసారి ఎం.పి.పి.సందర్శించి అక్కడ గ్రామ సభలలో పాల్గొంటే అక్కడ జరిగే అభివృద్ధి పనులపై ప్రజాభిప్రాయం తెలుసుకోవచ్చునని వారి సమస్యలు వినవిచ్చునని చట్టం చాటుతోంది. మండలపరిషత్ ఆధ్వర్యంలో అమలు జరిగే అభివృద్ధి పనులను తనిఖీ చేసే అధికారం ఎ.పి.పి.లకు ఉందని, వీలును బట్టి ఎం.పి.డి.ఓ, మండల పంచాయితీరాజ్ ఎ.ఇలను వెంటతీసుకొని గ్రామాలకు వెళ్ళి పనులను తనిఖీ చేయవచ్చానని, లోటు పాటులు ఉంటే ఎ.ఇ, కంట్రాక్టర్ల పై చర్చలకు ఎం.పి.డి.ఓ.కు ఆదేశించవచ్చునని చట్టం పేర్కొండి వారంలో ఒకరోజు ఎం.పి.పి.ఎం.పి.డి.ఓ.తో సమావేశమై ప్రభుత్వం ఆవరణలో జరీ చేసిన కొత్త ఉత్తర్వులు, కొత్తగా అమలులోకి వచ్చిన పథకాలు, ఇతర శాఖలకు సంబంధించిన అంశాలపై చర్చించవలనని, అలాచేయటంవల్ల మండలంలో జరిగే, జరుగుతున్న అభివృద్ధి, పరిస్థితులు, ప్రజావసరాలు అవగాహనకు వస్తాయని సూచించింది. 1981లో భారత ప్రభుత్వం పంచాయితీరాజ్ అధికారులు, ఉద్యోగుల సమస్యలను ప్రొవిన్సియలైజ్ చేయటంలో వారు అంతా ప్రభుత్వ సర్వీసులోకి వచ్చారు. ఎగ్జిక్యూటిసర్వీస్‌కు ఎ.పి.పంచాయితీరాజ్ చార్డినేట్ రూల్స్, గెజిటెడ్ అధికారులకు ఎ.పి.పంచాయతీరాజ్ సర్వీస్‌ను ప్రభుత్వం ఏర్పాటుచేసింది. పరిణామంలో మండల పరిషత్‌లోని ఉద్యోగులపై చర్చలుతీసుకొనే అధికారం ఎం.పి.పి.లకు వచ్చింది. అయితే ముందుగా క్రమశిక్షణ చర్చలో తీసుకోదలచిన అధికారులు,ఉద్యోగులనుండి సంజాయిషీ కోరాల్సి ఉంటుంది. తదుపరి చర్యలు మొత్తం ఎం.పి.డి.ఓ.కు సంజాయిషీ లేఖను పంపాలి. అవసరమైన పక్షంలో అలాంటి ఉద్యోగులపై నివేదిక రూపొందించి, విచారణ నిమితం సంబంధిత అధికారులకు ఎం.పి.డి.ఓ.ద్వారా ఎం.పి.పి.పంపవచ్చునని చట్టం విశదీకరించింది. ఎం.పి.డి.ఓ.సాధారణశలవు పై వెళ్లేటప్పుడు ముందుగా ఎం.పి.పి. అనుమతి తీసుకోవలసిన ఉంటుందని, సాధారణ శెలవునకళ్లను జడ్.పి.సి.ఇ.ఓ.కు కూడా పంపవలసి ఉంటుందని చట్టం స్పష్టంచేసింది. అయితే కొన్ని మండలాల్లో ఎం.పి.పి.,ఎం.పి.డి.ఓ.ల మధ్య సఖ్యత లేనందున పంచాయతీరాజ్ చట్టం అపహాస్యమవుతుందంటున్నారు.ఎవరికి వారు ఎదుట వారిలో పాలన ఎత్తిచూపుతూ పాలనా వ్యవహారాలను రాజకీయంచేస్తూ పక్కదారిపట్టిస్తున్నారు. మండల పరిషత్ అధ్యక్షులు రాజ్యాంగం ద్వారా తమకు సంక్రమించిన అధికారాలను, ఎం.పి.డి.ఓ.లు తమ కార్యనిర్వాహక శక్తియుక్తులను, సామర్థ్యాన్ని ప్రజాసంక్షేమం వినియోగిస్తూ రోజు వారి వ్యవహారాలలో జాగ్రత్తలు తీసుకుంటే మంచి ఫలితాలు వస్తాయంటున్నారు.

# దసరాకు తెలంగాణ సీఎం కొత్త క్యాంపు ఆఫీస్

**హైదరాబాద్, :** తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ నూతన క్యాంపు కార్యాలయం పూర్తికావచ్చింది. ఈ దసరానుంచి సీఎం కొత్త క్యాంపు కార్యాలయం నుంచి విధులు నిర్వహించనున్నారు. ఈమేరకు ముహూర్తం కూడా ఖరారు అయినట్లు సమాచారం. దసరా రోజున కొత్త జిల్లాల కలెక్టర్లతో నూతన క్యాంపు కార్యాలయం నుంచే సమీక్ష నిర్వహించే అవకాశముంది. ఇప్పటికే క్యాంపు కార్యాలయ నిర్మాణ పనులు దాదాపు పూర్తికావచ్చాయని ఆర్అండ్‌బీ వర్గాలు తెలిపాయి. రికార్డు స్థాయిలో తక్కువ సమయంలోనే అత్యాధునిక సదుపాయాలతో క్యాంపు కార్యాలయం నిర్మాణ పనులు జరుగుతున్నాయని ఉన్నతాధికారులు తెలిపారు. వాస్తు దోషాలు లేకుండా అన్ని జాగ్రత్తలతో పనులు చేస్తున్నారు. బేగంపేటలోని కొత్త క్యాంపు కార్యాలయ నిర్మాణానికి రూ.40కోట్ల దాకా ఖర్చు చేశారు. మొత్తం 9 ఎకరాల విస్తీర్ణంలో చేపట్టిన పనులు తుదిదశకు చేరుకున్నాయి. రాత్రిపగలు పనిచేసి కొత్త క్యాంపు కార్యాలయ పనులను పూర్తిచేస్తున్నామని ఆర్అండ్‌బీ అధికారులు చెప్పారు. కొత్త కార్యాలయంలో సీఎం కార్యాలయం, నివాస భవనాలతోపాటు 500మంది సామర్థ్యంతో మల్టీపర్పస్ కాన్ఫరెన్స్ హాల్‌ను

### నిర్మాణానికి 40 కోట్లు

నిర్మించారు. రెండు ఎకరాల్లో సీఎం క్యాంపు ఆఫీసు, నివాసా సముదాయాలను నిర్మించారు. మిగతా 7 ఎకరాల్లో బహుళ ప్రయోజనాలు కల సమావేశ మందిరంతోపాటు, సీఎం సెక్యూరిటీ సిబ్బందికి క్వార్టర్స్, పార్కింగ్ కోసం నిర్మాణాలు చేపడుతున్నారు. ఏకకాలంలో 300 వాహనాలు నిలిపేలా పార్కింగ్ ఏర్పాటు చేస్తున్నారు.

**కోటిన్నర వ్యయంతో ఉన్నతాధికారులకు భవనాలు**

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, అసెంబ్లీ కార్యదర్శి, డీజీపీ, నగర పోలీస్ కమిషనర్ తదితర ఉన్నతాధికారుల కోసం పంజాగుట్టలో ఆర్అండ్‌బీశాఖ నివాస భవనాలను నిర్మిస్తోంది. ఒక్కో భవనానికి రూ.కోటిన్నర వ్యయం చేస్తున్నట్లు తెలిసింది. సుమారు 500 చదరపు అడుగుల వైశాల్యంలో ఒక్కో భవనాన్ని నిర్మిస్తున్నారు. ప్రభుత్వంలోని ఉన్నతాధికారులు క్యాంపు కార్యాలయానికి దగ్గర్లో ఉండేవిధంగా ఈ నివాసాలను నిర్మిస్తోంది. సీఎం ఎప్పుడు కబురంపినా నిమిషాల్లో ఉన్నతాధికారులు క్యాంపు కార్యాలయానికి చేరుకోవచ్చు.



# టెలికాం సంస్థలతో ట్రాయ్ భేటీ

### కాయ్‌ను దూరం పెట్టిన ప్రభుత్వం

**ఢిల్లీ:** రిలయన్స్ ప్రవేశపెట్టిన జియో జీ 4తో దేశంలోని అన్ని టెలికాం సంస్థలు మూత పడే స్థితికి రావడం తెలిసిందే... దీనికి కేంద్రప్రభుత్వం కూడా వత్తాసు పలుకుతుండటం మిగతా సంస్థలకు ఆగ్రహం కలిగిస్తోంది. రిలయన్స్ ప్రకటించిన ఆఫర్స్‌కు సెల్యులర్ ఆపరేటర్స్ అసోసియేషన్ సహకరించాలని కేంద్ర హుకుం జారీ చేయడం సెల్యులార్ ఆపరేటర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (కాయ్) దానిని తిరస్కరించడం ప్రభుత్వానికి తలనొప్పిగా తయారైంది. ఈ నేపథ్యంలో రిలయన్స్ జియో, ఇతర టెలికాం సంస్థల మధ్య నెలకొన్న వివాదాన్ని పరిష్కరించేందుకు శుక్రవారం ట్రాయ్ (భారతీయ టెలికాం నియంత్రణ ప్రాధికార సంస్థ) సమావేశం నిర్వహించింది. అయితే ఈ సమావేశానికి సెల్యులర్ ఆపరేటర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా(కాయ్) నుంచి ఎవరినీ అనుమతించలేదు. గంటకుపైగా జరిగిన ఈ సమావేశానికి జియో, ఎయిర్‌టెల్, వొడాఫోన్, ఐడియాల నుంచి ప్రతినిధులు హాజరయ్యారు.ఈ సందర్భంగా కాయ్ డైరెక్టర్ జనరల్ రాజన్ ఎస్ మాథ్యూస్ మాట్లాడుతూ.. ‘రిలయన్స్ జియో కోరిక మేరకే ట్రాయ్ ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసింది. అంతేకాకుండా కాయ్ నుంచి ఎవరికీ




అవకాశం కల్పించలేదు. జియో అభిమతానికి ట్రాయ్ తలొగ్గింది’ అని ఓ ప్రకనటలో పేర్కొన్నారు.మరోపక్క మాథ్యూస్ వ్యాఖ్యలను రిలయన్స్ జియో బోర్డ్ సభ్యుడు మహేంద్ర నహత ఖండించారు. ‘ఇది న్యాయం కోసం పోరాటం, వినియోగదారుల కోసం పోరాటం అంతేకానీ ప్రత్యేకించి రిలయన్స్ జియో, ఎయిర్‌టెల్, వొడాఫోన్ వినియోగదారుల కోసం కాదు.. దేశంలోని ప్రతీ వినియోగదారుడి కోసం’ అని అన్నారు. తాము ట్రాయ్‌ను కోరేది ఒక్కటేనని, అది కాల్స్ అనుసంధానం అని స్పష్టం చేశారు. జియో విషయంలో పారదర్శక పోటీ నెలకొనేలా జోక్యం చేసుకోవాలంటూ ప్రధానమంత్రి కార్యాలయానికి కాయ్ లేఖ రాసిన నేపథ్యంలో ఈ సమావేశం జరిగింది. జియో నెట్‌వర్క్ నుంచి భారీ స్థాయిలో వచ్చే వాయిస్ కాల్స్‌ను తట్టుకునే సామర్థ్యం ప్రస్తుత సంస్థలకు లేదని ఇందుకనుకుణంగా కార్యకలాపాలు విస్తరించే ఆర్థిక వనరులు కూడా లేవని ఆ లేఖలో కాయ్ పేర్కొంది.

# ప్రజాసదస్సులో సమస్యల వెల్లువ

**రాజధాని ప్రతినిధి-తుళ్ళూరు:** మండలంలో కొన్ని వారాలుగా నిర్వహిస్తున్న ప్రజ సదస్సులలో సమస్యలు వెల్లువెత్తుతున్నాయి. బుధవారం మండల కేంద్రమైన తుళ్ళూరులో నిర్వహించిన ప్రజా సదస్సులో దళితులు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. కొత్తూరు సెంటర్‌లో నిర్వహించిన సదస్సులో గ్రామస్థులు కొందరు మాట్లాడుతూ ఎక్స్‌ప్రెస్ హైవే కారణంగా విలువైన గృహాలను కోల్పోతున్నామని ఎమ్మెల్యేతో అన్నారు. గృహాలు కోల్పోయినవారికి అభివృద్ధి చెందిన ప్రాంతంలో గాని, గ్రామానికి ఆనుకొని ఉన్న ప్రదేశంలో స్థలాలు ఇచ్చి గృహాలు నిర్మించాలని కోరారు.భూమి లేనప్పటికి, ప్రభుత్వం భూమి లేని నిరుపేదలకిచ్చేరూ.2,500/- ఫించను మంజూరు కావడం లేదని ఎమ్మెల్యేకు విన్నవించారు.కొత్తగా ఇచ్చిన రేషన్ కార్డులకు బియ్యం ఇవ్వడం లేదని వాపోయారు.అధికారులతో మాట్లాడి అన్ని సమస్యలు పరిష్కరిస్తామని ఎమ్మెల్యే నచ్చజెప్పారు. ఈ కార్యక్రమంలో సీఆర్‌డీఏ ల్యాండ్ డైరెక్టర్ బి.ఎల్. చెన్నకేశవులు, తహశీల్దారు అన్నే సుధీర్‌బాబు,జడ్.పి.టి.సి బెజవాడ నరేంద్రబాబు, ఎం.డి.ఓ.ఎం.మోహన్‌రావు, సర్పంచ్ ఇందుర్తి నరసింహారావు, ఎం.పి.టి.సి.జొన్నకూటి ఏడుకొండలు, జన్మభూమి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



తనకు అన్యాయం జరిగిందంటూ ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్‌కు ఫిర్యాదు చేస్తున్న దళిత రైతు

# 3 రోజులు..13 అంశాలు


- అసెంబ్లీ సమావేశాలు అంతే
- బిఎసి సమావేశంలో నిర్ణయం
- 15 రోజులు నిర్వహించాలి : వైసిపి
- స్విస్ ఛాలెరజ్, రుణమాఫీ, హోదాపై చర్చకు సమ్మతం

**రాజధాని హైదరాబాద్ :** అసెంబ్లీ వర్షాకాల సమావేశాలను కేవలం మూడు రోజుల్లోనే ముగించాలని, కేవలం 13 అంశాలపైనే చర్చించాలని ప్రభుత్వం నిర్ణయించింది. శాసనసభ వ్యవహారాల సలహా సంఘం ఉదయం కొద్దిసేపు భేటీ అయింది. పదిహేను రోజులపాటు ఈ సమావేశాలు నిర్వహించాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది. మొత్తం 42 అంశాలపై చర్చించాలని డిమాండ్ చేసింది. అయితే ప్రభుత్వం అందుకు సానుకూలంగా స్పందించలేదు. పదో తేదీ రెండో సెలవే అయినా, సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించారు. తక్కువ రోజులపాటు నిర్వహిస్తున్న నేపథ్యంలో ఎక్కువ గంటలు చర్చించాలని నిర్ణయించారు. రోజూ ఉదయం తొమ్మిది గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు, మళ్లీ సాయంత్రం నాలుగు నుంచి రాత్రి తొమ్మిది గంటల వరకు సమావేశం కావాలని నిర్ణయించారు.మూడు రోజులపాటు జరిగే ఈ సమావేశాల్లో పంటలపై వాతావరణ పరిస్థితుల ప్రభావం, ప్రత్యేక హెూదా, గోదావరి-క ృష్ణా-పెన్నా నదుల అనుసంధానం, రైతు రుణమాఫీ పథకం, రాజధాని- స్విస్ ఛాలెంజ్, కాపులకు రిజర్వేషన్, మీఇంటికి మీ భూమి, స్మార్ట్ పల్స్ సర్వే, ఒలింపిక్ విజేతలకు ధన్యవాదాలు,



పారిశ్రామికాభివ ృద్ధి, నీరు-చెట్టు, సీజనల్ వ్యాధులపై చర్చించాలని నిర్ణయించారు. ప్రభుత్వం ఆమోదించినవి కాకుండా అదనంగా ఓటుకు నోటు, దాంట్లో ముఖ్యమంత్రి పాత్రపైనా చర్చించాలని డిమాండ్ ప్రతిపక్షం డిమాండ్ చేసింది. సదాపర్తి భూముల వేలం, పుష్కరాల నిధులు, సాగునీటి ప్రాజెక్టుల్లో భారీగా అంచనా వ్యయాల పెంపు, రాష్ట్రంలో అవినీతి, నయీంతో తెలుగుదేశం పార్టీకి ఉన్న సంబంధాలు, విద్యుత్ కుంభకోణాలు, నిరుద్యోగం, డ్వాక్రా రుణమాఫీతో సంఘాల మనుడగపై ప్రభావం, రాజధాని తరలింపు, ఉద్యోగులపై దాడులు, నీరుగారుతున్న ఆరోగ్యశ్రీ పథకం, ప్రభుత్వ ఆసుపత్రుల ప్రయివేటీకరణ, బాక్సైట్ మైనిరగ్, ప్రభుత్వ పాఠశాలల మూసివేత, మహిళలపై వేధిరపులు, రాష్ట్ర ప్రభుత్వ పనితీరు, ఈజ్ ఆఫ్ డూయింగ్‌లో రాష్ట్ర స్థానం, దేవాలయాలు, మసీదులు, విగ్రహాల తొలగింపు వంటి అంశాలపైనా చర్చకు నోటీసు ఇచ్చారు. బిఎసిలో స్పీకర్ కోడెల శివప్రసాద్‌రావు, ఆర్థిక మంత్రి యనమల రామక ృషుడు, చీఫ్ విప్ కాల్వ శ్రీనివాస్, వైకాపా తరపున శ్రీకాంత్‌రెడ్డి, రామచంద్రారెడ్డి హాజరయ్యారు.

# రాయపూడిలో ఘనంగా గణేశ్ ఉత్సవాలు





రాయపూడి గణేశ ఉత్సవ కమిటీ ఏర్పాటు చేసిన విగ్రహం, అన్నదానానికి క్యూలో ఉన్న గ్రామస్థులు

రాజధాని ప్రాంతమైన రాయపూడిలో గణేశ్ ఉత్సవాలను ‘రాయపూడి గణేశ ఉత్సవ కమిటీ’ ఘనంగా నిర్వహించింది. మూడు రోజుల పాటు పూజా కార్యక్రమాలు జరిపి నిమజ్జనం సందర్భంగా 4 వేల మంది భక్తులకు అన్న ప్రసాదాలు అందించారు. ఆర్.నాగరాజు, బి.సతీష్, బి.రాజు, బి.కోటేశ్వరావు,కె.మురళీ, కరెంట్ శ్రీను, ఎం.కుమార్ స్వామి, ఎం.శ్రీను, ఎం.చిన్నా, ఎస్.కె.బుజ్జి, సుభాని, మున్నా, కృష్ణా, కాశీం పాల్గొన్నారు.

## 17న తాడికొండ మండల పరిషత్ సమావేశం

**రాజధాని ప్రతినిధి ,(తుళ్ళూరు) :** స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఈ నెల 17న ఉదయం11 గంటలకు సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో మేకా సుబ్బారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ దమ్మాటి సీతామహాలక్ష్మి అధ్యక్షతను అభివృద్ధి కార్యక్రమాలపై చర్చ, శాఖా వారీ సమీక్షలు జరపన్నున్నట్లు పేర్కొన్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు, పంచాయతీ కార్యదర్శులు తప్పక హాజరుకావాలని ఆయన కోరారు.

**17న నరసరావుపేటలో జాబ్‌మేళా**

**రాజధాని ప్రతినిధి-గుంటూరు :** నరసరావుపేట కృష్ణవేణి డిగ్రీకళాశాలలో ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 17వ తేదీన జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ మేనేజర్ శివప్రసాద్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు ఒక ప్రకటనలో వెలువరించారు. ఈమేళాకు పదోతరగతి, ఇంటర్, డిగ్రీ, డిప్లమో, ఫార్మసీ, ఎంబీఏ ఉత్తీర్ణులైన 30 సంవత్సరాలలోపు యువతీ యువకులు హాజరు కావాలన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ వివరాలను http://jorsmela.apssedc.in అనే వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు. సందేహాలుంటే టోల్‌ఫ్రీ నంబర్ 1800-4252422లో సంప్రదించాలని తెలిపారు.

## వీక్లీ రౌండప్

### ఒప్పందాలు

- భారత ప్రధాని మోడీ, వియత్నాం పర్యటనలో సెప్టెంబర్3న ఆ దేశ ప్రధాని గుయేన్‌పుక్‌తో సమావేశమయ్యారు. 12 ఒప్పందాలపై సంతకాలు చేశారు. రక్షణ రంగాన్ని మెరుగుపరచుకునేందుకు వియత్రాంకు భారత్ రూ.3400కోట్ల ఆర్థిక సాయాన్ని ప్రకటించింది.
- వాషింగ్టన్‌లో ఆగస్టు 30న భారత్-అమెరికాల మధ్య రక్షణ వ్యూహారచన ఒప్పందం కుదిరింది.
- చైనా నుంచి 8 జలాంతర్గాములు కొనుగోలు చేసేందుకు పాకిస్తాన్ ఒప్పందం కుదుర్చుకుంది.

### అవార్డులు

- సినీ రంగానికి కమల్ అందించని అసాధారణ సేవలకుగుర్తింపుగా ఫ్రాన్స్ ప్రభుత్వ ఆయనకు ప్రతిష్టాత్మక 'బెవాలియర్ డి ఎల్ ఆర్డర్ ఆర్ట్స్ ఎట్ లెటర్స్' పురస్కానాన్న ప్రకటించింది.
- సిఎస్‌ఐఆర్ ఐఐసీటీ సంచాలకుడు డాక్టర్ శ్రీహరి చంద్రశేఖర్ ప్రతిష్టాత్మక పురస్కారానికి ఎంపికయ్యారు. బోటన్ లసింథసిస్ ఆఫ్ కాంప్లెక్స్ నేచురల్ ప్రోడక్ట్స్ ఐడెంటిఫికేషన్ అంశంపై శేఖర్ చేసిన పరిశోధనకుఉ గుర్తింపుగా తమిళనాడుకు శాస్త్ర విశ్వవిద్యాలయం ఈ పురస్కారాన్ని అందిస్తోంది.
- ప్రముఖ డోగ్రీ రచయిత్రి పద్మా సచ్‌దేవ్‌కుప్రతిష్టాత్మక సరస్వతీ సమ్మాన్‌ను ఆగస్టు 29నఢిల్లీలో ప్రదానం చేశారు.
- పొట్టి శ్రీరాములు నెల్లూరుజిల్లాకుచెందిన పర్వతారోహకుడు దివంగత మల్లి మస్తాన్‌బాబుసోరి దొరసానమ్మకు మదర్‌థెరిస్సాఅవార్డు లభించింది.
- ఇంటో టిబెటన్ సరిహద్దు పోలీసుదళం (ఐటిబిపి) సీనియర్ అధికారి హర్జన్‌సింగ్‌కు 'టెన్సింట్ నార్కే' జాతీయ సాహస అవార్డు దక్కింది.
- హైదరాబాద్‌కు చెందిన కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్(సిజిఆర్)కు ఫ్లోరోసిస్ విమోచన సమితి వ్యవస్థాపకులు డాక్టర్ గోవర్ధన్ రెడ్డికి 2016 జస్టిస్ కుల్దీప్‌సింగ్‌జాతీయపురస్కారం లభించింది.
- సుప్రసిద్ధ కవయిత్రి,నవలాకారిణి పద్మా సచ్‌దేవ్‌కు 2015 ప్రతిష్టాత్మక సరస్వతీ సమ్మాన్ అవార్డు లభించింది.
- కవి,గాయకుడు గోరటి వెంకన్న 2016కుగాను ప్రజాకవి కాళోజీ నారాయణరావు పురస్కారానికి ఎంపికయ్యారు.

### నియామకం

- అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ సభ్యురాలిగా రిలయెన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముఖేష్ అంబానీ భార్య నీతా అంబానీ ఎన్నికయ్యారు.



- సామాజిక సామరస్యం, శాంతి వ్యాప్తికి కృషి చేసినందుకు గాయని శుభ ముద్గల్‌కు 23వ రాజీవ్ జాతీయ సద్భావన పురస్కారాన్ని ఆగస్టు 5న ప్రకటించారు.
- భారత సముద్రతీర రక్షణ దళం అడిషనల్ డైరెక్టర్ జనరల్‌గా తెలుగు వ్యక్తి వీఎస్‌ఆర్ మూర్తి ఆగస్టు 18న బాధ్యతలు స్వీకరించారు.
- మణిపూర్ గవర్నర్‌గా కేంద్రమాజీ మంత్రి నజ్మా హెప్తుల్లా పంజాబ్ గవర్నర్‌గా రాజ్యసభ మాజీ సభ్యుడ వీపీ సింగ్ బద్నోర్, అసోం గవర్నర్‌గా ది హితవాద దినపత్రిక ఎండీ బన్వారీలాల్ పురోహిత్‌ను నియమించారు. ఢిల్లీ బీజేపీ నేత, మాజీ ఎమ్మెల్యే,ప్రొఫెసర్ జగదీష్ ముఖి అండమాన్ నికోబార్ దీవుల లెఫ్టినెంట్ గవర్నర్‌గా ఎంపికయ్యారు.

### క్రీడలు

- పూసర్ల వెంటక సింధు (బ్యాడ్మిటన్),సాక్షి మాలిక్ (రెజ్లింగ్), దీపా కర్మాకర్(జిమ్నాస్టిక్స్), జీతూ రాయ్ (షూటింగ్) రాజీవ్‌గాంధీ ఖేల్‌రత్న అవార్డు అందించారు.
- ఒలింపిక్స్ ఫుట్‌బాల్‌లో తొలిసారి బ్రెజిల్ విజేతగా నిలిచింది.
- 16రోజులపాటు బ్రెజిల్‌లోని రియోడిజెనిరోలో నిర్వహించని 31వ ఒలింపిక్స్ 2016 ఆగస్టు 22న ముగిశాయి.
- ఫార్ములావన్ డ్రైవర్ నికో రోస్బర్గ్ తొలిసారి బెల్జియం గ్రాండ్ ప్రి టైటిల్‌ను గెలుచుకున్నారు
- వన్డే క్రికెట్‌లో ఇంగ్లండ్ జట్టుక్తొ రికార్డు నెలకొల్పింది. 2016 ఆగస్టు 30న ట్రెంట్‌బ్రిడ్జ్‌లో పాకిస్థాన్‌తో జరిగిన వన్డేలో ఇంగ్గండ్ 444పరుగులు చేసింది.
- భారత స్టార్ రైజర్ యోగేశ్వర్ దత్ లండన్ విశ్వక్రీడల్లో నెగ్గిన కాంస్య పతకం రజతంగా మారింది.
- వన్డేక్రికెట్‌లో ఎక్కువ పరుగులు చేసిన జట్టుగా ఇంగ్లండ్ రికార్డ్ నెలకొల్పింది.
- భారత్-వెస్టిండీస్ మధ్య జరిగినరెండు వన్డేల సిరీస్‌ను వెస్టిండీస్ గెలుచుకుంది.
- 2012 లండన్‌ఒలింపిక్స్‌లో కాంస్యపతకం సాధించిన భారతరెజ్లర్ యోగేశ్వర్‌దత్‌కు కాంస్యం బదులు రజతం దక్కింది.
- మెర్సిడెస్ జట్టు డ్రైవర్ రోస్‌బర్గ్ ఫార్ములావన్ ఇటలీ గ్రాండ్ ప్రి టైటిల్‌గెలుచుకున్నారు.
- 159దేశాలకు చెందిన 4,342మంది అథ్లెట్లు పొల్గొన్న బ్రెజిల్ చారిత్రక మైదానం మరకానాలో పారాలింపిక్ గేమ్స్ గురువారం ప్రారంభమయ్యాయి.

### సైన్స్

- తుపాన్లు,ఇతర తీవ్రస్థాయి వాతావరణ పరిస్థితులపై ముందస్తు సమాచారాన్ని అందించే సీ బ్యాండ్ పోలరీమెట్రిక్ డాప్లర వాతావరణ రాడార్‌ను ఇస్రో చైర్మన్ ఎఎస్,కిరణ్‌కుమార్ ఆగస్టు 4న తివువనంతపురంలోని పీఎస్ఎస్‌సీలో ప్రారంభించారు.
- అమెరికా అంతరిక్ష సంస్థ నాసాకు చెందిన కెప్లర్ వ్యోమనౌక భూమిని పోలిన,నివాస యోగ్య పరిస్థిఉతులన్న 20గ్రహాలను గుర్తించినట్లు శాస్త్రవేత్తలు ఆగస్టు 3న తెలిపారు.
- స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన జలాంతర్గామి విధ్వంసక నౌకా ప్రయోగ హెవీ వెయిట్ టార్పెడో 'వరుణాస్త్ర' ను రక్షణశాఖ మవంరంతి మనోహర్ పారికర్ 2016 జూన్ 29న రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ నుంచి భారత నావికాదళంలోకి ప్రవేశపెట్టారు.
- సుమారు 1.25 టన్ను బరువుండే 'వరుణాస్త్ర'కు తంటకు 40 నాటికల్ మైళ్ల వేగంతో, 250 కిలోల పేలుడు పదార్ధాలు మోసుకువెళ్లే సామర్థ్యం ఉంది.
- భారత్,రష్యాలు సంయుక్తంగా తమిళనాడులోని కూడంకుళంలో నిర్మించిన ప్రతిష్టాత్మక కూడంకుళం అణువిద్యుత్ కేంద్రంలోని మోదటి యూనిట్‌ను ప్రధాని నరేంద్రమోడీ,రష్యాఅధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్,తమిళనాడు సిఎం జయలలిత సంయుక్తంగా ఆగస్టు 10న జాతికి అంకితం చేసారు.
- ఇస్రో స్క్రామ్‌జెట్ రాకెట్ ఇంజిన్ సామర్ధ్యాన్ని ఆగస్టు 28న శ్రీహరికోట నుంచి విజయవంతంగా పరీక్షించింది.
- భారతదేశం ప్రపంచంలోనే తొలిసారిగా లెప్రసీని నిరోధించే వ్యాక్సిన్ తయారుచేసింది.

### రాష్ట్రీయం

- ప్రముఖ అభ్యుదయ తెలుగు కవి, విమర్శకులు ఆవంత్స సోమసుందర్ ఆగస్టు 12న కాకినాడలో మరణించారు. సాహిత్యానికి ఆయనచేసిన సేవలకు గుర్తింపుగా 1979లో సోవియట్‌ల్యాండ్ నెహ్రూ బహుమతిని అందుకున్నారు.
- ఉభయ తెలుగురాష్ట్రాల్లో కృష్ణా పుష్కరాలు 2016ఆగస్టు 12 న ప్రారంభమయ్యాయి.
- పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా అన్ని కేటగిరీల్లో కలిపి 4009 పోస్టులు భర్తీ చేయనున్నటట్లు ఏపీపీఎస్‌సీ చైర్మన్ ఆచార్య పి ఉదయభాస్కర్ వెల్లడించారు. అన్ని పోస్టుకు వయోపరిమితి 40సంవత్సరాలని తెలిపారు.
- పన్నెండురోజులపాటు తెలుగు రాష్ట్రాల్లో జరిగిన కృష్ణాపుష్కరాలు ఆగస్టు 23నముగిశాయి.
- గోదావరిపై మేడిగడ్డ,ప్రాణహితపై తుమ్మిడిహెట్టి పెన్‌గంగపై చనాఖ-కొరాట బ్యారేజ్‌ల నిర్మాణానికి సంబంధించిన ఒప్పంద పత్రాలపై తెలంగాణ సీఎం కేసీఆర్, మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్‌లు ఆగస్టు 23న ముంబైలో సంతకాలు చేశారు.
- ప్రతిపాదిత 17కొత్త జిల్లాలతోపాటు మొత్తం 27జిల్లాలలో కూడిన తెలంగాణ పటాన్ని రెవెన్యూ శాఖ ఆగస్టు 26న అందుబాటులోకి తెచ్చింది.
- బయోమాస్ ఆధారిత ఆయిల్స్ నుంచి నాణ్యమైన డీజిల్‌ను తయారుచేసే నూతన పరిజ్ఞానాన్ని కనుగొనందుకు తెలుగువ్యక్తి బలివాడ రవికి జాతీయస్థాయి ప్రతిష్టాత్మక అవార్డు లభించింది.రవి సొంతూరు ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళం జిల్లా సోంపేట.
- ఈ నెల 14నుంచి 3రోజులపాటు విశాఖలో బ్రిక్స్ దేశాల సదస్సు జరగనుంది.

# క్రైమ్ రేటు తగ్గింది!!

**జిల్లా ఎస్‌పి భాస్కర్ భూషణ్**



ఆరేడులో సీసీ కెమెరాలను ప్రారంభిస్తున్న ఎస్‌పి భాస్కర్ భూషణ్, ఎమ్మెల్యే శివ

**తాళం హనుమంతరావు,ఉండి(రావా) :** ఏచిన్న సంఘటన జరిగినా వెంటనే బాధితులు పోలీస్ స్టేషన్‌కు పిర్యాదు చేసే చైతన్యం ప్రజల్లో పెరిగిందని, స్థూలంగా చూస్తే క్రైమ్ రేటు మాత్రం తగ్గిందని జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్(ఎస్‌పి) భాస్కర్ భూషణ్ అన్నారు. మంగళవారం ఆరేడు గ్రామం వద్ద ఉండి-గణపవరం ఆర్ అండ్ బి రోడ్డు ప్రక్కన సీసీ కెమెరాలను స్థానిక ఎమ్మెల్యే వేటుకూరి వెంకట శివరామరాజుతో కలిసి ఎస్‌పి ప్రారంభించారు. అనంతరం ఎస్‌పి విలేకరులతో మాట్లాడుతూ బాధితులు పిఎస్‌కు వచ్చిన వెంటనే వారితో మర్యాదగా మెలగేలా సిబ్బందిలో మార్పుకు కృషి చేస్తున్నమన్నారు. పిర్యాదు అందిన వెంటనే దాన్ని ఎఫ్‌ఐఆర్‌లో బుక్ చేసేలా శ్రద్ధ పెడుతున్నామన్నారు.. 2015సం.లో పోపర్టీ రికవరీ బాగుందన్నారు. ప్రధాన రహదారులపై సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి వాటిని పోలీస్ కంట్రోల్ రూమ్‌కు అనుసంధానం చేయడంతో బాటు నిరంత పర్యవేక్షణ చేయడం వల్ల నేరాలు తగ్గించవచ్చునన్నారు. పుష్కరాల సమయంలో 167 సీసీ కెమెరాల ఏర్పాటు చేసామని, వాటి వల్ల నేర పరిశోధనలో ఎంతో ఉపయోగపడిందని, నేరస్తులను పట్టుకోగలిగామని, ట్రాఫిక్ సమస్యలను సమర్ధవంతంగా వ్యవహరించి యాత్రీకులకు అసౌకర్యం కలుగకుండా నియంత్రించగలిగామని ఎస్‌పి వివరించారు. జిల్లాలో ఛాటింగ్ కేసుల సంఖ్య పెరిగిందని, అలాగే వివాహం చేసుకుంటామని యువతులను మోసగిస్తున్న కేసుల సంఖ్య కూడా పెరిగిందన్నారు. ప్రధాని, కేంద్ర హెూం మినిస్టర్‌ల ఆద్వర్యంలో పనిచేస్తున్న క్రైమ్ కంట్రోల్ నెట్ వర్క సిస్టమ్ అమలులో మన రాష్ట్రం అగ్రస్థానం సాధించిందని గుర్తు చేసారు. నూతనంగా రిక్రూట్ అవుతున్న సిబ్బంది విద్యార్హతలు అద్భుతమంటూ వారిని అవసరమైన చోట్ల సరైన స్థానాల్లో నియమించి మంచి ఫలితాలు రాబట్టేలా దృష్టిపెట్టామన్నారు.

అలాగే స్థలాలున్న చోట్ల పోలీస్ స్టేషన్లు, క్వార్టర్లు నిర్మించే విధంగా కృషి చేస్తున్నాన్నారు. రోడ్లు ఇరుకుగా ఉన్న చోట్ల పెరిగిన ట్రాఫిక్ రద్దీ వల్ల ఇబ్బందులు ఎదురౌతున్న మాట వాస్తవం అన్నారు. ఉండి ఎమ్మెల్యే శివరామరాజు మంచి విజన్‌తో పనిచేస్తూ మంచి అవార్డులను సొంతం చేసుకున్నారని, ఆయన ముందు చూపుతో ప్రమాదాలు జరుగకుండా తీసుకుంటున్న చర్యలను ప్రశంసనీయమన్నారు. ఉండి ఎమ్మెల్యే శివ మాట్లాడుతూ మెయిన్ రోడ్ల వద్ద కీలకమైన చోట్ల సీసీ కెమెరాలను దాతల సహకారంతో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. యండగండి, కోరుకొల్లు, వేంద్ర, శృంగవృక్షం, పెదఅమిరం, ఏలూరుపాడు, ఆకివీడు, భావాయపాలెం, పెదకాపవరం తదితర ప్రాంతాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తానన్నారు. వీటిని స్థానిక పంచాయితీ కార్యాలయాల్లో మోనటరింగ్ చేయిస్తామన్నారు. కొద్ది కాలం తర్వాత వీటిని పోలీస్ స్టేషన్లకు అనుసంధానం చేయిస్తానన్నారు. ఈటెక్నాలజీని సద్వినియోగం చేసుకుంటే నేరాల దర్యాప్తు వేగవంతం అవుతుందని అలాగే పౌరుల్లో బాధ్యత పెరుగుతుందన్నారు. టెక్నాలజీ వల్ల సైబర్ నేరాల సంఖ్య పెరిగిందంటూ దర్యాప్తుల్లో కూడా టెక్నాలజీని వినియోగించి శాంతిభద్రతలను కాపాడగలమన్నారు. దీని వల్ల పుష్కరాల్లో చోరీలు, దొంగతనాల రికవరీ వేగంగా జరిగిందన్నారు. మైక్రో లెవల్ సిస్టమ్ ద్వారా మంచి ఫలితాలు సాధ్యపడతాయన్నారు. ఈజీ ఎర్నింగ్‌కు యువకులు అలవాటు పటుతున్నారని, దీని వల్ల సమాజంలో దుష్ఫతాలు సంభవిస్తున్నాయని ఆవేదన వెలిబుచ్చారు. పోలీసులు, ప్రజలతో మైత్రి భావంతో వ్యవహరించాలన్నారు. యంత్రాంగం సమర్థవంతంగా పనిచేసేలా సహకరిస్తానన్నారు. ఈకార్యక్రమానికి విచ్చేసిన ఎస్‌పికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పంచాయితీ కార్యాలయంలో కంప్యూటర్‌ను ఎమ్మెల్యే, ఎస్‌పిలు ప్రారంభించారు. ఈకార్యక్రమంలో భీమవరం సిఐ జయ సూర్య, ఎస్ఐ మంతెన రవివర్మ, సిబ్బందితో బాటు ఉండి ఎంపిపి డలియ లక్ష్మి, జడ్‌పిటిసి కరిమెరక తులసి, సర్పంచుల చాంబర్ అధ్యక్షులు జుత్తిగ శ్రీనివాస్, సర్పంచ్ పిప్పిరిశెట్టి పోపోలేశ్వరరావు, ఎంపిటిసి నీలం సూర్యనారాయణ, బిజెపి మండల అధ్యక్షుఎలు పేరిచర్ల సుభాష్‌రాజు, కాగిత మహంకాళి, మోపిదేవి శ్రీనివాస్, బాబీ, సత్తిబాబు, మంతెన సూర్యనారాయణరాజు, వత్సవాయి సుజాత, యశోదకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సాధికారిత సర్వేలో 'పశ్చిమ' ఫస్ట్



గ్రామ పంచాయితీ అభివృద్ధిపై సమీక్షిస్తున్న కలెక్టరు కాటంనేని భాస్కర్

**ముడినూరి మంతెన వెంకట సత్యనారాయణ రాజు, ఏలూరు, రాజధాని వార్తల ప్రతినిధి :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా సాధికారిత సర్వే అమలులో పశ్చిమగోదావరి ఇప్పటికే 90 శాతం సర్వే పూర్తి చేసిందని, ఏజెన్సీ ఏరియాలో టవర్ సిగ్నల్స్ లేకపోవడం వలన 10శాతం జాప్యం జరిగిందని జిల్లా కలెక్టరు డా. కాటంనేని భాస్కర్ తెలిపారు. అయినా రాష్ట్రంలో నూరు శాతం సర్వే పూర్తి చేసి ప్రథమ స్థానంలో నిలుస్తుందన్నారు. సమన్వయంతో పని చేస్తే అద్భుత విజయాలు సాధించవచ్చని, గతంలో పట్టిసీమ ప్రాజెక్టు నిర్మాణంలో నిరూపించామని అన్నారు. జిల్లాలో 378 గ్రామ పంచాయితీల్లో బయోమెట్రిక్ యంత్రాలను ఏర్పాటుచేయాలని ఆదేశించగా, కేవలం 24 గ్రామాల్లో మాత్రమే యంత్రాలు అమర్చారని అన్నారు. వచ్చేవారంలో అన్ని పంచాయితీల్లో ఏర్పాటు చేయాలన్నారు. పంచాయితీల్లో డంపింగ్ యార్డులు ఏర్పాటు చేసి వర్మీ కంపోస్టు ఎరువు తయారీకి చర్యలు తీసుకోవాలన్నారు. నాది అనే భావనతో ఇఓపిఆర్‌డిలు పని చేయాలని అన్నారు. మొక్కుబడిగా విధులు నిర్వహిస్తే సహించనని, 16 మంది ఇఓపిఆర్‌డిలు పని చేసే మండలంలో ఉండడం లేదని, వారంలో మార్పు రాకపోతే చర్య తప్పదన్నారు. జిల్లాలో ఇఓపిఆర్‌డి ఎక్కడెక్కడ ఉంటున్నారో, రాత్రి వేళల్లో ఎక్కడ సిట్టింగ్ వేస్తున్నారో, ఎంతసేపు ఎవరు ఎక్కడెక్కడ వుంటున్నారో తన వద్ద స్పష్టమైన డేటా వుందన్నారు. వచ్చే వారం నాటికల్లా మార్పు రాకపోతే ఆన్‌లైన్ డేటా వచ్చే వారం బహిర్గతం చేస్తానని, ఆ వివరాలు బయటకు వస్తే వారి కుటుంబ సభ్యులకు తెలిస్తే చాలా బాధపడతారని, అటువంటి పరిస్థితి తెచ్చుకోవద్దన్నారు.

# రంగరాజు మాష్టారుకు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు!



చెరువు గట్టుపాలెంలో రంగరాజును సత్కరిస్తున్న దృశ్యం

**తాళం హనుమంతరావు, ఉండి(రావా) :** కష్టాన్ని ఇష్టపడి పనిచేస్తే అవార్డులు వెదుకుంటూ వస్తాయని ఉత్తమ ఉపాధ్యా గ్రహీత గాదిరాజు రంగరాజు మాష్టారు సత్కార సభలో పలేవురు వక్తలు పేర్కొన్నారు. ఎన్నార్పీ అగ్రహారంలోని చెర్వుగట్టుపాలెంలో పాఠశాలలో ప్రధానోపాధ్యాయునిగా పనిచేస్తున్న రంగరాజుకు ఆది కవి నన్నయ్య యూనివర్శిటీ అవార్డును ప్రకటించింది. ఈసందర్భంగా ఆపాఠశాలలో జరిగిన సభలో ఉండి తహసిల్దారు వై దుర్గాకిశోర్ మాట్లాడుతూ మంచి బోధనతో పాటు సమాజ హిత కార్యక్రమాలు, కళ ద్వారా ప్రజలను చైతన్య వంతం చేసే కార్యక్రమాలను రంగరాజు మాష్టారు అమలు చేసారని తెలిపారు. వీటితో బాటుగా తాను పనిచేస్తున్న స్కూలులో మౌళిక సదుపాయాలైన త్రాగునీరు, విద్యుత్ ఫ్యానులు, టాయిలెట్స్ వంటి పనులను దాతల ప్రోత్సాహంతో కల్పించారని ప్రశంసించారు. ఉండి క్లబ్ జోనల్ చైర్మన్, మాజీ సర్పంచ్ కన్నెగంటి రూత్‌కళ మాట్లాడుతూ విద్యార్ధులకు ప్రాథమిక విద్య స్థాయిలో ఉపాధ్యాయులు వేసిన పునాధి వారి భవిష్యత్తును తీర్చిదిద్దుతాయన్నారు. విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించేందుకు ఎంతగానే కృషి చేస్తున్నారని ప్రశంసించారు. కవిగా, రచయితగా, కార్టూనిస్టుగా, వక్తగా రంగరాజు బహుముఖ ప్రతిభతో రాణిస్తున్నారని అన్నారు. యూనివర్సిటీ సెనెట్ సభ్యులు చెరుకువాడ రంగ సాయి మాట్లాడుతూ రంగరాజు వృత్తి పట్ల, విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి తీవ్రంగా శ్రమిస్తున్నారని అన్నారు. అంకితభావం, పట్టుదల, క్రమశిక్షణతో సమాజంలో విలువలనుకాపాడేందుకు అమితంగా పాటుపడ్డారని ప్రసంశించారు. అనంతరం రంగరాజు మాష్టారును ఘనంగా సత్కరించారు. ఈకారక్రమంలో క్లబ్ అధ్యక్షులు బి సుబ్బరాజు కార్యదర్శి పి నరసింగరావు, ఉపాధ్యాయులు కళస్త్రపల్లి కృష్ణరాజు, గ్రామ పద్దలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కార్యదర్శులు నివాసం ఉండకపోతే జీతం కట్

**పంచాయితీ శాఖ సమీక్షలో జిల్లా కలెక్టర్ డా. భాస్కర్**

**ముడినూరి మంతెన వెంకట సత్యనారాయణ రాజు, ఏలూరు, రాజధాని వార్తల ప్రతినిధి :** జిల్లాలోని గ్రామ పంచాయితీల్లో పనిచేసే కార్యదర్శులు స్థానికంగా నివాసం ఉండకపోతే జీతాలు నిలుపుదల చేస్తామని జిల్లా కలెక్టరు డా. కాటంనేని భాస్కర్ హెచ్చరించారు. శుక్రవారం కలెక్టరు కార్యాలయంలో జరిగిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ పంచాయితీల్లో కార్యదర్శి పనిచేసే వివరాల సమాచార బోర్డుల ఏర్పాట్లపై సమీక్షించారు. నల్లజర్ల మండలంలో పనిచేసే కార్యదర్శులు ఆయా గ్రామాల్లో కాకుండా ఏలూరులో కాపురముంటున్నారని ఇఓఆర్‌డి చిన్నారావు కలెక్టరు దృష్టికి తీసుకురాగా దీనిపై కలెక్టరు తీవ్రంగా స్పందించారు. ప్రజలకు అందుబాటులో లేకపోతే ఎలా? ఏదైనా సమస్య వస్తే ఎవరికి చెప్పాలి అన్నారు. ప్రజలకు స్థానికంగా అందుబాటులో ఉండకుండా 70 నుండి 80 కిలోమీటర్ల దూరంలో నివాసం ఉండటం ఏమిటని ప్రశ్నించారు. తాను జిల్లా దాటి వెళ్లాలంటే ఖచ్చితంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అనుమతి పొందుతున్నానని, తన స్వగ్రామం ఏలూరుకు 32 కిలోమీటర్ల దూరంలో కృష్ణా జిల్లాలో ఉన్నప్పటికీ అక్కడకు వెళ్లకుండా ఏలూరులోనే కాపురం వుంటున్నానని అన్నారు. జిల్లాలోని 901 గ్రామ పంచాయితీల్లో పని చేసే గ్రామ కార్యదర్శులు రోజువారీ డ్యూటీ వివరాలు, ఫోన్ నెంబరు, నివాసం ఎక్కడ, ఏ రోజు గ్రామ పంచాయితీలో, ఏ ప్రాంతాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటారో సమగ్ర సమాచారాన్ని ప్రతీ పంచాయితీలో బోర్డులు ఏర్పాటుచేయమని ఆదేశాలు ఇచ్చి రెండు నెలలైనా నేటికీ కొన్ని పంచాయితీల్లో అవి లేవన్నారు. ఉన్న బోర్డుల్లో అంతా బూటకం కనిపిస్తోందన్నారు.

**ఏలూరు డిఎల్‌పిఓ తీరు మారాలి**

గ్రామ పంచాయితీ బోర్డుల్లో వివరాలు పొందుపరచాలని, త్వరలోనే జిల్లాలోని పంచాయితీ కార్యదర్శులు, ఇఓపిఆర్‌డి, ఎంపిడిఓలు పని చేసే చోట నివాసం ఉంటున్నారా? లేదా? అని థర్డ్ పార్టీతో విచారణ జరిపిస్తానని కలెక్టరు స్పష్టం చేశారు. గ్రామాల్లో చిన్న చిన్న సమస్యలు కూడా సోమవారం మీ కోసం కార్యక్రమంలో ప్రజలు తన దృష్టికి తీసుకువస్తున్నారని అన్నారు. గ్రామాల్లో కార్యదర్శులు అందుబాటులో వుంటే 100 కిలోమీటర్ల దూరం ఎందుకు వస్తారని ఆయన ప్రశ్నించారు. ప్రతీ ఉద్యోగి నిజాయితీగా వ్యవహరించాలని, ఎవరికీ భయపడాల్సిన పని లేదని, బదిలీలకు కూడా భయపడకుండా ఉండాలని అన్నారు. ఏలూరు డివిజనల్ పంచాయితీ అధికారి రాజ్యలక్ష్మి వ్యవహార తీరు మార్చుకోవాలని, ఇప్పటికే అనేక ఆరోపణలు వస్తున్నాయని, అవినీతికి ఆస్కారం లేకుండా పని చేయాలే తప్ప ప్రతీ విషయంలోనూ ప్యాకెట్ల కోసం ఎదురుచూస్తే తగిన మూల్యం చెల్లించక తప్పదని కలెక్టరు హెచ్చరించారు. సమావేశంలో డిపిఓ కె. సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కార్పోరేట్ కంపెనీల సేవలో తరిస్తున్న చంద్రబాబు ప్రభుత్వం!

**వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బండి విమర్శ.**

**తాళం హనుమంతరావు, ఉండి(రావా) :** గ్రామీన పేదలకు గూడుకు 2సెంట్ల ఇంటి స్థలం ఇవ్వడానికి చేతులు రాని చంద్రబాబు ప్రభుత్వం కార్పోరేట్ శక్తులకు, పారిశ్రామిక వేత్తలకు వేలాది ఎకరాల విలువైన భూములను ధారదత్తం చేస్తుందని ఎపి వ్యవసాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బండి వెంకటేశ్వరావు నిశితంగా విమర్శించారు. మండల కమిటీ సమావేశం టి శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. ఈసందర్భంగా బండి మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం గద్దె ఎక్కి రెండేళ్ళు దాటినా నేటికీ పేదవాడికి ఇంటి స్థలంగాని, ఇంటి రుణం గాని ఇవ్వలేదని దుయ్యబట్టారు. పైగా భూబ్యాంకుల పేరుతో దళితులు, పేదలు స్వాధీనంగా ఏళ్ల తరబడి ఉన్న భూములను భూములను ప్రభుత్వం బలవంతగా లాక్కుంటుందని విమర్శించారు. గ్రాహీణ ప్రాంతాల్లో జరుగుతున్న ఉపాధి పథకం అమలులో కోట్లాది రూపాయల అవినీతి జరుగుతుందని పూదలు వీటిపై నిఘా ఉంచాలన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి సలపన శ్రీనివాస్, నేతల లక్ష్మి, డి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఉత్తమ అవార్డు గ్రహీతకు ఘన స్వాగతం!

**తాళం హనుమంతరావు, ఉండి(రావా) :** జాతీయ స్థాయిలో అత్యుత్తమమైన జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ముదునూరి శివరామరాజుకు భీమవరం రైల్వే స్టేషన్‌లోను, ఉండి హైస్కూలు వద్ద ఘన స్వాగతం లభించింది. ఉపాధ్యా బృందం స్టేషన్‌కు తరలివచ్చి పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. అభినందనలతో ఉక్కిరిబిక్కిరి చేసారు. కరచాలనాలు, ఆలింగనాలతో ఆత్మీయతలను పంచుకున్నారు. జాతీయ పతాకాలతో స్కూలు ఎన్‌సిసి క్యాడెట్లు వాయిద్యాయాలతో స్వాగతం పలికారు. దారి పొడవునా పూలు చల్లుతూ తమ ఆనందాలను వ్యక్తం చేసారు. అనంతరం అవార్డు గ్రహీత శివరామరాజు మాట్లాడుతూ ఈఅవార్డు తనను వరించడం పూర్వజన్మ సుకృతమన్నారు. నిరంత కృషి వల్లే అవార్డు సాధించానన్నారు. తన తల్లిదండ్రలకు, ఆది గురువు తాడిమళ్ల సుబ్బారావులకు అవార్డును అంకితమిస్తున్నట్లు ప్రకటించారు. రాష్ట్రపతి ప్రణాబ్ ముఖర్జీ, కేంద్ర మానవ వనరుల శాఖా మంత్రి జనదేకర్, ఇతర కేంద్ర మంత్రుల సమక్షంలో అవార్డును అందుకున్నట్లు చెప్పారు. ఈఅవార్డు సాధించినందుకు తన హృదయం ఆనందంలో ఉప్పొంగిందన్నారు. అవార్డుతో బాటు రూ50వేల నగదు, ప్రసంశాపత్రం అందించారన్నారు. ఈనగదును హైస్కూలు అభివృద్ధికి ఖర్చుచేస్తానన్నారు. ఆనందబాష్పాలతో కృతజ్ఞతలు తెలిపారు.

## ఉండి కృషీ విజ్ఞాన కేంద్రంలో రైతులకు భూసార పత్రాల అందజేత!



ఉండి కేవీకేలో రైతులకు
భూసార పరీక్షా పత్రాలను అందజేస్తున్న దృశ్యం

**తాళం హనుమంతరావు, ఉండి(రావా) :** ఉండిలోని కృషీ విజ్ఞాన కేంద్రంలో శనివారం రైతులకు భూసార పరీక్షా పత్రాలను కేవీకే కో ఆర్డినేటర్ డా దిబోరి మేస్సియానా అందజేసారు. ఈసందర్భంగా జరిగిన సమావేశంలో కేవీకే హెడ్ డిస్సియానా మాట్లాడుతూ రైతులు భూమిలో ఉన్న పోషకాలను శాస్త్రీయంగా తెల్సుకోకుండా విచ్చల విడిగా ఎరువులను వాడడం వల్ల వ్యక్తిగతంగా రైతులు నష్టపోవడమే కాకుండా సమాజానికి కీడు చేస్తున్నారని తెలిపారు. భూసార పరీక్షల ద్వారా భూమిలో ఉన్న ధాతులను తెల్సుకుని తదనుగణంగా ఎరువులను వాడాలని విజ్ఞప్తి చేసారు. భూసార పరీక్షల వల్ల ఉన్న ప్రయోజనాలను వివరించారు. ఈకార్యక్రమంలో రైతులు, మహిళా రైతులు, కేవీకే శాస్త్రవేత్తలు డా, ఎంవి కృష్ణాజీ, డా. ఎ శ్రీనివాస్, సుమన్ బాబు, ఫారం మేనేజర్ శ్రీరామరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

## త్వరలో 2 లక్షల దీపం కనెక్షన్లు

**జెసి పులిపాటి కోటేశ్వరరావు వెల్లడి**

**ముడినూరి మంతెన వెంకట సత్యనారాయణ రాజు, ఏలూరు, రాజధాని వార్తల ప్రతినిధి :** జిల్లాలో వచ్చే నెలాఖరులోగా 2 లక్షల గ్యాస్ కనెక్షన్లు ఇచ్చి నూరు శాతం పూర్తి చేయనున్నట్లు జాయింట్ కలెక్టర్ పులిపాటి కోటేశ్వరరావు చెప్పారు. శుక్రవారం కలెక్టరు కార్యాలయంలో దీపం పథకంపై జిల్లాలోని గ్యాస్ డీలర్లతో జరిగిన సమావేశంలో పాల్గొన్నారు. జిల్లాలో అర్హులైన 11 లక్షల మందికి గ్యాస్ కనెక్షన్లు ఇవ్వాల్సి వుండగా ఇప్పటికే 9 లక్షలు అందించామని, మిగిలినవి అక్టోబరు నెలాఖరులోగా పూర్తి చేస్తామన్నారు. గత సంవత్సరం 60 వేల కనెక్షన్లు ఇచ్చామని అన్నారు. తెల్ల రేషన్‌కార్డు కలిగిన ప్రతీ ఒక్కరికీ దీపం పథకం ద్వారా గ్యాస్ కనెక్షన్లు ఇస్తామని, గ్యాస్ లేని అర్హులైన లబ్ధిదారులు ఎవరైనా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ నెల 14న అన్ని మునిసిపాలిటీలు ఏలూరులో ర్యాలీలు నిర్వహించి దీనిపై ప్రచారం నిర్వహిస్తామన్నారు. గ్యాస్ స్టవ్ విషయంలో వినియోగ దారుల ఇష్టానికి వదిలివేయలన్నారు. ఈ సమావేశంలో డిఎస్‌ఓ డి. శివశంకరరెడ్డి, వివిధ గ్యాస్ ఏజెన్సీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఆదర్శంగా జీవించాలి

**ఉషా బాలకృష్ణ వెల్లడి**




అంధ మహిళల వసతి గృహానికి
రూ. 50వేల చెక్కు ఇస్తున్న ఉషా బాలకృష్ణ

**ముడినూరి మంతెన వెంకట సత్యనారాయణ రాజు, ఏలూరు, రాజధాని వార్తల ప్రతినిధి :** పది మందిలో ఒకరిలా కాకుండా పది మంది ఆదర్శంగా తీసుకొనే విధంగా జీవించాలని ప్రముఖ వ్యాపార వేత్త, ఉషా గ్రూప్స్ అధినేత ఉషా బాలకృష్ణారావు తెలిపారు. శుక్రవారం ఆయన 66వ జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. వెంకటాపురం పంచాయితీలోని అంధ మహిళల వసతి గృహానికి రూ. 50 వేల చెక్కును విరాళంగా అందచేశారు. ఈ సమావేశానికి మానవత ఛైర్మన్ కడియాల కృష్ణారావు అధ్యక్షత వహించారు. 2001వ సంవత్సరానికి 1029 సినిమాలను పంపిణీ చేసినందుకు తనకు అవార్డు లభించిందని, ఇప్పటికి 1729 సినిమాలను పంపిణీ చేశానన్నారు. అంథత్వం వుందని విద్యార్థులు కృంగిపోవద్దన్నారు. యంపి మాగంటి బాబు సహకారంతో ఈ వసతి గృహాన్ని అభివృద్ధి చేస్తానని ఉషా బాలకృష్ణ అన్నారు. ఈ సందర్భంగా పుట్టిన రోజు కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చెరుకూరి దీప్తి ఉష, కొవ్వలి సర్పంచ్ బూసి రత్నాంజలి, మానవత సభ్యులు మాగంటి రాధాకృష్ణ, ఎ. సత్యనారాయణ, ఆలపాటి నాగేశ్వరరావు, దేవినేని భాస్కరరావు, డా. వై.ఆర్.కె. ప్రసాద్, ఉండవల్లి వెంకటేశ్వరరావు, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు కె. మాణిక్యరావు పాల్గొన్నారు. కాగా ఎన్‌ఆర్ పేటలోని ఉషాబాల కార్యాలయంలో పలువురు బాలకృష్ణకు పుట్టిన రోజు శుభాకాంక్షలు అందచేశారు.



ప్రిన్సెస్ డయానాతో మదర్ థెరిసా

# 100 శాతం ప్రేమామయి

# 'పునీత థెరిసా'


పోప్‌తో మదర్

## 'మానవసేవే మాధవ సేవ'



'మానవ సేవే మధవ సేవగా' వేదాలు తెలుపుతుండగా, దాన్ని సంపూర్ణంగా నెరవేర్చింది మాత్రం మదర్ థెరిసానే అని ప్రముఖ రాజకీయనాయకుడు, విద్యాసంస్థల అధిపతి మల్లెల శ్రీనాథ్ తెలిపారు. ఆమె చేసిన సేవలకు దేవుని కుమార్తెగా గుర్తింపునివ్వడం సంతోషించ దగ్గ విషయం మని, విదేశాల్లో పుట్టినా, భారతదేశంలోని నిరుపేద, అనాథ మానవాళికి సేవ మరువలేనిదన్నారు.

**- మల్లెల శ్రీనాథ్ చౌదరి, రాయపూడి**

### "ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న"

అంటూ ఆచరణతో అందరినీ ఆదరించిన దివ్యజనని మదర్ థెరిసా, ఉపాధ్యాయురాలిగా వచ్చిన కోల్‌కతా వీధుల్లో దుర్భర జీవితాలను చూసి చలించిపోయిన ఆమె దుమ్ముదూళితో మట్టి కొట్టుకు పోయి తైల సంస్కారం లేని బ్రతికుండగానే ఎలుకలు కొరుక్కు తినే వారిని ఎత్తుకొని ఆసుపత్రుల చుట్టూ తిరిగారు. రోగులకు రాసిచ్చిన మందుల కోసం కోల్‌కతాలోని మందుల షాపుల వారిని యాచించే వారు. వారు కనికరించకపోతే అదే కొట్టు మెట్లపై మోకాళ్లుండి ప్రార్థించే వారు. నిజానికి చాలా మంది ఆమెకు కావాల్సిన మందులు ఆమె వచ్చిన వెంటనే కావాల్సిన మందులు ఇచ్చి పంపేవారు. అలా ఆమె మిషనరీస్ ఆఫ్ ఛారిటీస్‌ను ప్రారంభించారు.

అనాథలకు అమ్మగా అవతరించిన థెరిసా అత్యధిక సేవా నిరతితో సేవ చేసేవారు. అంతర్జాతీయంగా ఎన్నో సంస్థలు నెలకొల్పినప్పటికీ భారతదేశంలో ఆమె చేసిన సేవలు వెలకట్టలేనివి. ఆమె డబ్బులు ఉండి సేవకు పూనుకోలేదు. ఆమె చేస్తున్న సేవకు ప్రజలు స్వచ్ఛందంగా సహకారం ఇచ్చారు. అంతే... ఎక్కడో మాసిదోనియాలో కళ్లు తెరిచి, ప్రేమే ధర్మం, సేవేను పరమావధిగా ఎంచారు. కుష్టువ్యాధిగ్రస్తులకు, టీబీ, ప్లేగు రోగులకు ఆమె చేసిన సేవ అత్యద్భుతం... ఎన్నోసార్లు ఆమెకు కూడా ఆయా జబ్బులు అంటుకున్నాయి కూడా...అయినా వెరవకుండా తాను ఎల్లప్పుడూ దయామయిగా వారికి సేవలు చేసి వారి మొహంలో నవ్వులు పూయించారు.

సెప్టెంబరు 5న ఆమెకు పునీతరాలు పట్టా ప్రధానానికి 13 దేశాల అధినేతలు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న అనేక కులాలు,మతాలు జాతుల వారు హాజరయ్యారు. మన దేశం నుంచి విదేశీవ్యవహారాల శాఖ మంత్రి సుశ్మాస్వరాజ్, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతాబెనర్జీ, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ అనేక స్వచ్ఛంద సంస్థలు థెరిసా పునీత పట్టాభిషేకానికి తరలి వెళ్లారు. 1928లో మఠకన్యకగా దీక్ష తీసుకున్న ఆమె 1929లో ఉపాధ్యాయినిగా కోల్‌కతా చేరుకున్నారు. 1950లో మిషనరీస్ ఆఫ్ చారిటీస్‌ను ప్రారంభించి సేవను కొనసాగించారు. మన దేశంలో 700 సంస్థల్లో ఆమె అనుచరులు సేవను కొనసాగిస్తున్నారు. విజయవాడలో నిర్మల్ శిశు భవన్, నిర్మల్ హృదయ్ మరో రెండు నున్న లోనూ పని చేస్తున్నాయి. దేశంలో 5,500 మంది సిస్టర్స్ వ్యభిచారం నుంచి విడుదలైన స్త్రీలను, హెచ్ఐవీ, వృద్ధాశ్రమాలు, అంగవికలురైన బాలలను వారు పరిరక్షిస్తున్నారు. భారత రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణ నుంచి ఆమె పద్మశ్రీ అందుకుంటున్న తీరు ఆనాటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూను చలింప చేసిందని విజయలక్ష్మీ పండిట్ చెబుతారు. పసిపిల్లను పొదివి పట్టుకున్నట్లుగా సుతిమెత్తగా ఆమె పట్టుకున్నారని దాన్ని చూసిన వారికి కంటనీరు ఆగలేదని చెబుతారు. అలాంటిది ఒక 10 బిలియన్ డాలర్లు తనకు ఇస్తే తానుకూడా సేవ చేస్తానని మదర్ థెరిసాను సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి మార్కండేయ ఖట్జూ మాట్లాడటం ఆయన మానసిక అపరిపక్వతను సూచిస్తున్నాయి. కరుణామయి సేవా తత్పరత ప్రపంచానికి సరికొత్త మార్గాన్ని చూపాయి. దీనుల పాలిట ఆశాదీపంగా ఇప్పటికీ ఆమె అనుచర మఠకన్యకలు సేవలు కొనసాగించడం క్రీస్తు ప్రేమకు సజీవ సాక్ష్యాలు...



" శాంతి కోసం బాంబులు తుపాకుల చేతపట్టనవసరం లేదు. ప్రేమ కనికరం ఉంటే చాలు "

**- విశ్వమాత**

## మదర్‌థెరిస్సాకు సెయింట్ హుడ్ గౌరవం దక్కడం సంతోషదాయకం




**రాజధాని ప్రతినిధి -రాయపూడి :** పేదలకు, రోగులకు అలుపెరుగని సేవలు చేసిన మహోన్నతమైన వ్యక్తి మదర్‌థెరిస్సాకు సెయింట్ హుడ్ గౌరవం దక్కడం సంతోషదాయకమని రిటైర్డ్ టీచర్ గంజి మార్తా జయరావు అన్నారు. మదర్‌థెరిసా మానవతా మూర్తి, మానవత్వానికి ప్రతిబింబం, శాంతి దూత అని అన్నారు. ఆమెకు సెయింట్ హుడ్ గౌరవాన్ని వాటికన్ సిటీ నుండి పోప్ ప్రకటించినపుడు యావత్తు ప్రపంచం పలకరించిందన్నారు. మోతీజిల్(కలకత్తా)లో ఆమె చేసిన నిరుపమానమైనది. ప్రార్థించే పెదవులను కన్నా సాయం చేసే చేతులు మిన్న అన్న సూక్తికి అనుగుణంగా అన్నార్తులకు సేవ చేసిన ప్రేమ మూర్తిఅని శ్లాఘించారు.

## మా అమ్మాయి మారింది...

ఒకసారి మా అమ్మాయి దేదీప్యను తీసుకొని కృష్ణలంకలోని మదర్‌థెరిసా ఆధ్వర్యంలో నడిచే శిశుభవన్‌కు 4వ తరగతి చదివే మా అమ్మాయిని తీసుకువెళ్లాను. తను బాక్సులో దాచుకున్న డబ్బులన్నీ సిస్టర్‌కి ఇచ్చింది. సిస్టర్ చాలా సంతోషపడి, దేవుడి నిన్ను బాగా ఆశీర్వదిస్తాడు అని నుదిటిపై సిలువ గుర్తు వేసారు. ఆతరువాత పిల్లలను చూస్తానంటే అక్కడికి వెళ్లాము. అక్కడంతా బుద్ధిమాంద్యం , దివ్యాంగులు ఉన్నారు. వారిని చూస్తే చాల బాధనిపించింది. సిస్టర్స్ వెళ్లగలిగే వాళ్లని స్కూలుకు తీసుకు వెళుతున్నారు. వెళ్లలేని వారికి అక్కడే చదువు చెబుతున్నారు. చాలా సంతోషం అనిపించింది. బాగా చిన్నపిల్లలను కొంచెం పెద్దపిల్లలు ఆడించడం, ఎత్తుకోవడం చేస్తున్నారు. అక్కడ ఒక ఐదేళ్లపాప చేతులు,కాళ్లు (చేపల మొప్పల్లా ఉన్నాయి) అక్కడ పెట్టిన భక్తిగీతానికి చాలా సంతోషంగా నృత్యం చేస్తోంది. ప్రపంచంలోని ఆనందం అంతా ఆ పాప ముఖంలో ఉంది. నేనెప్పుడూ అంత ఆనందాన్ని చూడలేదు. అప్పుడు మా అమ్మాయితో చెప్పాను. చూడు ఆ పాపకు అమ్మనాన్న లేరు. ఇల్లు లేదు... కాళు చేతులు కూడా సరిగా లేవు... కాని ఎంత ఆనందంగా ఉందో అన్నాను. ప్రతిదానికీ యాగీ చేసే మా అమ్మాయి అప్పటి నుంచి చాలా మారింది.

**- లక్ష్మి, జర్నలిస్టు విజయవాడ**

## పరలోకంలో నాసీటు ఖాళీగా ఉంటుంది



పేదలకు అసామాన్య సేవలు అందించారు. ఆమెకు ప్రేమామయుడైన క్రీస్తునుంచి వచ్చిన ప్రత్యేక పిలుపు వల్లే ఇది సాధ్యమైంది. ఆమె నిన్న మొన్నటివరకు మన మధ్యన నివసించిన పునీతురాలు. అందువల్లే సేవలో ఆమె ఎప్పుడూ అలసిపోలేదు. మా చిన్నప్పుడు జీవించి ఉన్న పునీతురాలిగా భావించే వాళ్లం. అయితే పోప్ పట్టాభిషేకం తర్వాత ఆమెను ప్రపంచం అంతటా పునీతురాలిగా కొలుస్తారన్నారు. నేను మృతిచెంది పరలోకానికి ఏతెంచినా నా సీటు అక్కడ ఖాళీగా ఉంటుంది. ఎందుకంటే నేను భూలోకంలో సేవ చేస్తూనే ఉంటానన్నారని డాక్టర్ సిస్టర్ సోలి తెలిపారు.

**- డాక్టర్. సిస్టర్. సోలి వెరికానిక్కల్,మేరీమాత డిస్పెన్సరీ తుళ్లూరు**

## థెరిసా సేవలు అమోఘం



దాదాపు 40 ఏళ్లు అలుపెరుగకుండా సమాజం తృణీకరించిన వారికి సేవలు జరపడం సామాన్య విషయం కాదని, దానికోసం ఆమె ఎన్నో అవమానాలను ఎదుర్కొన్నారన్నారని తుళ్లూరు బాల యేసు దేవాలయ ఫాదర్. ఫ్రాన్సిస్ అన్నారు. ఆమె స్ఫూర్తితోనే వందలమంది సేవాకార్యక్రమాలు చేస్తున్నారన్నారు.

**- ఫాదర్ . ఫ్రాన్సిస్**

## మదర్ థెరిసా ఒక దేవదూత



మదర్ థెరిసా ఒక దేవత, ఒక దేవదూత అనికూడాచెప్పవచ్చు. విదేశాల్లో పుట్టినా తన సేవాకార్యక్రమాలన్నీ భారత దేశంలోనే జరిపినందుకు భారతీయులంతా ఆమెకు రుణపడి ఉన్నారు. ఆమె పునీత పట్టాభిషేకానికి నిజంగా అర్హురాలు. ఆమె పేరుపై రాయపూడి గ్రామంలో ఒక క్లినిక్, మహిళా టీచర్ ట్రైనింగ్ సెంటర్‌ను నెలకొల్పడానికి ప్రయత్నిస్తున్నామని జీజీఆర్ గాస్పెల్ ట్రస్టు, ఎడ్యుకేషనల్ ట్రస్ట్ అధిపతి గంజి సాల్మన్ రాజు తెలిపారు

**- గంజి సాల్మన్ రాజు**

## పశువైద్యశాలల వృద్ధి పల్లె సమృద్ధి కార్యక్రమం

**హనుమాన్‌జంక్షన్ దేవసహాయం రాజధానివార్తలు:** బాపులపాడు పశు వైద్యశాల పరిధిలోని శెరినర్సన్నపాలెం గ్రామం నందు నూజివీడు సహాయ సంచాలకులు డా యమ్ వెంకటేశ్వరరావు, బాపులపాడు పశువైద్యులు డా:కె రమేష్‌బాబు,గన్నవరం ఎన్.టి.ఆర్ పశువైద్యశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డా:వి సమత,ఆధ్వర్యంలో పశు వృద్ధి,పల్లెసమృద్ధి కార్యక్రమమును నిర్వహించారు. ఈ కార్యక్రమమును నిర్వహించిన పశువిజ్ఞాన సదస్సులో డా:వెంకటేశ్వరరావు ఈ కార్యక్రమము యొక్క ఆవశ్యకతను వివరించారు. డా:సమత గాలికుంటు,గోంతువాపు,నీలినాలుక వ్యాధులపై అవగాహన కల్గివచారు. డా:కె రమేష్‌బాబు పశు సంవర్ధకశాఖకు సంబంధించి వివిధ రకాలైన పథకాలను వివరించారు. అనంతరం గర్భకోశవ్యాధులకు పశువులను పరిక్షించి,మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమమును ప్రతి నెల మొదటి శనివారం ఈ గ్రామంలో జరుగుతుందని ఈ కార్యక్రమము యొక్క ముఖ్య ఉద్దేశ్యం 100శాతం వృద్ధి రేటును పశుసంవర్ధక శాఖ పదకాలు,వివిద విషయాలలో సాదించటం అని తెలియచేశారు. ఈ కార్యక్రమములో గ్రామ సర్పంచ్ అడపా శివకుమారి,యమ్.పి.టి.సి సభ్యులు యమ్ కమలకుమారి,జన్మభూమి కమిటి సభ్యులు చెన్నుబోయిన రామకోటేశ్వరరావు,గ్రామ పెద్దలు,అడపా అంజిబాబు,పశువైద్యసిబ్బంది పాల్గోన్నారు


ప్రసంగిస్తున్న వెంకటేశ్వరరావు

## రాష్ట్రపతి చేతుల మీదుగా జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుడు అవార్డు

### ఉండి హైస్కూలు ప్రధానోపాధ్యాయుడు ఎం శివరామరాజు

**తాళం హనుమంతరావు,ఉండి(రావా) :** ఉండి ప్రాచీన ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముదునూరి శివరామరాజు గురుపూజోత్సవ రోజున న్యూఢిల్లీలో భారత రాష్ట్రపతి ప్రణాబ్ ముఖర్జీ చేతుల మీదుగా జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకున్నారు. దీంతో జిల్లాలోనూ, ఉండి నియోజకవర్గం సర్వత్రా ఆనందోత్సవాలు వెల్లివిరిసాయి. అవార్డును అందుకున్న ఆయన మంగళవారం ఉండి హైస్కూలుకు విచ్చేసారు. ఆయనను ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యా సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు, బంధువులు, స్నేహితులు అభినందనలతో ముంచెత్తుతున్నారు. ఈయన వృత్తి నిబద్ధతతో పాటు, సామాజిక కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, దాతల సహకారంతో ఆయన పనిచేసిన పాఠశాల అభివీద్ధికి, మౌళిక సదపాయాల కల్పనకు నిరంతరం విశేష కృషి సల్పారు. ఆయన సేవలు, కార్యక్రమాల ద్వారా అందరికీ సుపరిచితులే! ఆయన పట్టుదల, క్రమశిక్షణ, అంకితభావాలు, సమాజస్ఫూర్తిలతో జాతీయ స్థాయి అవార్డును సాధించారని ప్రముఖులు వ్యాఖ్యానిస్తున్నారు. ఈఅవార్డును తల్లిదండ్రులు, ఆది గురువుకోరుకొండ సుబ్బారావుకు అంకితమిస్తున్నట్లు ప్రకటించారు.



అవార్డును అందుకుంటున్న ఎం. శివరామరాజు








విలేకర్లు , అడ్వర్‌టైజ్‌మెంట్ ఎగ్జిక్యూటివ్‌లు

**కావలెను**

నవ్యాంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి ప్రాంతంలోని రాయపూడి నుంచి వెలువడుతున్న 'రాజధాని వార్తలు' తొలి తెలుగు మల్టీకలర్ వారపత్రికకు విలేకర్లు, అడ్వర్‌టైజ్‌మెంట్ ఎగ్జిక్యూటివ్‌లు కావలెను. వివరములకు సంప్రదించగలరు.

రాజధాని వార్తలు
E- mail : info@rajadhanivartalu.com
www.rajadhanivartalu.com
FB: facebook.com/rajadhaniv

cell
96768 44442
94406 62699,

క్లాసిఫైడ్స్
రాజధాని వార్తలు క్లాసిఫైడ్స్
గృహము * ప్లాట్లు * మిషనరీ * వివాహాలు * కొనుగోళ్ళు * అమ్మకాలు * విద్య * ఉద్యోగం * ఉపాధి
బాక్స్ క్లాసిఫైడ్స్ ప్రకటన కేవలం రూ. 500/- మాత్రమే
నూతన, పాత వాహనములు, భవనములు కొనుగోలు చేయాలన్నా, విక్రయించాలన్నా క్లాసిఫైడ్స్‌లో ప్రకటనలు ఇచ్చి ఎక్కువ ప్రయోజనాన్ని పొందండి
రాజధాని వార్తలు
6-45/1, రాయపూడి (పోస్టు), తుళ్ళూరు మండలం, గుంటూరు జిల్లా, ఆం.ప్ర. - 522 237
సెల్ : 94406 62699, 96768 44442, ఇ-మెయిల్ : info@rajadhanivartalu.com
గమనిక : క్లాసిఫైడ్స్, వివాహ వేదిక, ఇతర ప్రకటనలకు స్పందించే ముందు విచారించుకోవల్సిందిగా పాఠకులకు మనవి. ప్రకటనదారు చెపుతున్న లేదా చేసుకున్న క్షేమములతో రాజధాని వార్తలు పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు.


Printed, Published and Owned by Pattan Hussain Khan, Published at 6-45/1, Rayapudi Post, Thullur Mandal, Guntur District, AP 522237. Printed at Jagathi Publications Ltd., D.No : 5-625, Vadlapudi road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur District, AP. Editor : Pattan Hussain Khan, Cell: 9440662699, Email: info@rajadhanivartalu.com, RNI No. APTEL / 2015 / 66622.